ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

విశాఖపట్నం
బుధవారం 23 ఆగస్టు 2017 | 16

మొహం చాటేస్తున్న అమాత్యులు



- జడ్పీ సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని జిల్లా ఇన్‌చార్జి మంత్రి
- జిల్లాకు చెందిన మంత్రులదీ అదే తీరు
- ప్రజాసమస్యలపై మొక్కుబడిగా చర్చ
- సభ్యుల్లో అసంతృప్తి
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

6

వర్షించని మేఘం



- చోడవరం సబ్‌డివిజన్‌లో నామమాత్రంగానే వర్షాలు
- నీరు లేక సాగని దమ్ములు
- పల్లం భూముల్లోనూ ఇదే పరిస్థితి
- ఎనిమిది మండలాల్లో 40 శాతం కూడా పూర్తికాని వరినాట్లు
- మాడుగుల, రావికమతం మినహా మిగిలిన మండలాల్లో పరిస్థితి దయనీయం

ఆగస్టులో వర్షపాతం వివరాలు

మండలం	కురవాల్సింది	కురిసింది
చోడవరం	200	41. 5
బుచ్చెయ్యపేట	172. 2	28. 8
దేవరాపల్లి	222	82. 6
కె.కోటపాడు	222	106. 5
చీడికాడ	200	186
మాడుగుల	188	187
రోలుగుంట	168	141
రావికమతం	174	131

మేఘనాథుడు ఊరిస్తున్నాడు.. వరుణుడు కరుణించడంలేదు.. నేల తడిచే చినుకులు తప్ప, పొలాల్లో నీరు పారేస్థాయిలో వర్షం పడడంలేదు.. వరినాట్లు ఆలస్యం అవుతున్నాయి.. అష్టకష్టాలు పడి కాపాడుకున్న ఆకుమడుల్లో నారు ముదిరిపోతున్నది.. ఖరీఫ్ సాగుపై అన్నదాతల్లో అయోమయం.. ఇదీ చోడవరం, మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రస్తుత పరిస్థితి. -వివరాలు 6వ పేజీలో...

సాహసాల సత్యారావు



- మూడు ఖండాల్లో పర్వత శిఖరాలను అధిరోహించిన మత్స్యకార విద్యార్థి
- నాలుగు నెలల్లో ఎవరెస్ట్, ఎల్‌బ్రోస్, కిలిమంజారోపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన పర్వతారోహకుడు
- దాతలు చేయూతనివ్వాలని వినతి

-సెంటర్‌స్ప్రెడ్‌లో...

వైసీపీ వైపు మాజీ ఎమ్మెల్యే చూపు?

- తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కేటాయించాలని డిమాండ్
- ఆ పక్క నియోజకవర్గం ఖర్చు కూడా పెట్టుకుంటానని హామీ
- విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిందిగా జగన్ సూచన

6

చెరువుకు ఎసరు!


చెరువు గర్భం


చెరువు గర్భంలో పాకలు నిర్మించిన దృశ్యం

- చింతలపాలెంలో పెద్దచెరువు కబ్జా
- మొత్తం విస్తీర్ణం 92.8 ఎకరాలు
- ఇప్పటికే 50 ఎకరాల ఆక్రమణ
- షెడ్లు, పాకల నిర్మాణం
- గర్భంలో పంటల సాగు
- పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు
- నీరు అందడంలేదని ఆయకట్టు రైతుల ఆవేదన

కశింకోట రూరల్: కశింకోట మండలం చింతలపాలెం గ్రామంలోని పెద్దచెరువును కబ్జాకు చేసేశారు. వందలాది ఎకరాలకు సాగునీరు అందించే ఈ చెరువులో సగానికిపైగా ఆక్రమణలకు గురయింది. చెరువు గర్భంలో రేకుల షెడ్లు, తాటాకు పాకలు నిర్మించుకున్నారు. మరికొంతమంది చెరకు, వరి పంటలు సాగు చేసుకుంటున్నారు. సుమారు 93 ఎకరాలు వున్న ఈ చెరువులో 50 ఎకరాల వరకు ఆక్రమణకు గురికావడంతో చెరువు ...మిగతా 6వ పేజీలో..

రూటు మార్చిన గంజాయి స్మగ్లర్లు



- పోలీసు, ఎక్సైజ్ శాఖల నిఘాతో కొత్త ఎత్తుగడలు
- లిక్విడ్ గంజాయి, నల్లమందు తయారీ.. సులువుగా రవాణా
- జి.మాడుగుల, ముంచంగిపుట్టు ప్రాంతాల్లో తయారీ
- కొత్తపల్లిలో 20 కిలోల గంజాయి, నల్లమందు పట్టివేత

11

గంజాయి రవాణాపై పోలీసు, ఎక్సైజ్ శాఖల నిఘా పెరగడంతో స్మగ్లర్లు రూటు మార్చారు. గంజాయి ముడి సరుకుగా తయారు చేసే లిక్విడ్ గంజాయి, నల్లమందులపై దృష్టిసారించారు.

బతుకు వలవిల

మత్స్యకారుల జీవనం ప్రమాదంలో పడింది. కలుషిత జలాలు వారి బతుకుల్లో అల్లకల్లోలం సృష్టిస్తోంది. వేట సాగక.. పూట గడవక..వారి జీవితాల్లో అంధకారం నెల కొంటోంది. ప్రభుత్వం చేపల వేట నిషేధించిన రెండు, మూడు నెలలు మాత్రమే ఆర్థిక ఇబ్బందు లకు గురయ్యే గంగపుత్రులు... ప్రస్తుతం రోజుల తరబడి బతుకు పోరాటం సాగిస్తున్నారు. కుటుంబ పోషణకు పడరాని పాట్లు పడుతున్నారు. కెరటాల తాకిడికి తట్టుకుని, ప్రాణాలకు తెగించి వేటకు వెళ్తున్న వారు కొద్ది రోజులుగా నిరాశతో వెనుదిరుగుతున్నారు. గతంలో 20 నుంచి 30 కిలోమీటర్లు వెళ్లగానే చేపలు దొరికేవి. ప్రస్తుతం 50 నుంచి 100 కిలోమీటర్లు వెళ్లినా.. దొరకడం లేదు. కనీసం ఆయిల్ ఖర్చులు కూడా రావడం లేదు.

మత్స్యకారుల బతుకుల్లో ఆటుపోట్లు

- వేట సాగక ఆర్థిక కష్టాల్లో గంగపుత్రులు
- సముద్ర జలాల కలుషితంతో తగ్గుతున్న మత్స్యసంపద
- 50 నుంచి 100 కిలోమీటర్లు వెళ్తే గాని లభ్యం కాని చేపలు
- అది కూడా అరకొరగానే...
- వారంలో నాలుగు రోజుల పాటు కుటుంబాలతో పస్తులు


వేటకు సిద్ధమవుతున్న గంగపుత్రులు

రాంబిల్లి : మత్స్యకారులకు బతుకు భారంగా మారింది. ప్రభుత్వం చేపల వేట నిషేధించిన రెండు, మూడు నెలలు మాత్రమే ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే వారు ప్రస్తుతం రోజుల తరబడి బతుకు పోరాటం సాగిస్తున్నారు. మండలంలోని కొత్తపట్నం, వాడనర్సాపురం, వాడరాంబిల్లి, వెంకయ్యపాలెం, లోవపాలెం గ్రామాల్లో ఐదు వందల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. వీళ్లకి చేపల వేటే జీవనాధారం. ప్రతిరోజూ సముద్రంలో వేటకు వెళ్లగా వచ్చిన సొమ్ముతోనే కుటుంబమంతా జీవిస్తోంది. వేట సక్రమంగా సాగని రోజు పస్తులు తప్పవు. కానీ కొద్ది రోజులుగా రోజూ పస్తులే ఉంటున్నారు.


అరకొరగా పడిన చేపలు

కలుషిత జలాల వల్లే...

ఈ ప్రాంతంలో సెజ్ రావడంతో పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థ జలాలు సముద్రంలో ఎక్కువగా కలుస్తున్నాయి. దీని వల్ల మత్స్య సంపద చనిపోతోంది. ఈ కారణంగానే వేటకు వెళ్లినా చేపలు దొరకడం లేదని మత్స్యకారులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చేపలు దొరకని పరిస్థితి నెలకొంటోంది.


వలలు బాగుచేసుకుంటున్న మత్స్యకారులు


ఆదుకోని ప్రభుత్వం

నిషేధ కాలంతో పాటు విపత్తులు, తుపాన్ల సమయంలో కూడా ప్రభుత్వం కనీసం తమ వైపు చూడడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృత్తిపై మమకారంతో తాము తప్పని పరిస్థితిలో వేటకు వెళ్తున్నామని, ఇళ్లలో పూట గడవడానికి మహిళలు కూలి పనులకు వెళ్తున్నారని చెబుతున్నారు. ఈ ఏడాది వేట నిషేధ సమయంలో రాంబిల్లి, అచ్యుతాపురం మండలాల్లో సుమారు 1800 మంది మత్స్యకారులకు పరిహారం అందలేదు. కనీసం తెప్పలు సమకూర్చుకొవడానికి కూడా ప్రభుత్వం రుణాలు ఇవ్వడం లేదు. పరిశ్ర మల రాకతో భవిష్యత్తులో వాడనర్సాపురం, కొత్తపట్నం గ్రామాలను తరలించనున్నారు.దీంతో మత్స్యకారులు మరింతగా ఆం దోళన చెందుతున్నారు. ఇప్పటి కైనా పాలకులు, అధికారులు స్పందించి తమకు నేవల్ బేస్‌లో నిర్మాణంలో ఉన్న కర్మాగారాల్లో పనులు కల్పించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

100 కిలోమీటర్లు వెళ్లినా.. దొరకని మత్స్య సంపద

సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు పడవకు ఐదు నుంచి ఆరుగురు వెళ్తుంటారు. కెరటాల తాకిడి తట్టుకుని, ప్రాణాలకు తెగించి వేటకు వెళ్తున్న వారు కొద్ది రోజులుగా నిరాశతో వెనుదిరుగుతున్నారు. గతంలో 20 నుంచి 30 కిలోమీటర్లు వెళ్లగానే చేపలు దొరికేవి. ప్రస్తుతం 50 నుంచి 100 కిలోమీటర్లు వెళ్లినా.. దొరకడం లేదు.కనీసం ఆయిల్ ఖర్చులు కూడా రావడం లేదు. వేట సాగితేనే కుటుంబాలను పోషించుకోగలరు.వేట సాగకుంటే ఆ రోజు ఇళ్లలో పస్తులు తప్పవు. వాస్తవానికి ఏటా మే, జూన్ నెలల్లో చేపలు పుష్కలంగా పడతాయి. కానీ ఈఏడాది కనీసం చేపల జాడ కూడా కనిపించడం లేదు. ఎంతో కష్టించి వందల కిలో మీటర్లు వెళ్లినా.. వెయ్యి నుంచి రెండు వేల రూపాయల చేపలు మాత్రమే పడుతున్నాయి.దీనివల్ల కనీసం బోటు ఆయిల్ ఖర్చులు కూడా రావడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేట సాగడం లేదు



చేపల వేటే మా జీవనాధారం. సముద్రంలో వేటకు వెళ్లినా.. చేపలు దొరకడం లేదు. ఐదు నుంచి ఆరుగురు వరకు వేటకు వెళ్తున్నాం. కానీ ప్రస్తుతం వంద రూపాయల కూలి కూడా రావడం లేదు. కనీసం బోటు ఆయిల్ ఖర్చులు కూడా రాకపోవడంతో నష్టాలు చవిచూస్తున్నాం.

చోడిపల్లి గంగయ్య, కొత్తపట్నం.

వృత్తిపై ఉన్న మమకారంతోనే..



వృత్తిపై మమకారంతోనే వేలకు వెళ్తున్నాం. సుమారు 25 నుంచి 30 కిలోమీటర్లు దూరం వెళ్లినా వెయ్యి రూపాయలు మించి చేపలు దొరకడం కష్టంగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో చేపలు పుష్క లంగా దొరుకుతాయి. కానీ ఈసారి ఈ రెండు నెలల్లో ఒక్క చేప కూడా లభించలేదు.

సూరాడ తాతారావు, వాడనర్సాపురం.

చాలా ఇబ్బంది పడుతున్నాం



గంగమ్మ తల్లిని నమ్ముకొని వేట సాగిస్తున్నా... చేపలు పడడం లేదు. దీంతో రోజు రోజుకి కుటుంబపోషణ కష్టంగా మారుతోంది. ప్రస్తుతం సముద్రం అల్లకల్లోలంగా ఉంది. వేటకు అనుకూలంగా లేదు. తప్పనిసరి పరిస్థితిలో వేటకు వెళ్లినా డీజిల్ ఖర్చులు కూడా రావడం లేదు.

వాసుపల్లి దేముడు, వాడనర్సాపురం


వేట సాగక కొత్తపట్నం తీరంలో పడవలు


వేట అనంతరం పడవలను ఒడ్డుకు తీసుకువస్తున్న మత్స్యకారులు

గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

ఎక్సైజ్ శాఖ ఇన్‌చార్జ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు

పాడేరురూరల్ : మన్యంలో గంజాయి సాగు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీవీఎన్ బాబ్జీరావు తెలిపారు. మంగళవారంఆయన పాడేరులో విలేకరులతో మాట్లాడారు. గిరిజనులజీవితాలను నాశనం చేస్తున్న గంజాయి సాగుపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖాధికారుల సమన్వయంతో దీని నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించి శాటిలైట్ ద్వారా గంజాయి సాగు చేసే తొమ్మిది మండలాల్లో సర్వే నిర్వహిస్తామ న్నారు. ఇందుకు 500 మంది సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. అలాగే పాడేరు, చింతపల్లి, అరకు లోయలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌లలో ప్రతి స్టేషన్‌లోనూ 20 వేల కిలోలకు తక్కువ లేకుండా పట్టుబడిన గంజాయి నిల్వలను ధ్వంసం చేయడానికి ఉన్నతాధికారుల అనుమతులు కోరామన్నారు. యువత గంజాయి మత్తులో మునుగులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయితో పట్టుబడితే శిక్షలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఆయనతో పాటు ఏఈఎస్ కె. చిట్టిబాబు, సీఐలు ప్రసాద్, డి. గోపాలకృష్ణ, ఎస్‌ఐ పి.లీలారాణి, ఉన్నారు.


మాట్లాడుతున్న బాబ్జీరావు

మద్యం తాగిన వ్యక్తికి ఏడు రోజులు జైలు శిక్ష

అనకాపల్లిటౌన్ : మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒక వ్యక్తికి ఏడు రోజులు జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడిషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.వి. రమణగుప్తా మంగళవారం తీర్పు చెప్పారు. ట్రాఫిక్ సీఐ కె. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు.. రెండు రోజుల క్రితం డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టినప్పుడు గవరపాలేనికి చెందిన ఎం.పరమేశ్వరరావు మద్యం సేవించి వాహనం నడపడంతో కేసు నమోదు చేశామన్నారు.మంగళవారం ఆయన్ను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారన్నారు.

విషాహారం తిన్న ఇద్దరు చిన్నారులకు అస్వస్థత

ఒకరికి కేజీహెచ్‌కు తరలింపు

పాడేరురూరల్: హుకుంపేట మండలం పి.చింతలవీధి గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు మంగళవారం విషాహారం తినడంతో అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన చిన్నారులకు ఇక్కడ వైద్యసేవలు అందించి కేజీహెచ్‌కు తరలించామని నవజాత శిశుసంరక్షణ కేంద్రం ప్రత్యేక వైద్యనిపుణుడు సందీప్ తెలిపారు. పి.చింతలవీధి గ్రామానికి చెందిన అన్నదమ్ములు బెటికిరి భీమన్న, భాస్కరరావు పక్కపక్క ఇంటిలోనే ఉంటున్నారు. ఉదయం భీమన్న కుమార్తె మోదప్రియ(3), భాస్కరరావు కుమార్తె సాయిమోదపల్లవి(4)లు ఇంటి సమీపంలోనే ఆడుకుంటూ విష పదార్థాలను తిన్నారు. ఆ తర్వాత వారిద్దరు నల్లగా వాంతులు చేస్తూ అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఏరియా ఆస్పత్రి నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో చేర్పించారు. ఇద్దరు చిన్నారులకు వైద్యాధికారి సందీప్ వైద్యసేవలు అందించారు. సాయి మోద పల్లవి ఆరోగ్యం కొంత మెరుగు పడినప్పటికీ మోదప్రియకు మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించామని ఆయన తెలిపారు.


కేజీహెచ్‌కు తరలించిన మోదప్రియ


కోలుకున్న పల్లవి



సిట్ ఆదేశంతో సిరియాపల్లి భూములపై విచారణ

అనంతగిరి: మండలంలోని భీంపోలు పంచాయతీ సరియాపల్లి భూములపై తహశీల్దార్ జయప్రకాశ్ మంగళవారం విచారణ ప్రారంభించారు. సిట్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. సరాయాపల్లిలో భూముల ట్యాంపరింగు జరిగిందని గిరిజన సంఘంతోపాటు స్థానిక గిరిజనులు సిట్‌కు 39 ఫిర్యాదులు అందజేశారు. విచారణకు స్వీకరించిన సిట్ ప్రాథమిక విచారణ చేపట్టి నివేదిక సమర్పించాల్సిందిగా తహశీల్దార్‌ను ఆదేశించింది. దీంతో మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాయలంలో గిరిజనరైతులు, భూస్వాముల సమక్షంలో విచారణ చేపట్టారు. ఇరువర్గాల నుంచి వారి వద్ద ఉన్న ఆధారాలను సేకరించి స్టేట్‌మెంట్‌లు తీసుకున్నారు. గిరిజనుల భూములను చిరంజీవిరాజు, త్రినాథరాజు, సూర్యనారాయణ రాజుల పేరిట ఆన్‌లైన్‌లో నమోదయి ఉన్నట్లు గిరిజన సంఘం నాయకులు మొస్య తెలిపారు. ఆంధ్ర జమీందార్ నుంచి కొనుగోలు చేసిన సుమారు 81 ఎకరాల భూమి తమకు అప్పగించాలని చిరంజీవి రాజు కోరారు. బహిరంగ విచారణలో వివరాలు సేకరించి నివేదికను సిట్ అధికారులకు అందజేస్తామని తహసీల్దార్ జయప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వయర్ శ్రీనివాస్, సర్పంచ్ చిన్నయ్య, ఎంపీటీసీసభ్యురాలు సరస్వతి పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్

తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌లు వేయించాలి

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, : జిల్లాలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జడ్పీ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ, ఆశ వర్కర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20వ తేదీ నుంచి 4 రోజులపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్నందున తల్లిదండ్రులు పిల్లలకు విధిగా టీకాలు వేయించాలని సూచించారు. అనంతరం జరిగిన సమావేశంలో బాలల రక్షణకు సంబంధించిన అన్ని రకాల చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీఎంహెచ్‌వో రమేష్, ఐసీడీఎస్ పీడీ చిన్మయిదేవి తదితరులు హాజరయ్యారు.

మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలి

వినాయక చవితికి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ భవనం వద్ద మట్టి విగ్రహాలను కలెక్టర్ ‘పంపిణీ చేశారు.

ఉపాధ్యాయుల కొరతపై ఏటికొప్పాక గ్రామస్థుల ఆందోళన

- విద్యార్థుల తల్లిదండ్రుల బైఠాయింపు
- మూడు రోజుల్లో ఖాళీలు భర్తీ చేయాలి
- లేకుంటే టీసీలు తీసుకుంటామని హెచ్చరిక

ఎలమంచిలి రూరల్ : మండలంలోని ఏటికొప్పాక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై ఆ గ్రామస్థులు మంగళవారం ఆందోళనకు దిగారు. పాఠశాలలో బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయుల ఖాళీ స్థానాలు ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నిస్తూ పాఠశాల ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. ఆందోళనకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ కాండ్రకోట చిరంజీవి, వైసీపీ నేత నగిరెడ్డి అచ్చియ్యనాయుడు మద్దతు పలికారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఇటీవల జరిగిన బదిలీల్లో ఏడు గురు ఉపాధ్యాయులకు బదిలీ అయిందని, వారి స్థానంలో ఎవరినీ నియమించలేదని తెలిపారు. దీంతో విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఖాళీలు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వైసీపీ నేత నగిరెడ్డి అచ్చియ్యనాయుడు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్న ఈ పాఠశాలలో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోతే విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని అన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉపాధ్యాయులను నియమించకపోతే విద్యార్థులందరూ టీసీలు తీసుకుంటారని హెచ్చరించారు. మూడు రోజుల్లో పాఠశాలకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించకపోతే విద్యార్థుల టీసీలను తీసుకుంటామని హెచ్‌ఎం ప్రకాష్‌ను నిరసనకారులు హెచ్చరించారు. అనంతరం హెచ్‌ఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై ఎంఈఓ మూర్తి వద్ద ప్రస్తావించగా ఉపాధ్యాయుల కొరత ఉండడంతో వేరే పాఠశాల నుంచి డిప్యూటేషన్‌పై నియమిస్తామన్నారు.


పాఠశాల వద్ద బైఠాయించిన గ్రామస్థులు


నినాదాలు చేస్తున్న నిరసనకారులు


తరగతులు బహిష్కరించిన విద్యార్థులు



ఆంధ్రజ్యోతి
4
అరకులోయ
విశాఖపట్నం। బుధవారం 23 ఆగస్టు 2017
అరకులోయ । ముంచంగిపుట్టు । అనంతగిరి । హుకుంపేట । డుంబ్రిగుడ । పెదబయలు



ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని మండల పరిషత్ వేదిక


సీఏహెచ్ పాఠశాలలో సగం రేకులే ఉన్న వేదిక

వేదికలున్నాయి.. పైకప్పులే లేవు

నిర్వహణను మరచిన అధికారులు
అరకులో దుస్థితి

అరకులోయ: పాలకులకు, అధికారులకు ఏ సమావేశాలు, సదస్సులు జరిగినా వేదికలే ముఖ్యం. అయితే ఆ వేదికల నిర్వహణను పట్టించుకోకపోవడంతో కొన్ని శిథిలావస్థకు చేరుకోగా, మరికొన్ని చోట్ల వేదికల పైకప్పుగా వేసిన రేకులు ఎగురిపోయి బోడి వేదికలే మిగిలాయి. అయితే ఏదైనా కార్యక్రమాలు జరిగినప్పుడు మాత్రం అధికారులకు, పాలకులకు గుర్తుకువస్తున్నాయి. అప్పటికప్పుడు ఏదో విధంగా పైకప్పులేని వేదికలకు తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టి పని కానిచ్చేస్తున్నారు తప్పా.. శాశ్వతంగా ఉపయేగపడేలా పనులు చేపట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మండల పరిషత్ ప్రాంగణంలో ఉన్న సామూహిక ప్రజావేదిక 1970-75 మధ్యలో నిర్మించిన వేదిక. అలాంటి వేదిక స్ట్రచ్‌లు అన్నీ బాగున్నా పైకప్పుగా ఉన్న వేదికపై చెట్లు కూలి, కొమ్మలు రేకులపై పడటంతో దెబ్బతిన్నాయి. అయినప్పటికీ ఇదే వేదికను ఎటువంటి మరమ్మతులు చేపట్టకుండా ప్రతీ ఏటా జరిగే ఉగాది వేడుకలను, ఉపాధిహామి పథకం సోషల్‌ఆడిట్, ఇతర సమావేశాలు, సదస్సులకు ఉపయోగించుకుంటున్నారు. వేదికలపై ప్రసంగాలు చేసే నాయకులు, అధికారులు పైకప్పులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారనే చెప్పాలి. అలాగే పట్టణం నడిబొడ్డున ఉండే వాలీబాల్ గ్రౌండ్‌లో ఓ వేదిక ఉంది. ఆ వేదికకు పైకప్పుగా రేకులు లేవు. ఇదే విధంగా సీఏహెచ్ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలలోనూ వేదిక ఉంది. అయితే ఈ వేదికపై కప్పుగా రేకులు లేవు, ప్రతీ ఏటా ఇదే వేదికపై నుంచి సంక్రాంతి సంబరాలు, ఇతర జోనల్ మీట్‌లకు ఈ పాఠశాల మైదానమే ఉపయోగించుకుంటున్నారు. ఇలానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే వేదిక పరిస్థితి కూడా ఇలాగే ఉంది. అధికారులు, పాలకులు అందుబాటులో ఉన్న వేదికలను గుర్తించి ముఖ్యంగా పైకప్పులను శాశ్వత ప్రాతిపదికన వేసేలా చర్యలు చేపట్టాలని పట్టణవాసులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వేదికలకు రూర్బన్, ఇతర గ్రాంటుల నుంచో అవసరమైన నిధులు మంజూరు చేసి అవసరమైన చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆ దిశగా పాలకులు, అధికారులు తగు చర్యలు తీసుకుంటారో, లేదో చూడాల్సి ఉంది.

పంచాయతీ కేంద్రాల్లో నేడు, రేపు పింఛన్ ఎన్‌రోల్‌మెంట్

● వేలిముద్రలు పడనివారి కోసం ప్రత్యేక ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అరకులోయ: వేలిముద్రలు పడక పింఛన్ పొందని వారందరి సౌకర్యార్థం ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్‌ను.. బుధ, గురువారాల్లో నిర్వహిస్తారు. పింఛను... టెన్షన్ అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ఆదివారం కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో స్పందించిన ఎంపీడీవో విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధ, గురు వారాల్లో రెండు రోజులు పాటు పంచాయతీ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వేలిముద్రలు సరిగ్గా ఎన్‌రోల్ కాక పింఛన్ బట్వాడాలో ఎదురవుతున్న ఇబ్బందులన్నింటినీ సరిచేసేందుకు డీఆర్‌డీఏ కార్యాలయ నుంచి సిబ్బంది వస్తున్నారన్నారు. వేలిముద్రలు పడక పింఛను పొందనివారంతా వారి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో హాజరుకావాలని సూచించారు.

సంతవలసలో రెండో విడత దోమల నివారణ మందు స్ప్రేయింగ్


స్ప్రేయింగ్ మొదలు పెడుతున్న దృశ్యం

డుంబ్రిగుడ, ఆగస్టు 22: మండల కేంద్రం సంతవలస వీధిలో మంగళవారం రెండో విడత మలేరియా స్ప్రేయింగ్ పనులను స్థానిక ఎంపీపీ వి.జమున ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా దోమల బెడదతో గిరిజనులు మలేరియా, డయేరియా వంటి రోగాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మలాథియన్ స్ప్రేయింగ్ పనులు మొదలు పెట్టినట్టు మలేరియా అధికారి సింహాచలం తెలిపారు. అనంతరం ఎంపీపీ జమున మాట్లాడుతూ, ప్రతీ ఒక్క గ్రామంలో మలాథియన్ స్ప్రేయింగ్ పనులు త్వరితగతిన చేసి దోమల నివారణకు పూర్తిగా వైద్యశాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో స్ప్రేయింగ్‌తో పాటు తక్షణమే దోమ తెరలు అందివ్వాలని కోరారు. ఈ స్ప్రేయింగ్ పనుల ఈ నెలాఖరులో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, వైద్యాధికారి శాంతి కిరణ్ శెట్టి సూపర్‌వైజర్ సాంబశివ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జీలను బలోపేతం చేయండి

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి


మహిళలతో మాట్లాడుతున్న పీవో

పాడేరు/పెదబయలు: స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి సూచించారు. పెదబయలు మండలం సీకరి గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అక్కడ వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రావెటీ నీటి పథకం, మదర్ కోళ్ల ఫారంతో పాటు మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలు అవి సుస్థిరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని వెలుగు సిబ్బందికి సూచించారు. అలాగే గ్రావెటీ నీటి పథకాలు నాణ్యతగా నిర్మించాలని ఆదేశించారు.

భార్యాభర్తలకు మలేరియా

పాడేరు రూరల్: పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ అర్డగూడెం గ్రామానికి చెందిన పాంగి సొమ్రన్న(30), అతని భార్య అప్పలమ్మ(28) మలేరియాతో మంచం పట్టారు. వారం రోజులుగా వారు జ్వరంతో బాధపడుతూ మంగళవారం ఏరియా ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఆరోగ్య పరీక్షలు చేసిన వైద్యులు వారికి మలేరియా ఉన్నట్టు నిర్ధారించారు.

ఏడో రోజుకు చేరిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె


నిరసనలో భాగంగా వంటా వార్పు చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

అరకులోయ: పోస్టల్ ఉద్యోగులు సమ్మె బుధవారానికి ఏడో రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తమ డిమాండ్ల ఒప్పుకునేంత వరకు సమ్మె కొనసాగుతుందని అరకు సబ్‌పోస్టాఫీస్ పరిధి గ్రామీణా డక్ సేవక్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు. తమ డిమాండ్ల పరిష్కారానికి నెల రోజులు కిందట సమ్మె నోటీసులు ప్రభుత్వానికి ఇచ్చి ఈ నెల 16 నుంచి సమ్మెకు దిగామన్నారు. ప్రధానంగా కమలేస్ చంద్ర జీడీఎస్ పే కమీషన్‌ను వెంటనే అమలు చేయాలని, ఢిల్లీ ప్రిన్సిపల్ క్యాట్ బెంచ్, మద్రాస్ ప్రిన్సిపల్ క్యాట్ బెంచ్ ఇచ్చిన తీర్పులు ప్రకారం గ్రామీణా డక్ సేవక్స్ లందరికీ పింఛను సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా రోజులో ఎనిమిది గంటలు పని కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా జీడీఎస్‌లను గుర్తించాలని, లక్ష్యాలను విధించి వేధింపు చర్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమ్మెలో యూనియన్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, బి.గుండుతో పాటు అరకు ఆర్‌ఎస్, అరకులోయ సబ్ పోస్టాఫీస్ పరిధిలో ఉండే 39 బ్రాంచి పోస్టాఫీస్‌ల పరిధిలో పని చేసే సుమారు 75 మంది పాల్గొన్నారు.

388 మంది చిన్నారులకు వ్యాక్సిన్‌లు

డుంబ్రిగుడ: మండలంలోని 388 మంది గిరిజన చిన్నారులకు మీజిల్స్- రుబెల్లా వ్యాక్సిన్‌లను మంగళవారం వేశారు. గోమంగి సబ్‌సెంటర్ హెల్త్ ఆసిస్టెంట్ కె.రవీంద్ర ఆధ్వర్యంలో.. గుంటగన్నెల పంచాయతీ కేంద్రంతో పాటు కూనపుట్టు, బొడ్డాపుట్టు, డోమంగి, లక్క, తుంబ్రుంగుడ గ్రామాల్లో వ్యాక్సినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ సెంటర్‌లో సుమారు 30 గ్రామాల్లో వ్యాక్సిన్లు పూర్తి చేశామన్నారు. సిబ్బంది సునీల, లక్ష్మీ, పార్వతి, మీనా పాల్గొన్నారు.


గుంటగన్నెల పంచాయతీ కేంద్రంలో వ్యాక్సిన్‌లు వేస్తున్న సిబ్బంది

● పొగ మంచు సోయగాలు



ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మంచు సోయగాలు పర్యాటకులను కట్టి పడేస్తున్నాయి. ఎంతైన కొండలు నడుమ పాలసముద్రం వలె ప్రవహిస్తూ అందాలను వొలికిస్తున్నాయి. మంగళవారం ఉదయం మాచ్‌ఖండ్, డుడుమ జలపాతాల ఆవరణ మంచు దుప్పట్లోకి ఒదిగిపాయాయి. **- ముంచంగిపుట్టు**



ఉపాధి బకాయిలు చెల్లించాలి

గిరిజన సంఘం డిమాండ్

డుంబ్రిగుడ: మండలంలోని తూటంగి పంచాయతీలో 6 గ్రామాల గిరిజనులతో ఉపాధి హామి బకాయి బిల్లులు చెల్లించాలని కోరుతూ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు కె.ధయానిధి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నుంచి నాలుగు వారాల బకాయి బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నెల 29న జరిగే బహిరంగా సభను విజయవంతం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. లాసేరు, బలడ్డగెడ్డ, తోకలాసేరు, జర్రాయి, బల్లకట్టు, దుబారాయి గ్రామస్థులతో సమావేశం నిర్వహించి అధికారులు తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్‌రావు, సత్యరావు, భువనేశ్వరరావు, గోపి, మహిళ కార్యకర్తలు సంధ్య, లక్ష్మిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ



విద్యార్థినికి బూట్లు అందిస్తున్న ఉపాధ్యాయులు

అరకురూరల్, ఆగస్టు 22: డుంబ్రిగుడ మండలంలోని సాగర మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బూట్లను పంపిణీ చేశారు. కిల్లోగుడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ఆధ్వర్యంలో వీటిని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాగర పాఠశాలలో 18 మంది విద్యార్థులకు బూట్లను అందజేశామన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండి మేరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో గిరిజనుడి పరిస్థితి విషమం

పాడేరు రూరల్: పొలంలో పనులు చేస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో ఓ గిరిజనుడు అస్వస్థతకు గురయ్యాడు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఏరియా ఆస్పత్రికి తీసుకు వచ్చారు. మండలంలోని గబ్బంగి పంచాయతీ కురిడిమెట్ట గ్రామానికి చెందిన బి.బొంజుబాబు మంగళవారం పొలం పని చేస్తుండగా చేలో ఉన్న పాము కాటేసింది. దీంతో అస్వస్థతకు గురైన బొంజుబాబుక ప్రాథమిక సేవలు అందించారు. పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు అతన్ని ఏరియా ఆస్పత్రికి తీసుకు వచ్చారు. బాధితుడిని ఆస్పత్రిలో ఉంచి వైద్యులు సేవలు అందిస్తున్నారు.

ప్రాథమిక పాఠశాల భవనం శిథిలం

ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు



శిథిలావస్థకు చేరుకున్న హుకుంపేట ప్రాథమిక పాఠశాల భవనం

హుకుంపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనాల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం అవుతోంది. వాటికి తక్షణమే మరమ్మతులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతులకు గురై ఐదేళ్లు గడస్తున్నా సంబంధిత అధికారులు కనీసం స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. పాఠశాల భవన రేకులు పూర్తిగా పగిలిపోవడంతో వర్షం వస్తే వర్షపునీరు కారిపోతుంది. దీంతో చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవనాలు సైతం మరమ్మతులకు గురవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోననే భయంతో తమ పిల్లలను పాఠశాలకు పంపుతున్నామని వాపోతున్నారు. తప్పని పరిస్థితుల్లో శిథిలావస్థ భవనాల వద్దే చిన్నారులకు పాఠాలు చెప్పాల్సి వస్తుందని పాఠశాల సిబ్బంది చెపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల భవనాలను మరమ్మతులకు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

చిలకలగెడ్డ పాఠశాల వద్ద డ్రైనేజి ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతగిరిరూరల్: చిలకలగెడ్డ పాఠశాల ప్రవేశ ద్వారం ఎదుట కాల్వను మళ్లించి ఆప్రాంతంలో దుర్గంధం వ్యాపించింది. ఈ సమస్యపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ పాఠశాలకు గతంలో ఉన్న ప్రవేశ ద్వారం మూసివేసి ఆమార్గం గుండా మురుగునీరు ప్రవహించడంతో విద్యార్డులు తీవ్ర అవస్థలు పడ్డారు. సమస్యను తెలుసుకున్న ఐటీడీఏ పీఓ రవిసుభాష్ పటాన్‌శెట్టి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. దాంతో అధికారులు ప్రవేశ ద్వారం ఎదుట మట్టితో చదును చేస్తూ.. ప్రత్యేకంగా కాల్వను పొడిగించి మురుగునీరు ఇంకిపోయే విధంగా ఇంకుడు గుంత తవ్వేందుకు చర్యలు ప్రారంభించారు. తాము ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం అవుతుండడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చిలకలగెడ్డ పాఠశాల వద్ద ఏర్పాటుచేస్తున్నడ్రైనేజ్

ప్రతిభకు సానబడితే ఉన్నత ఫలితాలు

డీఎస్పీ మహేంద్రమాతే ● ముంచంగిపుట్టు పీఎస్ ఆవరణలో వాలీబాల్ పోటీలు



బహుమతి ప్రదానం చేస్తున్న డీఎస్పీ మహేంద్రమాతే

ముంచంగిపుట్టు, ఆగస్టు 22: గిరి యువత ప్రతిభను సానబడితే ఉన్నత ఫలితాలు సాధించగలరని పాడేరు డీఎస్పీ మహేంద్ర మాతే అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, గిరి యువత ప్రతిభకు కొదవ లేదన్నారు. . అలాగే యుతవ అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలన్నారు. పోలీసు శాఖ పలు ఉద్యోగాలను కల్పిస్తుందని, వాటిని అర్హులైన యువకులు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు విజయనగరంలో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో సైతం గిరి యువత పాల్గొని ప్రతిభ చూపాలని ఆయన అన్నారు. ఎటువంటి సందేహాలున్నా, సలహాలు కోసం పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

విజేత కొత్తూరు జట్టు

15జట్లు పాల్గొనగా ఈ పోటీల్లో కొత్తూరు జట్టు విజేతగా నిలించింది. అలాగే ద్వితీయ స్థానంలో మాలగుమ్మి జట్టు నిలిచింది. ఇరు జట్లకు బహుమతులు అందజేయడంతో పాటు పోటీల్లో పాల్గొన్న అన్ని జట్లకు వాలీబాల్ కిట్లు అందించారు. విజేతగా నిలిచిన జట్టుకు స్పోర్ట్ దుస్తులను డీఎస్పీ మహేంద్ర మాతే, సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ కురియాకొసె, స్థానిక ఎస్ఐ అరుణ్‌కిరణ్ చేతుల మీదుగా అందిఅంచారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్‌రావుతో పాటు సీఆర్పీఎఫ్ పోలీసులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

వినాయక చవితికి ఏర్పాట్లు



వినాయక చవితికి సిద్ధం అవుతున్న పందిరి

అరకులోయ: పర్యాటకుల సందడితో ఉండే అందాల అరకులోయలో వినాయక సందడికి సిద్ధమవుతుంది. పట్టణస్తులను, పర్యాటకులను ఆకట్టుకునే రీతిలో, భక్తి పారవశ్యంతో వినాయక చవితి సందడికి పట్టణమంతా వినాయకుని మండపాలు ఎక్కడిక్కడ యువకులు ఏర్పాట్లు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షాకాలం కావడంతో మండపాలు వర్షాలకు దెబ్బతినకుండా, మండపాల్లో భక్తుల సందర్శనకు, పూజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పక్కాగా యువకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంతో పాటు గ్రావ వాల్లోనూ గత కొంతకాలంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసి ఘనంగా చవితి వేడుకలను చేస్తుండటం గమనార్హం. మరో రెండు రోజుల్లో వినాయక చవితి వస్తుండటంతో వినాయకుని విగ్రహాలు భక్తలకు విక్రయించేందుకు వ్యాపారులు ఇప్పటికే పలు రకాల వినాయక విగ్రహాలను విక్రయించేందుకు సిద్ధం చేశారు.

హుకుంపేట పరిసరాలలో..



హుకుంపేటలో సిద్ధమవుతున్న పందిరి

హుకుంపేట, ఆగస్టు 22: వినాయక చవితి సమీపిస్తుడడంతో మండల కేంద్రంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. మండల కేంద్రంలోనే కాకుండా మారుమూల ప్రాంతాల్లో సైతం యువత ఉత్సాహంగా విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలకు తరలిస్తున్నారు. మండల కేంద్రంలో గత ఏడాది కంటే ఈ ఏడాది అధిక సంఖ్యలో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే వ్యాపారులు పోటీ పడి మరి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.

చివరి దశకు చేరుకున్న వరినాట్లు



వరినాట్లు వేస్తున్న గిరిజనులు

హుకుంపేట: మండలంలోని ఖరీఫ్ సీజన్‌లకు సంబంధించి వరినాట్లు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఏడాది వర్షాలు సమయానికి వర్షాలు పడకపోవడంతో వరినాట్లు కాస్తా ఆలస్యమయ్యాయి. అయితే ఆగస్టు నెలలో వర్షాలు కాస్తా పడడంతో వరినాట్లు ముమ్మరం చేశారు. గత అయిదురోజులుగా వర్షాలు పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వరినాట్లు పూర్తిచేసేందుకు బిజీబిజీగా పనుల్లో నిమగ్నమయ్యారు. మరో వారం పాటు ఈ వర్షాలు కొనసాగితే మరింతా బాగుంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మొహం చాటేస్తున్న అమాత్యులు

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

జిల్లాలో గ్రామీణ ప్రాంత సమస్యలపై చర్చ జరగాల్సిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఇన్‌చార్జి మంత్రితోపాటు జిల్లాకు చెందిన మంత్రులు కూడా మొహం చాటేస్తున్నారు. ఇటీవల కాలం వరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా వ్యవహరించిన ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఒక్కసారి కూడా జడ్పీ సమావేశాలకు హాజరు కాలేదు. అదే విధంగా జిల్లాకు చెందిన మంత్రులు అయ్యన్న, గంటా శ్రీనివాసరావు కూడా జడ్పీ సమావేశాలను తేలిగ్గా తీసుకుంటున్నారు. బుధవారం జరగనున్న జడ్పీ సర్వసభ్య సమావేశానికి ఇటీవల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులైన ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప హాజరుకావాలి. కానీ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో బిజీగా వున్న ఆయన, జడ్పీ సమావేశానికి హాజరు కావడం అనుమానమేనని అధికారులు అంటున్నారు.

జిల్లాలో సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి పనులపై సమీక్ష, ప్రజా సమస్యలను చర్చించడానికి జిల్లా పరిషత్ సర్వసభ్యసమావేశం ఒక వేదిక. ఎంతో కీలకమైన ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరుకావాలి. ఇంకా జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలతోపాటు అన్ని ప్రభుత్వ శాఖ జిల్లాస్థాయి అధికారులు హాజరుకావాలి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతోపాటు ఎమ్మెల్యేలు కూడా తమ ప్రాంతంలోని అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో లోపాల గురించి సభలో ప్రస్తావించి, అధికారుల నుంచి సమాధానాలను రాబడతారు. కానీ ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే జడ్పీ సమావేశాలు గత మూడేళ్ల నుంచి మొక్కుబడిగా జరుగుతున్నాయని విపక్షంతోపాటు అధికార పక్షానికి చెందిన సభ్యులు కూడా అంటున్నారు. ముఖ్యంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు సమావేశానికి రావడంలేదు. దీంతో ప్రధాన సమస్యలకు సమాధానం చెప్పేవారు ఉండడం లేదు. ఎంపీల హాజరు బాగానే వుంటున్నప్పటికీ ఎమ్మెల్యేల హాజరు తక్కువగా వుంటున్నది. అధికార పార్టీకి చెందిన వారిలో ఇద్దరు ఎమ్మెల్యేలు గత మూడు సమావేశాల్లో ఒక్కదానికి కూడా హాజరుకాలేదు. మంత్రులు రాకపోవడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా జడ్పీ సమావేశాలను సీరియస్‌గా తీసుకోవడంలేదు. మే 10 తేదీన జరిగిన సర్వసభ్య సమావేశానికి నలుగురు ఎమ్మెల్యేలు హాజరుకాగా, మంత్రులు గైర్హాజరయ్యారు. ఎంపీలు హాజరైనా, వారు మంజూరు చేసిన నిధుల ఖర్చు గురించి చర్చించి వెళ్లిపోయారు. జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు హాజరవుతున్నప్పటికీ, వారి పరిధిలోని చిన్నాచితకా సమస్యలను మాత్రమే ప్రస్తావిస్తున్నారు. వారు కూడా కాంట్రాక్టర్లు చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు చేయడంలేదని అధికారులతో వాదనకు దిగుతున్నారే తప్ప విద్య, వైద్య, సాగునీరు, తాగునీటి సమస్యల గురించి ప్రస్తావించడంలేదు.

ఇదీ ప్రజా ఎజెండా

ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించడంలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.17 కోట్లు విడుదల కాకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. జడ్పీ సమావేశంలో దీనిపై తీర్మానం చేసి కూలీలకు బకాయిలు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

జిల్లాలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద సుమారు 22 వేల ఇళ్లు మంజూరు చేసినా, కనీసం సగం ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేయలేదు. ఆన్‌లైన్ చెల్లింపుల పేరుతో లబ్ధిదారులకు సకాలంలో నిధులు విడుదల చేయడం లేదు. దీంతో ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి.

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించినా, ఎక్కడా పనులు ముందుకు సాగడంలేదు. నిర్మాణాలు పూర్తిచేసిన లబ్ధిదారులకు సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. కొన్నిచోట్ల లబ్ధిదారులకు అవగాహన లేక నిర్మాణాలకు ముందుకు రావడంలేదు. దీనిపై సమావేశంలో పాలకులు చర్చించి స్వచ్ఛ సంకల్పం అమలుకు చర్యలు చేపట్టాలి.

వర్షించని మేఘం

చోడవరం, ఆగస్టు 23: అల్పపీడనం, ద్రోణి ప్రభావాలతో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ వ్యవసాయ శాఖ చోడవరం సబ్‌డివిజన్ పరిధిలో మాత్రం చెదురుమదురు జల్లులు తప్ప, భారీ వర్షాలు పడడంలేదు. ఏజెన్సీ ప్రాంతంలో కుండపోత వానలు కురుస్తుంటే, దానికి ఆనుకుని వున్న మైదానప్రాంత మండలాల్లో పరిస్థితి పూర్తి భిన్నంగా వుంది. ఆగస్టులో సాధారణంగా భారీ వర్షాలు కురుస్తుంటాయి. కానీ ఈ ఏడాది కనీసస్థాయిలో కూడా వర్షాలు పడడంలేదు. అడపాదడపా వానలు కురిసినా, అవి సాగుకు ఉపయోగపడే స్థాయిలో వుండడంలేదు. ఆగస్టు నెలాఖరులోగా జిల్లాలో 80 శాతం వరినాట్లు పూర్తికావాలి. కానీ చాలా మండలాల్లో 20 శాతం కూడా వరినాట్లు పడలేదంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అవికూడా రిజర్వాయర్ల ఆయకట్టు, బోర్లు ఉన్న చోటే పడ్డాయి. కాలువల చివరి భూములకు ఇంకా నీరందకపోవడంతో అక్కడ కూడా వరినాట్లు వేయలేదు. దమ్ములు, వరినాట్లతో బిజీగా వుండాల్సిన రైతులు, కూలీలు చాలా గ్రామాల్లో ఖాళీగా వున్నారు. బుచ్చెయ్యపేట, చోడవరం, చీడికాడ, కె.కోటపాడు, రోలుగుంట మండలాల్లోని వర్షాధార ప్రాంతాల్లో పొలాలు గడ్డి పెరిగిపోయి, బీళ్లను తలపిస్తున్నాయి. మరోవంక వేసవిని తలపించేలా ఎండలు మండిపోతుండడం, వరినారు ముదిరిపోతుండడంతో ఆయిల్ ఇంజన్లతో నీరు పెట్టుకుని నాట్లు వేసుకుంటున్నారు. ఇటువంటి సౌకర్యం కూడా లేని రైతులు ఏం చేయాలో పాలుపోక, దిక్కులు చూస్తున్నారు.

జూన్ నెలలో వర్షాలు బాగానే కురిసినప్పటికీ జూలైలో వర్షాలు మొహం చాటేయడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఆగస్టులో వర్షాలు కురుస్తాయిలే అని సంబాళించుకున్నారు. కానీ పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. మూడు వారాలు గడిచేసరికి సగటు వర్షపాతంలో సగం కూడా పడలేదు. ఆకుమడులను ఏదోవిధంగా కాపాడుకున్న రైతులు, ఇప్పుడు నాట్లు వేయడానికి సరిపడ నీరు లేకపోవడంతో చేతులెత్తేస్తున్నారు. మాడుగుల, రావికమతం మండలాలు మినహా మిగిలిన మండలాల్లో కనీసస్థాయిలో కూడా వరినాట్లు వేయలేదు. వాస్తవానికి జూలై రెండో వారంలో వరినాట్లు ప్రారంభమై, ఆగస్టు చివరినాటికి పూర్తవుతుంటాయి. ఈ ఏడాది ఇంతవరకు 25 శాతం కూడా వరినాట్లు పడలేదు.

వరిసాగు వివరాలు...

మండలం...	విస్తీర్ణం	ఇంతవరకు...
చోడవరం	2107	307
బుచ్చెయ్యపేట	2728	550
దేవరాపల్లి	2517	600
కె.కోటపాడు	1864	204
చీడికాడ	2666	260
మాడుగుల	4300	3500
రావికమతం	1867	1315
రోలుగుంట	1600	680



వరి నాట్లు కోసం బావి నుంచి ఆయిల్ ఇంజన్‌తో నీటిని తోడుతున్న రైతు

నారు ముదిరిపోయింది

సూరిశెట్టి రమణ, లక్కవరం



గత ఏడాది ఈ సమయానికి వరినాట్లు వేయడం పూర్తయ్యింది. ఈ ఏడాది ఇంతవరకు శారదా నీరు గ్రామానికి రాలేదు. ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. నదిలో నీటి ప్రవాహం కనిపించడంలేదు. ఆయిల్ ఇంజన్లతో నీటిని తోడి, ఆకుమడిని కాపాడుకున్నా... నాట్లు వేయడానికి సరిపడ నీరు లేకపోవడంతో నారు ముదిరిపోయింది.

వరిసాగు దైవాదీనమే

తోట త్రిమూర్తులు, ముద్దుర్తి



గత నెల మొదటి వారంలో వర్షం పడడంతో వరి విత్తనాలు చల్లాను, తరువాత వర్షం పడలేదు. ఆకు ఎదుగుదల కూడా సరిగాలేదు. ఇంజన్లతో నీరు పెట్టి, ఆకుమడిని తడిపే పరిస్థితి లేదు. వర్షం కోసం ఎదురు చూడడం తప్ప చేసేదేమీ లేదు. వరి సాగు దైవాదీనంగా మారింది.

చెరువుకు ఎసరు

(మొదటిపేజీ తరువాయి)

గర్భం కుంచించుకుపోయి, నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయింది. దీంతో ఆయకట్టుకు నీరు చాలడంలేదని రైతులు వాపోతున్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు.

చింతలపాలెం గ్రామంలో సర్వే నంబర్ 73/3లో 92.8 ఎకరాల పెద్ద చెరువు ఉంది. మామిడివాక గెడ్డ నుంచి ఈ చెరువులోకి నీరు చేరుతుంది. దీనికింద సుమారు 500 ఎకరాల ఆయకట్టు ఉంది. కానీ కొంతకాలంగా ఈ చెరువులో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే 25 మంది పొలాలు వేశారు. మరికొంతమంది చెరకు పంట వేశారు. సాగునీటి చెరువును ఆక్రమించడం నేరం అయినప్పటికీ రెవెన్యూ, ఇరిగేషన్ ఇసుమంతైనా స్పందించడం లేదు. ఉపాధి హామీ పథకం కింద సుమారు తొమ్మిది లక్షల రూపాయలతో పూడికతీత పనులు చేపట్టారు. నీరు-చెట్టు కార్యక్రమం కింద ఐదు లక్షల రూపాయల పని చేశారు. కానీ ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని విడిచిపెట్టి, పూడిక తీత పనులు చేపట్టడం గమనార్హం.

సర్వే చేయించి, ఆక్రమణలను నిరోధిస్తాం

డీఎస్ఎస్‌వీ ప్రసాద్, డీఈ, ఇరిగేషన్

చింతలపాలెం పెద్దచెరువు ఆక్రమణ విషయం నా దృష్టికి వచ్చింది. సర్వే చేయించేందుకు రెవెన్యూ అధికారులకు లేఖ రాస్తాను. తరువాత హద్దులు నిర్ణయించి ఆక్రమణలు తొలగిస్తాం. ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాను.

పంటలకు నీరు చాలడంలేదు

భీముని గోవిందరావు, ఆయకట్టు రైతు



ఈ చెరువు కింద నాకు ఐదు ఎకరాల ఆయకట్టు వుంది. చెరువు క్రమక్రమంగా ఆక్రమణకు గురవుతున్నది. దీంతో చెరువులో నీరు నిల్వ వుండడంలేదు. మా పంటలకు నీరు చాలడంలేదు. చెరువును ఇలా ఆక్రమించేస్తే, ఆయకట్టు పరిస్థితి ఏమిటి? ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను వెంటనే తొలగించాలి.

రెవెన్యూ తీరు బాగోలేదు

గంజి సూర్యకాంతం, చింతలపాలెం

రెవెన్యూ అధికారుల తీరు బాగా లేదు. చెరువును ఆక్రమించి పొలాలు వేసుకుని, పంటలు సాగు చేస్తుంటే వారు ఏం చేస్తున్నారు. గ్రామాల్లో తిరగకుండా మండల కేంద్రానికు పరిమితం అవుతున్నారు. ఇటువంటి వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

బుచ్చెయ్యపేట మండలంలో బావురుమంటున్న మెట్ట రైతు



ఖాళీగా వున్న భూములు

బుచ్చెయ్యపేట: మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూలై, ఆగస్టు నెల్లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. జూలైలో 168 మిల్లీమీటర్లకుగాను 70 ఎం.ఎం; ఆగస్టులో 172 ఎం.ఎం.కిగాను 22వ తేదీ నాటికి 43.6 ఎం.ఎం. మాత్రమే కురిసింది. జూన్ నెలలో సాధారణ వర్షపాతం నమోదు కావడంతో ఈ ఏడాది ఖరీఫ్ సాగు బాగుంటుందని రైతులు భావించారు. ధైర్యంగా వరి ఆకుపోతలు పోశారు. తరువాత వర్షాలు మొహం చాటేయడంతో ఆకుమడులు ఎండిపోయి, రైతులు దిగులు చెందారు. మెట్ట ప్రాంతంలోని గ్రామాల్లో 1500 హెక్టార్లకుగాను ఇంతవరకు 20 హెక్టార్లలో మాత్రమే వరినాట్లు వేశారు. కాలువలు, గెడ్డలు వున్న గ్రామాల్లో 1,230 హెక్టార్లకుగాను 700 హెక్టార్లలో వరినాట్లు వేశారు.

వైసీపీ వైపు మాజీ ఎమ్మెల్యే చూపు?

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాకు చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే వైసీపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలో ఓ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన రాష్ట్ర విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. మళ్లీ అదే స్థానం నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం వస్తుందని భావించారు. అయితే అప్పటికే ఆరోపణలు వుండడంతో తెలుగుదేశం అధిష్ఠానం టిక్కెట్ ఇవ్వలేదు. తరువాత మరో అవకాశం ఇస్తామని పక్కనపెట్టింది. సీనియర్ అయిన తనకు ఎమ్మెల్సీగా అయినా అవకాశం ఇస్తారని ఆయన భావించారు. అది కూడా దక్కలేదు. దాంతో తీవ్రంగా నిరాశ చెందారు. పార్టీ వ్యవహారాలకు దూరంగా వుంటున్నారు. ఏడాదిన్నరలో మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. ఈసారైనా బరిలో దిగాలని ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రస్తుతం వున్న పార్టీలో టిక్కెట్ లభించే అవకాశాలు పెద్దగా కనిపించడం లేదు. పైగా తనను సిఫారసు చేసే నాయకులు ఎవరూ కనుచూపు మేరలో లేకపోవడంతో సొంత యత్నాలు ప్రారంభించారు. వైసీపీలో చేరితే ఎలా వుంటుందా? అని మంతనాలు సాగించారు. నియోజకవర్గంలో అనుచరులతో చర్చించారు. అంతా అనుకూలంగా వుండడంతో వైసీపీ పెద్దలను కలిశారు. పార్టీలో చేరతానని, తాను రెండుసార్లు గెలిచిన నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. అలా చేస్తే తన ఖర్చులను తానే భరిస్తానని, అంతే కాకుండా పక్కనే వున్న ఎస్‌సీ నియోజకవర్గం ఖర్చు కూడా తానే పెట్టుకుంటానని చెప్పినట్టు సమాచారం. అక్కడ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వడానికి కుదరకపోతే అనకాపల్లి ఎంపీగానైనా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరినట్టు తెలిసింది. అయితే వైసీపీ అధిష్ఠానం మాత్రం జిల్లాలో కాకుండా విశాఖపట్నంలో ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిందిగా సూచించినట్టు తెలిసింది. ఆ నియోజకవర్గం నుంచి 2014 ఎన్నికల్లో బీజేపీ తరపున రాజుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గెలిచినందున, అక్కడ నిల్చొని గెలవాలని కోరినట్టు సమాచారం. దీనికి ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. ఏదేమైనా ముందు పార్టీలో చేరితే..ఆ తరువాత టిక్కెట్ సంగతి చూద్దామని వైసీపీ అధిష్ఠానం చెప్పినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంచి సందర్భం చూసుకొని చేరతానని మాజీ ఎమ్మెల్యే చెప్పినట్టు తెలుస్తోంది. ఈ చర్చల తరవాత కూడా ఆయన నియోజకవర్గంలో తన అనుచరులతో సమావేశమై పార్టీ మారబోతున్నామని, అందరూ సంసిద్ధులుగా వుండాలని కోరినట్టు తెలిసింది.



తుని రామకృష్ణా కాలనీలోని మురా కాలువలో పెరుగుపోయిన చెత్త

ముఠా ఆయకట్టును చెత్త ముంచేసింది. కాలువలను తుప్పలతో కప్పేసింది. ఎక్కడిక్కడ మురుగు పేరుకుపోయింది. సాగునీటి పారుదలకు అడ్డంకిగా పరిణమించింది. ఫలితంగా వరి నాట్లు పడక నారు ముదురుపోతోంది. దీంతో అన్నదాతలో ఆందోళన వ్యక్తమవుతోంది.

'ముఠా' ఆయకట్టుకు ముప్పు

కాలువల్లో పేరుకుపోయిన మురుగు

ఎక్కడికక్కడ మూసేసిన చెత్త

పారని నీరు.. ముదురుతున్న నారు

వెయ్యి ఎకరాల్లో పడని నాట్లు

ఆందోళన చెందుతున్న రైతులు



కేశవరం పంచాయతీలో నాట్లు పడకుండా ఉన్న పొలాలు

పాయకరావుపేట: తాండవ నదిపై నిర్మించిన భూమి, ముఠా ఆనకట్టల ద్వారా పాయకరావుపేట, తుని నియోజకవర్గాల్లో సుమారు 17 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ముఠా ఆనకట్ట కాలువ ద్వారా పాయకరావుపేట మండలంలో పెదరాంభద్రపురం, శ్రీరాంపురం, ఎస్.నర్సాపురం, కుమారపురం, కేశవరం, రాజవరం తదితర గ్రామాల్లో సుమారు ఐదు వేల ఎకరాలకు ఖరీఫ్‌లో సాగునీరు అందాల్సి ఉంది. అయితే తుని మున్సిపాలిటీ సేకరించిన చెత్తను ముఠా కాలువను ఆనుకుని వేస్తుండడంతో సమస్య ఉత్పన్నమవుతోంది. కాలువలోకి చెత్త జారిపోయి నీరు ముందుకు పోయే పరిస్థితి లేకపోతోంది. దీంతో నీరు లేక నాట్లు పడడం లేదు. ఫలితంగా వరి నారు ముదిరిపోతోంది.

ముఠా ఆయకట్టు పరిధిలో ప్రతి ఏటా పూర్తి స్థాయిలో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. దీనిపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రతిసారీ ఇరిగేషన్ శాఖ అధికారులు ఎక్స్‌కవేటర్‌తో చెత్తను తొలగిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో పడిన వర్షాలు తర్వాత ముఖం చాటేయడంతో ముఠా కాలువ పరిధిలో నారుమడులు వేసుకున్న రైతులు నీటి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కొద్ది రోజులుగా తాండవనది ఎగువ ప్రాంతంలో పడిన వర్షాలకు ముఠా ఆనకట్ట వద్దకు నీరు చేరింది. అయితే ఆనకట్ట వద్ద కాలువలో పేరుకుపోయిన చెత్త కారణంగా నీరు ముందుకు పారే పరిస్థితిలేక సుమారు వెయ్యి ఎకరాల్లో నాట్లు పడలేదు. దీంతో నారు ముదిరిపోతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఠా కాలువలో తుని మున్సిపాలిటీ చెత్తను వేస్తుంటే అధికారులు ఏమీ చేయలేకతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్‌శాఖ అధికారులు స్పందించి తుని పట్టణంలోని ముఠా కాలువలో అడ్డుగా ఉన్న చెత్తను తొలగించి వరినాట్లు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

ఈ విషయమై నీటిపారుదల శాఖ ఏఈ సత్యనారాయణదొరను వివరణ కోరగా, ముఠా కాలువలో చెత్త పడకుండా చూడాలని తుని మున్సిపాలిటీకి ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేకపోతోందని చెప్పారు. దీనివల్ల ప్రతి ఏటా సీజన్‌లో డబ్బులు ఖర్చు పెట్టి కాలువలో చెత్తను తొలగించాల్సి వస్తున్నదని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా ఈ సమస్య వస్తోందన్నారు. కాలువ కమిటీ ఛైర్మన్ దృష్టికి ఈ సమస్యను తీసుకు వెళ్లి వెంటనే చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని ఏఈ సత్యనారాయణదొర వివరించారు.



పెదరాంభద్రపురంలోని తోట కాలువకు నీరు చేరని దృశ్యం

నారు ముదిరిపోతోంది...



ముఠా కాలువ ద్వారా నీరు రాక పోవడంతో పది ఎకరాల్లో నాట్లు ఆగి పోయాయి. దీంతో వేసిన నారు ముదిరి పోయే పరిస్థితి వచ్చింది. అధికారులు ముఠా కాలువలో చెత్త తొలగించి నీరు ముందుకు పారేలా చర్యలు తీసుకోవాలి.

-ఎం.దివాణం, కౌలు రైతు, కేశవరం

తుని చెత్తతో ఏటా ఇబ్బందులు



తుని మున్సిపాలిటీ ముఠా కాలువలో చెత్త వేస్తుండడం వలన ఏటా ఆయకట్టు భూములకు సాగునీరు అందడంలేదు. కాలువలో నీరు లేక ఇప్పటికీ నాట్లు పడలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలో చెత్తను వెంటనే తొలగించాలి.

-ఎం.ఈశ్వరరావు, రైతు, శ్రీరాంపురం

అప్పన్న సేవలో అరకు ఎంపీ



సింహాచలం: అరకు ఎంపీ కొత్తపల్లి గీత కుటుంబ సమేతంగా వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని మంగళవారం దర్శించుకున్నారు.దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఎంవీ కృష్ణమాచార్యులు వారికి ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

భీమ్-యూపీఐ యాప్‌లకు విస్తృత ప్రచారం

ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ ఎం.ఎం.నాయక్



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయక్

విశాఖపట్నం: ఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానం చేసిన బీహెచ్ఐఎం-యూపీఐ యాప్‌లకు విస్తృత ప్రచారం కల్పించాలని సంస్థ సీఎండీ ఎంఎం.నాయక్ పిలుపునిచ్చారు. ఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఈఆర్వో సిబ్బందికి, రెవెన్యూ క్యాషియర్లకు మంగళవారం భీమ్-యూపీఐ, భారత్ క్యూఆర్ యాప్‌లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎండీ నాయక్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. భారత ప్రభుత్వ ఆదేశానుసారం చెల్లింపులు వంద శాతం నగదు రహితంగా జరగాలని యాప్‌లను ప్రారంభించామన్నారు. ఈ సదుపాయాన్ని వినియోగదారులకు చేరువ చేయాలన్నారు. గోడపత్రికలు, కరపత్రాల పంపిణీ, అవగాహన శిబిరాల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరికీ ఈ విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. యాప్‌ల వినియోగంలో సందేహాల నివృత్తికి వినియోగదారులు ఈపీడీసీఎల్ కాల్ సెంటర్ 1912కు ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ టీవీఎస్ చంద్రశేఖర్, సీజీఎం జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌమార దశ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కళాశాలల విద్యార్థులను రిసోర్స్ పర్సన్లుగా ఎంపిక చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 22, (ఆంధ్రజ్యోతి): కౌమార దశలో ఉన్న బాలబాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించి ఆరోగ్యం, పౌష్టికాహారం, రక్షణ, సామాజిక అంశాలపై వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కిశోరివికాసమ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఛైర్మన్ హోదాలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ రెసిడెన్షియల్, వసతిగృహాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న వారికి మహిళా, శిశు సంక్షేమశాఖ, స్కూలు ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, టెక్నికల్ ఎడ్యుకేషన్, సర్వశిక్షాఅభియాన్ సంయుక్తంగా 11 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలకు కౌమార దశలో వచ్చే మార్పులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, హింస తదితరాల వల్ల జరిగే నష్టాలను వివరించాలన్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ పీడీ చిన్మయిదేవి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ (ఐసీపీఎస్) కింద జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలకు అన్ని అంశాల్లో అవగాహన కలిగించేందుకు రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేస్తామన్నారు. డిగ్రీ, పీజీ, మెడికల్, బీఈడీ కళాశాలలకు చెందిన ఆసక్తి గల సుమారు వెయ్యి మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి 15 అంశాలపై శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు.

శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు సంబంధిత పాఠశాలలు, కళాశాల వసతిగృహాలకు వెళ్లి వారితో నాలుగు రోజుల పాటు ఉంటూ ఆరోగ్యం, కుటుంబం, సామాజిక, సంప్రదాయ విలువలు, కెరీర్ గైడెన్స్, లైఫ్ స్కిల్స్, కౌమార దశలో కలిగే మార్పుల గురించి అవగాహన కలిగిస్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రమేష్, సర్వశిక్షాభియాన్ పీవో శివప్రసాద్, బీసీ, గిరిజన సంక్షేమ శాఖ డీడీలు నాగేశ్వరరావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీలో చేరికకు ఎన్‌సీసీ సోపానం

యువతలో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం పెరగడానికి దోహదం

- ఉన్నత విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్
- పారా మిలిటరీ ఎంపికల్లో ప్రత్యేక కోటా
- పాఠశాల నుంచి వర్సిటీ వరకు ఏ, బీ, సీ సర్టిఫికెట్లు
- చక్కటి ప్రతిభ చూపితే రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొనే ఛాన్స్





ఎన్‌సీసీ కేడెట్‌ల మార్చ్‌పాస్ట్

యువతలో క్రమశిక్షణ, శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికి, ఉన్నత విద్యలో ప్రత్యేక కోటాకు, ఉద్యోగ అవకాశాల కల్పనకు ఎన్‌సీసీ(నేషనల్ కేడెట్ కార్ప్స్) ఎంతగానో దోహదపడుతుంది. పాఠశాల స్థాయిలోనే ఎన్‌సీసీలో చేరితే, డిగ్రీ పూర్తయ్యేనాటికి ఉత్తమ గ్రేడ్ సాధించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌సీసీ సర్టిఫికెట్ల ఆధారంగా విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా కల్పించాయి. ఆర్మీలో చేరి దేశరక్షణకు పాటుపడదామనుకునే యువతకు ఎన్‌సీసీ శిక్షణ ఒక చక్కని అవకాశం. - కొత్తూరు(అనకాపల్లి)

ఎన్‌సీసీ కేడెట్‌లకు శిక్షణ



దేశంలో ఎన్‌సీసీ చరిత్ర...

ఎన్‌సీసీ అనేది మూడు విభాగాల సంస్థ. ఇందులో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాలు ఉంటాయి. యువతను మంచి నడవడిక గలిగిన వ్యక్తులుగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎన్‌సీసీ తయారు చేస్తుంది. భారతదేశంలో యూనివర్సిటీ కార్ప్స్ నుంచి పుట్టిందే ఎన్‌సీసీ. ఇండియన్ డిఫెన్స్ యాక్ట్-1917 ప్రకారం యూనివర్సిటీ కార్ప్స్ ఏర్పాటైంది. 1920వ సంవత్సరంలో ఇండియన్ టెరిటోరియల్ యాక్ట్ విడుదల అయ్యింది. దీని ప్రకారం యువతలో ఆర్మీ శిక్షణపై మరింత ఆసక్తిని పెంపొందించేందుకు ఇండియన్ ఆర్మీని పోలిన దుస్తులను యూనిఫారంగా చేస్తూ యూనివర్సిటీ కార్ప్స్‌ను యూనివర్సిటీ ట్రైనింగ్ కార్ప్స్(యూటీసీ)గా పేరు మార్చారు. 1942వ సంవత్సరంలో యూటీసీని యూనివర్సిటీ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్ప్స్‌గా(యూఓటీసీ) మార్పు చేశారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యూఓటీసీ బ్రిటీష్ వారి ఆధీనంలో ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నేషనల్ కేడెట్ కార్ప్స్‌గా మార్చారు.

దేశంలో ఎన్‌సీసీ శిక్షణ ప్రస్తుత పరిస్థితి...

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ కేంద్రంగా ఎన్‌సీసీ కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఆర్మీ ఉన్నతాధికారి ఆధీనంలో ఎన్‌సీసీ ఉంటుంది. ప్రస్తుతం దేశం మొత్తం మీద సుమారు 13 లక్షల మంది విద్యార్థులు ఎన్‌సీసీలో శిక్షణ పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంయుక్తంగా సికింద్రాబాద్‌లో డైరెక్టరేట్ ఉంది. దీని ఆధ్వర్యంలో తొమ్మిది గ్రూప్‌లు... సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, కర్నూలు, గుంటూరు, నిజామాబాద్, తిరుపతి, కడప, విశాఖపట్నం ఉన్నాయి.

ఎన్‌సీసీ అంటే...

భారత రక్షక దళం ఆధ్వర్యంలో నడుస్తున్నదే నేషనల్ కేడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ). ఇది ఒక స్వచ్ఛంద సంస్థ. ఆర్మీలో సైనికులకు ఇచ్చే శిక్షణను విద్యార్థులకు పరిచయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. పాఠశాల నుంచి, కళాశాల, యూనివర్సిటీ వరకు చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు శారీరక దృఢత్వం, మానసిక శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికి ఎన్‌సీసీలో ఇచ్చే శిక్షణ ఎంతో దోహదపడుతుంది. ఎన్‌సీసీలో పొందిన శిక్షణ... భారత సైన్యంలో చేరేందుకు అన్ని విధాల దోహదపడుతుంది. ఎన్‌సీసీలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఆర్మీ ఎంపికల్లో ప్రాధాన్యం ఇస్తారు.

ఎన్‌సీసీలో శిక్షణ ఇచ్చే అంశాలు

యువతకు అవసరమైన శక్తి, సామర్థ్యాలను పెంపొందించేందుకు విద్యార్థిస్థాయి నుంచే ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ప్రతి వారం రెండు పరేడ్‌లు నిర్వహించి, కేడెట్‌లకు డ్రిల్‌లో శిక్షణ ఇస్తారు. ఎన్‌సీసీ డ్రిల్‌ను బెటాలియన్ పర్మనెంట్ స్టాఫ్ నేర్పిస్తారు. అలాగే మ్యాప్ రీడింగ్, రైఫిల్ ఫైరింగ్, టెంట్ ఫిట్టింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్, ఆరోగ్యంపై అవగాహన, తదితర అంశాలపై తర్ఫీదు ఇస్తారు. పాఠశాల, కళాశాల, యూనివర్సిటీల్లో ఉండే ఏఎన్‌ఓలు.... ఎన్‌సీసీలో నేర్చుకోవాల్సిన అంశాలు, పరీక్షలకు అవసరమైన తర్ఫీదు ఇస్తారు. ఏడాదికోసారి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సామాజిక అంశాలు గురించి వివరిస్తారు.



ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్‌సీసీ బెటాలియన్ క్యాంప్

ఎన్‌సీసీ శిక్షణతో ఉపయోగాలు

ఎన్‌సీసీలో చేరడం వల్ల శారీరక ఎదుగులతోపాటు శక్తి, సామర్థ్యాలు పెంపొందుతాయి. ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగాల భర్తీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఆర్మీ, సీఐఎస్‌ఎఫ్, బీఎస్‌ఎఫ్, ఎస్ఎస్‌బీ, సీఆర్‌పీఎఫ్ తదితర విభాగాల ఎంపికల్లో ఎన్‌సీసీ శిక్షణ పొందిన వారికి రిజర్వేషన్ సదుపాయం వుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాల్లో రిజర్వేషన్ వుంది. పోలీసు విభాగం ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్ వుంది.

ఎన్‌సీసీ సర్టిఫికెట్స్

పాఠశాల, కళాశాల, యూనివర్సిటీ స్థాయిలో ఎన్‌సీసీ శిక్షణ పొందిన విద్యార్థులకు ఏ, బీ, సీ సర్టిఫికెట్‌లను అందజేస్తారు. పాఠశాలస్థాయిలో శిక్షణ పూర్తి చేసుకున్న కేడెట్‌లకు ఏ సర్టిఫికెట్ అందజేస్తారు. కేడెట్‌కు రెండు సంవత్సరాలు శిక్షణ పొందడంతోపాటు ఒక ఏడాది క్యాంప్ శిక్షణకు హాజరుకావాలి. శిక్షణ తరగతులకు 75 శాతం హాజరు వుండాలి. కళాశాలస్థాయిలో శిక్షణ పొందిన కేడెట్‌లకు బీ సర్టిఫికెట్ ఇస్తారు. దీనిలో కేడెట్లు శిక్షణ కోసం రెండేళ్లు హాజరుకావాలి. శిక్షణ తరగతులకు 75 శాతం హాజరు ఉండడంతోపాటు ఒక సంవత్సరం క్యాంప్ శిక్షణకు హాజరై ఉండాలి. కేడెట్‌కు ఏ సర్టిఫికెట్ వున్నట్టయితే మరో పది మార్కులు అదనంగా పొందుతారు. ఇది గ్రూప్ హెడ్ క్వార్టర్ పరిధిలో నిర్వహించే పరీక్ష ఆధారంగా ఏ, బీ, సీ వంటి గ్రేడులు ఇస్తారు. బీ సర్టిఫికెట్‌లో శిక్షణ పొందిన కేడెట్‌లు సీ సర్టిఫికెట్ శిక్షణ పొందేందుకు అర్హులవుతారు. యూనివర్సిటీ స్థాయిలో సీ సర్టిఫికెట్ శిక్షణను ఏడాది కాలం ఇస్తారు. శిక్షణ తరగతులకు 75 శాతం హాజరు ఉండాలి. ఒక సంవత్సరిక క్యాంపు లేదా తత్సమాన ఆర్‌డీ, టీఎస్‌ఎల్ క్యాంపులకు కేడెట్ హాజరై ఉండాలి. స్టేట్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షల ఆధారంగా ఏ, బీ, సీ గ్రేడులు ఇస్తారు. ఎన్‌సీసీ బీ, సీ సర్టిఫికెట్లు పొందిన వారిలో ఉత్తమ ప్రతిభ చూపిన వారు ఢిల్లీలో ఏటా జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

ఏఎంఏఎల్‌లో ఎన్‌సీసీకు 60 ఏళ్లు పూర్తి...

అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో 60 ఏళ్ల నుంచి ఎన్‌సీసీని నిర్వహిస్తున్నారు. 1957వ సంవత్సరంలో మూడు విభాగాలతో ప్రారంభమై, ఒక్కొక్క విభాగంలో 100 కేడెట్లు ఉండేవారు. ఎన్‌సీసీ కేడెట్‌లకు రైఫిల్ షూటింగ్ అవసరమైని గుర్తించారు. 1976లో కళాశాల వెనుక మైదానంలో ఫైరింగ్ వాల్‌ను నిర్మించారు. ప్రస్తుతం కళాశాలలో రెండు ఆర్మీ, ఒక నేవీ విభాగాలతో ఏటా 300 మంది విద్యార్థులు ఎన్‌సీసీలో శిక్షణ పొందుతున్నారు.

ఎన్‌సీసీతోనే జీవితంలో స్థిరపడ్డాను

- జి.అనిల్ కుమార్,
ఆయుధాగార విభాగం, ఇండియన్ ఆర్మీ



కళాశాలలో చదువుతున్నప్పుడు ఎన్‌సీసీలో చేరాను. ఎన్‌సీసీ సర్టిఫికెట్‌ల ఆధారంగా ఓపెన్ ఆర్మీ సెలక్షన్‌లో ఎంపికయ్యాను. ప్రస్తుతం ఆర్టిలరీ విభాగంలో పంజాబ్‌లో పనిచేస్తున్నాను. ఎన్‌సీసీలో చేరడం వల్లనే నాకు ఆర్మీలో ఉద్యోగం లభించిందని భావిస్తున్నాను.

ఎన్‌సీసీతో ఆర్మీలో చేరవచ్చు

- మేడిశెట్టి గోవింద్,
రేడియో ఆపరేటర్, ఇండియన్ ఆర్మీ



స్కూల్, కళాశాల, యూనివర్సిటీ స్థాయిల్లో ఎన్‌సీసీ కేడెట్‌గా శిక్షణ పొందడం వల్ల ఇండియన్ ఆర్మీలోకి ప్రవేశం సులభంగా లభిస్తుంది. ఎన్‌సీసీలో శిక్షణ పూర్తిచేసిన కేడెట్‌లకు ఆర్మీ ఓపెన్ సెలక్షన్స్‌లో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. వారి విద్యార్హతలనుబట్టి పరీక్షలు నిర్వహించడం లేదా నేరుగా జనరల్ డ్యూటీ స్థాయికు ఎంపిక చేయడం జరుగుతుంది.

కళాశాలలో యాజమాన్యం చేయూత

- దాడి జగదీశ్వరరావు,
లెఫ్ట్‌నెంట్ కమాండర్, ఏఎంఏఎల్ కళాశాల



కళాశాలలో ఎన్‌సీసీని అభివృద్ధి చేసేందుకు యాజమాన్యం ఎంతో చేయూత నిస్తున్నది. ఎన్‌సీసీ కేడెట్‌ల కోసం రైఫిల్ ఫైరింగ్ వాల్‌ను నిర్మించారు. వార్షిక శిబిరాలు నిర్వహించేందుకు కళాశాలలో వసతి సౌకర్యం, ఎన్‌సీసీ డ్రిల్ నిర్వహణకు మైదానం వున్నాయి.

కేడెట్‌లకు కఠోర శిక్షణ

- ఏఎస్ఎన్ మూర్తి,
లెఫ్ట్‌నెంట్ కమాండర్, ఏఎంఏఎల్ కళాశాల.



ఎన్‌సీసీ కేడెట్‌లకు వారానికి రెండు రోజులపాటు కఠోర శిక్షణ ఇస్తున్నాం. డ్రిల్ పరేడ్‌లు నిర్వహిస్తాం. ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం వల్ల విద్యార్థులు రాటుతేలుతారు. శారీరక వ్యాయామంతోపాటు ఆర్మీలో నేర్పించే డ్రిల్, వ్యాయామాలు తదితర వాటిని ముందుగానే ఇక్కడ పరిచయం చేస్తాం.

సాహసాల సత్యారావు

మూడు ఖండాల్లో ఉన్నత పర్వత శిఖరాలను అధిరోహించిన మత్స్యకార విద్యార్థి

నాలుగు నెలల్లో ఎవరెస్ట్, ఎల్‌బ్రోస్, కిలిమంజారోపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన పర్వతారోహకుడు

అన్ని ఖండాల్లో ఉన్నత పర్వతాల శిఖరాలను అధిరోహించడమే లక్ష్యం

దాతలు చేయూతనివ్వాలని వినతి

నక్కపల్లి/ఎస్.రాయవరం/ఎలమంచిలి: శీతాకాలంలో పగటి ఉష్ణోగ్రతలు 25 డిగ్రీలు వున్నా చలిగా వుంటుంది. చీకటి పడిన తరువాత ఇంటి నుంచి బయటకు రావాలంటే స్వెట్టర్లు వేసుకుంటాం. నాలుగు గోడల మధ్య కూడా రగ్గులు, మందపాటి దుప్పట్లు కప్పుకుని నిద్రిస్తాం. అటువంటిది మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో మంచు కొండలను ఎక్కాలంటే ఎంతో గుండె ధైర్యం, ఇంకెంతో మనో నిబ్బరం, మరెంతో పట్టుదల ఉండాలి. ట్రెక్కింగ్‌ను హాబీగా ఎంచుకునే వారు చేసే సాహసాలను జిల్లాకు చెందిన ఒక మత్స్యకార యువకుడు చేయడం, విజయవంతంగా లక్ష్యాన్ని చేరుకోవడం విశేషం. ఒకటి కాదు... రెండు కాదు... నాలుగు నెలల్లో ప్రపంచంలో ఎత్తైన మూడు పర్వత శిఖరాలను అధిరోహించాడు ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన కారే సత్యారావు. తనకు సహాయ, సహకారాలు అందిస్తే మరో నాలుగు ఖండాల్లోని ఉన్నత పర్వత శ్రేణులపై భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తానని ధీమాగా చెబుతున్నారు. మేలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన సత్యారావు, జూలై 27న రష్యాలోని మౌంట్ ఎల్‌బ్రోస్(18,510 అడుగులు) పర్వతశ్రేణిని, తాజాగా ఈ నెల 14న దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో(19,341 అడుగులు) పర్వతాన్ని అధిరోహించి త్రివర్ణ పతాకాలను రెపరెపలాడించాడు.



రష్యాలోని మౌంట్ ఎల్‌బ్రోస్ పర్వతాన్ని అధిరోహించిన సత్యారావు



ఎవరెస్టు శిఖరంపై జాతీయ జెండాతో...

ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మత్స్యకార యువకుడు కారే సత్యారావు ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. గత ఏడాది కోచ్ శేఖర్‌బాబు పర్యవేక్షణలో డార్జిలింగ్‌లో పర్వతారోహణపై ప్రత్యేక శిక్షణ పొందాడు. అనంతరం జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని లడక్ పర్వతశ్రేణుల్లో కఠోర సాధన చేశాడు. తరువాత ఎవరెస్ట్ పర్వతారోహణకు ఎంపిక చేసిన 14 మంది సభ్యులతో కూడిన బృందంలో ఏపీ నుంచి కారే సత్యారావుకు చోటు లభించింది. చివరకు 10 మంది సభ్యులతో కూడిన బృందం మే 13న ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకుంది. వారిలో సత్యారావు కూడా వున్నాడు.

యూరప్ ఖండంలో మౌంట్ ఎల్‌బ్రోస్ అతి ఎత్తయిన పర్వతశ్రేణి. దీని ఎత్తు 5,642 మీటర్లు. ఈ పర్వతాన్ని కూడా సత్యారావు అధిరోహించాడు. ఆంధ్రప్రదేశ్ నుంచి సత్యారావుతోపాటు కర్నూలుకు చెందిన రఘునాథరెడ్డి అనే యువకుడు ఈ పర్వాతాన్ని ఏడు రోజుల్లో అధిరోహించారు.



కుటుంబ సభ్యులతో....

దక్షిణాఫ్రికాలోని కిలి మంజారో పర్వతాన్ని ఈ నెల 14న అధిరోహించాడు. దీని ఎత్తు 5,895 మీటర్లు. రెండు రోజుల్లో దీనిని శిఖరాన్ని చేరుకున్నట్టు సత్యారావు చెప్పాడు.



దక్షిణాఫ్రికాలోని మౌంట్ కిలి మంజారోపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేసిన సత్యారావు

సప్తఖండాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రపంచంలోని ఏడు ఖండాల్లో ఎత్తయిన పర్వత శ్రేణులను అధిరోహించి, వాటిపై భారత పతాకాన్ని ఎగురవేయాలన్నదే తన లక్ష్యమని సత్యారావు చెబుతున్నాడు. తన కోచ్, అర్జున అవార్డు గ్రహీత శేఖర్‌బాబు ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారంతో మూడు ఖండాల్లోని మూడు పర్వతశ్రేణులను విజయవంతంగా అధిరోహించానని, ఆస్ట్రేలియా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, అంటార్కిటికా ఖండాల్లో ఎత్తయిన పర్వతాలను అధిరోహించాలన్నదే తన జీవిత లక్ష్యమని, ఇందుకు దాతలు సహకరించాలని కోరుతున్నాడు.

రణజిల్లెడ రోడ్డు అధ్వానం

గ్రామం వరకే రహదారి సదుపాయం

జలపాతానికి వెళ్లే మార్గంలో రాళ్లు రప్పలు

అర కిలోమీటరు దూరం నడిచి వెళ్లాల్సిన పరిస్థితి

జలపాతం వద్ద ప్రమాదకరంగా మారిన రాళ్లు

అధికారుల తీరుపై పర్యాటకుల అసంతృప్తి



జలపాతం చూడాలంటే ఈ గట్టు ఎక్కి దిగాల్సిందే!

అరకులోయ: అరకులోయ చెందనే ఆకట్టుకునే అందమైన జలపాతం ఉన్నా... అక్కడకు వెళ్లాలంటే సాహసం చేయాల్సిందే. రహదారి సరిగా లేకపోవడంతో పర్యాటకులు అష్టకష్టాలు పడి అక్కడకు చేరుకోవాల్సి వస్తున్నది. అరకులోయ నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో వున్న రణజిల్లెడకు, పద్మాపురం నుంచి పూర్తిగా మట్టి రోడ్డు వుండేది. ఇటీవల రణజిల్లెడ గ్రామం వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారు. అక్కడి నుంచి మరో అర కిలోమీటరు దూరంలో జలపాతం వుంది. జలపాతం వరకు రహదారి వేసేందుకు మంజూరైన నిధులు చాలకపోవడంతో రణజిల్లెడ వరకే రోడ్డు నిర్మించారు. పర్యాటకులు వాహనాలను గ్రామంలోనే నిలుపుదల చేసి, అర కిలోమీటరు దూరం నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తున్నది. జలపాతం వద్ద సుమారు 100 మీటర్ల మేర బండరాళ్లు వున్నాయి. ఇక్కడకు చాలా జాగ్రత్తగా నడుచుకుంటూ వెళ్లాలి. ఏమాత్రం అజాగ్రత్తగా నడిచినా జారిపడే ప్రమాదం ఉంది. బండరాళ్ల మీదుగా జలపాతం వరకు ఇబ్బంది లేకుండా పర్యాటకులు నడిచి వెళ్లేలా సిమెంట్ ర్యాంప్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. జలపాతం సమీపంలో వాహనాలు నిలుపుకునేలా స్థలం ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.



రణజిల్లెడ గ్రామం... ఇక్కడి నుంచి నడిచి వెళ్లాలి



బురదమయంగా ఉన్న రోడ్డు



పర్యాటక ప్రదేశాల బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రణీత్, బీటెక్ విద్యార్థి, వరంగల్



అరకులోయను సందర్శించేందుకు పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. చుట్టుపక్కల పలు సందర్శనీయ స్థలాలు వున్నాయి. వీటి వద్దకు ఎలా చేరుకోవాలి? అరకులోయ నుంచి ఎంత దూరం? ఏ మార్గంలో వెళ్లాలి? వంటి సమాచారంతో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో బోర్డులను ముఖ్యమైన కూడళ్లలో, అరకులోయకు వచ్చే మార్గంలో ఏర్పాటు చేయాలి. అదే విధంగా ఈ బోర్డుల్లో మ్యాపింగ్ పాయింట్ ఉండేలా చూడాలి. దీనివల్ల పర్యాటకులు సులువుగా సందర్శనీయ స్థలాలకు వెళ్లే అవకాశం వుంటుంది.

జలపాతం వరకు రహదారి నిర్మించాలి

ఎస్.మోహన్, బీటెక్ విద్యార్థి, వరంగల్



రణజిల్లెడ గ్రామం వరకు రోడ్డు బాగానే వుంది. అక్కడి నుంచి సుమారు 500 మీటర్ల దూరంలో జలపాతం వుంది. కానీ రహదారి సదుపాయంలేదు. వాహనాలను రణజిల్లేడలో నిలుపుదల చేసి, నడుచుకుంటూ జలపాతం వద్దకు వెళ్లాల్సి వస్తున్నది. జలపాతం వద్దకు బండరాళ్ల నుంచి వెళ్లడం చాలా అసౌక్యంగా వుంది. ఇక్కడ సులువుగా నడిచి వెళ్లేలా మార్గం నిర్మించాలి. ఇక్కడ పగిలిన మద్యం సీసాల గాజు ముక్కలు చాలా వున్నాయి. పర్యాటకులకు ఇబ్బందిగా వుంది. జలపాతం చుట్టుపక్కల మద్యపానాన్ని నిషేధించాలి.

మహిళపై హత్యాయత్నం

- రావికమతంలోని మేడివాడ వారపు సంతలో ఘటన
- వివాహేతర సంబంధమే కారణం
- వేరే వ్యక్తితో చనువుగా ఉండడంతో కత్తితో దాడి
- నిందితుడికి దేహశుద్ధి చేసిన స్థానికులు


తీవ్రంగా గాయపడిన దేవి


దాడి చేసి నాగరాజు

రావికమతం : మండలంలోని మేడివాడ వారపు సంతలో కూరగాయలు అమ్ముతున్న మహిళపై ఓ వ్యక్తి పూటుగా మద్యం సేవించి కత్తితో దాడి చేశాడు. దీంతో ఆమెకి తీవ్ర గాయాలయ్యాయి. రావికమతం ఎస్ఐ రామ కృష్ణ తెలిపిన వివరాల మేరకు.. బుచ్చెయ్య పేట మండలం కొమళ్లపూడి గ్రామానికి చెందిన కరణం దేవి (35) భర్త కొన్నేళ్ల క్రితం మరణించారు. అప్పటి నుంచి ఆమె కూరగా యలు విక్రయిస్తూ.. తన ఇద్దరు పిల్లలను పోషిస్తోంది. ప్రతి మంగళవారం మేడివాడ వారపు సంతకు వచ్చేది. ఈక్రమంలో ఆమెకు రావికమతం గ్రామానికి చెందిన చేకూరినాగ రాజు (42)తో వివాహేతర సంబంధం ఏర్ప డింది. నాగరాజు తాపీమేస్త్రి. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు.అయితే ఏడాదిగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గతంలో తన ఇంటి దగ్గర కూడా గొడవ చేయడంతో దేవి అక్కడి పెద్దలకు చెప్పింది.దీంతో వారు ఇద్దరి మధ్య రాజీ కుదుర్చారు. అప్పటి నుంచి నాగ రాజు దూరంగా ఉంటున్నారు.ఈ నేపథ్యంలో దేవి కొద్ది రోజులుగా వేరే వ్యక్తితో ఫోన్ మా ట్లాడుతుండడంతో తట్టుకోలేని నాగరాజు మంగళవారం సాయంత్రం పూటుగా మద్యం తాగి మేడివాడ సంతకు వచ్చాడు. అక్కడ ఆమెతో వాగ్వాదానికి దిగాడు. చాలాసేపు ఇద్దరూ గొడవ పడ్డారు.ఈ సమయంలో తన జేబిలో ఉన్న కత్తితో ఆమె తలవెనుకభాగంలో దాడి చేశాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయప డింది.వెంటనే స్థానికులు ఆయన్ను అదుపుకొని, దేహశుద్ధి చేశారు. తీవ్రంగా గాయపడిన దేవిని 108 వాహనంలో రావికమతం పీహెచ్ సీకి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నాగరాజుకు కూడా గాయాలు కావడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- వేర్వేరు చోట్ల ద్విచక్ర వాహనాలు ఢీ
- చింతపల్లిలో ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- చోడవరంలో యువకుడికి...
- ఓవర్ స్పీడే ప్రమాదాలకు కారణం


సంఘటన స్థలంలో మృతి చెందిన తాపీమేస్త్రీ శ్రీను

ప్రాణాలు తీస్తున్న వేగం

ద్విచక్ర వాహనచోదకుల అతివేగం ప్రాణాలు తీస్తోంది. ఓవర్ స్పీడ్ వద్దని పోలీసులు పదే పదే చెబుతున్నా.. వాహనచోదకుల్లో మార్పు రావడం లేదు. ఫలితంగా ప్రమాదాల బారిన పడుతూ కుటుంబాలకు తీరని విషాదం మిగుల్చు తున్నారు. ఇందుకు మంగళవారం జరిగిన కొన్ని సంఘటనలే నిదర్శనం.


తలకు బలమైన గాయమైన విష్ణు


చికిత్స పొందుతున్న చంద్రరావు

చింతపల్లి/గూడెంకొత్తవీధి : గూడెంకొ త్తవీధి మండలం దుశ్శరిపాలెంలో ఎదురెదు రుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కుంకుంపూడి గ్రామానికి చెందిన కొర్ర చంద్రరావు (25), ఆయన మేన ల్లుడు విష్ణు(5)కి జ్వరం రావడంతో చింత పల్లి సీహెచ్‌సీకి ద్విచక్రవాహనంపై వచ్చారు. చికిత్స చేయించుకుని స్వగ్రామానికి వెళ్తుండ గా దుశ్శరిపాలెంలో ఎదురుగా వస్తున్న తాపీమేస్త్రీ ముత్తట్టి శ్రీను(30), దారబాబు వీరిని ఢీకొన్నారు. దీంతో తాపీమేస్త్రీ, చంద్ర రావు, విష్ణు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగా త్రులను 108 వాహనంలో చింతపల్లి సీహెచ్ సీకి తరలిస్తుండగా మార్గమధ్యలో తాపీమేస్త్రీ మృతి చెందాడు.చంద్రరావుకి రెండు చేతులు విరిపోగా విష్ణుకి తలకు బలమైన గాయ మైంది. ఆయన్ను కేజీహెచ్‌కి తరలించారు. చంద్రరావు,విష్ణు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. జీకేవీధి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మారకమ్మరేవు వద్ద...

చోడవరంటౌన్ : చోడవరం పట్టణ శివారు మారకమ్మరేవు వద్ద మంగళవారం ఉదయం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో మాడుగుల గ్రామానికి చెందిన నీలపు వంశీ(19)కి తీవ్ర గాయాలయ్యాయి. అనకాపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కె.రాజేశ్వరరావు ద్విచక్ర వాహనంపై వస్తుం డగా మాడుగుల నుంచి దేవరాపల్లి వస్తున్న వంశీ మారకమ్మరేవు వద్ద ఢీకొన్నారు. దీంతో ఇద్దరికీ గాయాలు కాగా అందులో వంశీ పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు.

పెద్ద చెరువులో పడి వ్యక్తి మృతి



నర్సీపట్నం టౌన్ : మున్సిపాలిటీలోని లారీ యార్డుకి వెళ్లే స మీపంలో ఉన్న పెద్ద చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. పట్టణ సీఐ ఎస్. సిం హాద్రినాయుడు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన ప్రదక్షిణ నాగేశ్వరరావు (50) కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆయ నకు మద్యం సేవించే అలవాటు ఉంది. 15 రోజులుగా ఆయన ఎటువంటి పనికి వెళ్లకుండా ఖాళీగా ఉంటున్నాడు. రెండు రోజులుగా ఇంటికి కూడా వెళ్లడం లేదు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం పెద్ద చెరువులో శవమై తేలాడు. మొదట దీన్ని పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిగా పేర్కొన్నారు. కానీ తరువాత వివరాల ఆరా తీయగా బీసీకా లనీకి చెందిన నాగేశ్వరరావుగా గుర్తించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మిలీషియా సభ్యులతో సీఐ ఉదయ్‌కుమార్, ఎస్ఐ శ్రీనివాస్

ముగ్గురు మిలీషియా సభ్యుల లొంగుబాటు

కృష్ణాదేవిపేట : కొయ్యూరు మండలానికి చెందిన ముగ్గురు మిలీషియా సభ్యులు లొంగిపోయినట్టు కొయ్యూరు సీఐ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. కొయ్యూరు మండ లం యు. చీడిపాలెం పంచాయతీ రేవులకోట గ్రామానికి చెందిన కించె సీతా రాం(24), వంతల అప్పన్న (23), అదే మండలం ఈదలబందు గ్రామానికి చెందిన మర్రి గోపాలరావు(33) కొంతకాలంగా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పని చేస్తున్నారు. మావోయిస్టులు కుడుముల వెంకటరావు అలి యాస్ రవి, వీఆర్ఎల్ గోపాల్ అలియాస్ ఆజాద్, జాంబ్రి తదితరులు మూడేళ్ల క్రితం వారిని బయటపెట్టి బలవంతంగా మిలీషియా సభ్యులుగా నియమించారు. మావోయిస్టులకు భోజనాలు పెట్టడం, వారికి ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి దారి చూపించడం, ప్రజలను బయటపెట్టి బలవం తంగా సమావేశాలకు తరలించడం, పోలీసుల కదలికను ఎప్పటికప్పుడు తెలియజేయడం వంటి పనులు చేసేవారు. అయితే మావోయిస్టుల హింసా త్మక విధానాలు చూసి వారికి దూరంగా ఉండాలన్న ఉద్దేశంతో స్వచ్ఛందంగా లొంగిపోయారు. వీరికి నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి తగిన పునరా వాసం కల్పిస్తారని సీఐ ఉదయ్‌కుమార్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం



నర్సీపట్నం రూరల్ : పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఓ వివాహిత ఆత్మహత్యా యత్నానికి పాల్ప డింది. స్థానికులు తెలి పిన వివరాల మేరకు.. నర్సీపట్నంలో సర్వే నంబర్ 133/ 3ఎ1కు సంబంధించి 0.33 సెంట్ల ఇంటి స్థల విషయమై కొంతకాలంగా మారోతి లక్ష్మి, ముత్యాల వెంకటలక్ష్మి మధ్య వివాదం జరుగుతోంది. దీనిపై ఇద్దరూ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్డీవో కె. సూర్యారావు విచారణ జరిపి వెంకటలక్ష్మి భర్త ఉద్యోగి కావడంతో ప్రభుత్వం ఇచ్చిన స్థలం పొందడానికి అర్హత లేదన్నారు.భూబదలాయింపు నిరోధక చట్టం 9/77 ప్రకారం ఆ ఇంటిని స్వాధీనం చేసుకోమని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం తహసీల్దార్ రమణ , నర్సీపట్నం సీఐ సింహాద్రి నాయుడుతో కలసి ఇంటిని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లగా వెంకటలక్ష్మి ఇంటిలో ఉన్న యాసిడ్, ఫినాయిల్ కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.వెంటనే వారు, స్థానికుల సహకారంతో ఆమెను స్థానిక ప్రాంతీ య ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై సీఐని వివరణ కోరగా ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వెంకటలక్ష్మి ఉద్యోగస్తుని భార్య కావడంతో ప్రభుత్వ స్థలం పొందే అర్హత లేదని, ఆర్డీవో ఆదేశాల మేరకు తాము ఇంటిని ఖాళీ చేయించడానికి వెళ్లినట్టు వివరించారు.

కుళాయి దగ్గర ఘర్షణ ..ముగ్గురిపై కేసు నమోదు

కశింకోట రూరల్ : కశింకోట పీఎస్‌లో మంగళవారం యర్రంశెట్టి పుణ్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై 354, 324, 323 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని ఎస్ఐ గంగాధర్ తెలిపారు. కశింకోట కేదర్‌కాలనీలో కుళాయి దగ్గర యర్రంశెట్టి పుణ్యవతి, యర్రంశెట్టి సన్యా సమ్మ మర్షణ పడ్డారు. ఈ మేరకు సన్యాసమ్మ కుటుంబసభ్యులు లక్ష్మి, నరసింగరావు, తేజ పుణ్యవతిపై దాడి చేసి, తలపై గాయపరిచారు. ఈ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఉద్దేశపూర్వకంగానే హత్య

చినదొడ్డిగల్లు హత్య కేసులో నిందితుడి అరెస్ట్


హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన సీఐ రుద్రశేఖర్,ఎస్ఐ సింహాచలం

నక్కపల్లి : మండలంలోని చినదొడ్డిగల్లులో జరిగిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నక్కపల్లి సీఐ సీహెచ్ రుద్రశేఖర్, ఎస్ఐ సింహాచలం తెలిపిన వివరాల మేరకు.. తూ.గో జిల్లా అనపర్తికి చెందిన షేక్ నాగూర్ సాహెబ్ (నాగేశ్వరరా వు) కుమారుడు షేక్ మస్తాన్‌కు జూలై 28న వివాహం జరిగింది. ఈ పెళ్లికి నాగూర్ సాహెబ్ బావమరిది షేక్ నాగూర్ కూడా హాజరయ్యాడు. పెళ్లి సమయంలో నాగూర్, ఆయన భార్య పిల్లార్ బీబీ గొడవ పడ్డారు. తన సోదరి బీబీపై బావ నాగూర్ గొడవ పెట్టుకోవడాన్ని తట్టుకోలేని నాగూర్ సాహెబ్ ఆయనపై కక్ష కట్టాడు. ఈ నేపథ్యంలో ఈనెల 17వ తేదీన మొక్కు తీర్చుకుందామని నాగూర్ సాహెబ్ తన కుటుంబంతో కలిసి చినదొడ్డిగల్లు సత్తెమ్మతల్లి ఆలయానికి వచ్చాడు. దీనికి తన బావ నాగూర్ కూడా హాజరయ్యాడు. అక్కడ మద్యం మత్తులో నాగూర్ సాహెబ్ కొడుకుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో అతన్ని అదుపుకోవడానికి సమీప బంధువు మదీనాబీబీ వెళ్లింది. దీంతో ఆమెను గాయప ర్చాడు. ఆయన పరిస్థితి ఉద్రేకంగా మారడంతో తన చేతిలో వున్న చురకత్తిని లాక్కోవడానికి ఆయన బావ నాగూర్ వెళ్లాడు. ఇదే అదునుగా బావ మరిదిపై దాడి చేసి, గాయపరిచాడు. ఆయన 18వ తేదీన కాకినాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. అప్పటి నుంచి పరారీ ఉన్న నిందితుడు సోమవారం చినదొడ్డి గల్లు వీఆర్వోలు కాళ్ల పెదరాజబాబు, జీ కొండబాబు వద్ద లొంగిపోవడంతో వారు పోలీసులకు అప్పగించారు.







తాంగలగుడలో జ్వరంతో బాధపడుతున్న మహిళలు, చిన్నారులు

తాంగులగడలో జ్వరాల విజృంభణ

25 మంది బాధితులలో ఐదుగురు చిన్నారులు

అరకురూరల్: మండలంలోని పెదలబుడు పంచాయతీ తాంగులగుడ గ్రామంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామంలోని సుమారు 25 మందికి జ్వరాలు సోకాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నారు. జ్వర బాధితులలో బురిడి సుశాంత్(3), లక్ష్మీ(3) బురిడి కృష్ణ(5), తాంగుల సుమిత్ర(7)) అర్జున్ (10), తాంగులు మొద్దు(72), తాంగుల రాయిల(60), బురిడి సద్దు(70), కిల్లోగుత్తి(60), బురిడి జిన్ను, బురిడి పత్తిమ, తాంగులుసహదేవ్(23), బురిడి లింగ(50), బురిడి సుశీల(20), అలాగే చిన్నారులు పాటు మరి కొంత మంది జ్వరాలతో బాధపడుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం కొరవడంతోనే వ్యాధులు విజృంభిస్తున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించిన గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడుపొద్దు బాలదేవ్.. వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేయించారు. దీనికి వైద్య శిబిరం నిర్వహించి వైద్య సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించారు.



మంచం పట్టిన వృద్ధుడు

పారిశుధ్యలోపమే కారణం

ఈ సందర్భంగా బాలదేవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం అపిడమిక్ సీజన్ కావడం, ప్రధానంగా గ్రామాల్లో అపారిశుధ్యం కారణంగానే రోగాలు సంభవిస్తున్నాయన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి అపారిశుభ్రత మెరుగునకు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో గిరిజనులకు అవగాహన పరచాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రామారావు, మండల సీఐటీయూ అధ్యక్షుడు హరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజన సంఘం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

గిరిజనులు, గిరిజనేతరులకు భూ వివాదాలు

కొండధర్మవరం, పి.జగ్గంపేట, బురదపల్లి మొకాసా గ్రామాల్లో తరచూ ఆందోళన

సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ విఫలం ● స్థానికుల ఆరోపణ

నాతవరం: మండలంలోని కొండధర్మవరం, పి.జగ్గంపేట, బురదపల్లి మొకాసా గ్రామాల్లో భూవివాదాలు గిరిజనులకు గిరిజనేతరులకు రావణాకాష్టంలా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుమ్మిడిగొండ పంచాయతీ శివారు బురదపల్లి అగ్రహారం మోకాసా భూములు తమవని సాగులో తామే ఉంటున్నామని గిరిజనేతరులు అంటున్నారు. అయితే గిరిజనులు మాత్రం ఈ భూములు తమవని చెపుతున్నారు. దీంతో ఇక్కడ గిరిజనులకు, గిరిజనేతరులకు తరచూ వివాదాలు కొనసాగుతున్నాయి. ఫలితంగా పోలీస్‌స్టేషన్, మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు. బురదపల్లి అగ్రహారం భూములు గిరిజనులకు చెందినవా? లేక గిరిజనేతరులకు చెందినవా అనేది నిర్ధారించడంలో రెవెన్యూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మూడేళ్ల నుంచి జీడితోటలు ఫలసాయం వచ్చే సమయంలో బురదపల్లి మొకాసా భూములు దగ్గర గిరిజనులకు, గిరిజనేతరులకు వివాదాలు జరుగుతూ పోలీస్‌స్టేషన్లను ఆశ్రయిస్తున్నారు. ఈ మొకాసా భూములు ఎవరికి చెందినవి రెవెన్యూ అధికారులు త్వరగా నిర్ధారించకపోతే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని ఈ ప్రాంతీయులు ఆందోళన చెందుతున్నారు. బురదపల్లి మొకాసా భూ సమస్యను రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తామని రెండేళ్ల నుంచి చెప్పడమే తప్పా ఆచరణలో మాత్రం లేదు. కొండధర్మవరంలో 450 ఎకరాలకు సంబంధించి ఇక్కడ గిరిజనులకు గిరిజనేతరులకు భూవివాదం రగులుతోంది. తాతల నుంచి ఈ భూములను సాగుచేసుకుంటున్నామని ఈ భూములు మావేనని గిరిజనేతరులు అంటున్నారు. అయితే రెవెన్యూ అధికారులు సర్వేచేసి ఈ భూములలో కొంత భూమిని తమకు అప్పగిస్తామని రెవెన్యూ అధికారులు చెప్పినా సర్వే మాత్రం చేయలేదని గిరిజనులు పేర్కొంటున్నారు. కొండధర్మవరం భూములకు సంబంధించి రెండు నెలల క్రితం గిరిజనులు, గిరిజనేతరులు ఘర్షణ పడి మంత్రి అయ్యన్న దృష్టికి తీసుకువచ్చారు. అలాగే నాతవరం పంచాయతీ శివారు గ్రామమైన చినజగ్గంపేట భూవివాదం కూడా గిరిజనులకు, అంకంరెడ్డి కుటుంబీకులకు మధ్య నలుగుతోంది. జాయింట్ కలెక్టర్‌స్థాయి అధికారులు, మండల రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మండలంలో భూవివాదాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని లేదంటే శాంతి భద్రతల సమస్యలు తలెత్తే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

అప్పన్న సేవలో అరకు ఎంపీ



సింహాచలం: అరకు ఎంపీ కొత్తపల్లి గీత కుటుంబ సమేతంగా వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని మంగళవారం దర్శించుకున్నారు .దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఎంవీ కృష్ణమాచార్యులు వారికి ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం స్వామి ప్రసాదం అందజేశారు.

భర్త కోసం వివాహిత ఆందోళన

'ఏబీఎన్ ' చొరవతో రంగంలోకి పోలీసులు

విశాఖపట్నం,: ప్రేమించి పెళ్లి చేసుకుని నాలుగేళ్లు కాపురం చేసిన భర్త ఒక్కసారిగా అదృశ్యం కావడంతో అతడ్ని వెతుక్కుంటూ తొమ్మిది నెలల క్రితం బెంగళూరు నుంచి విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం పెంటకోట వచ్చిందో వివాహిత. తన భర్తను తనకు అప్పగించాలంటూ అత్తింటి వారిని వేడుకుంది. అత్తింటి నుంచి సరైన సమాధానం లేకపోవడంతో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'ని ఆశ్రయించింది. దీంతో విషయం పోలీసులు దృష్టికి వెళ్లింది. మంగళవారం ఇరువర్గాలను పోలీస్ స్టేషన్‌కు పిలిచిన పోలీసులు చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి ఆమె అత్తమామలను ఒప్పించారు. విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామానికి చెందిన చేపల రామకృష్ణ పదేళ్ల క్రితం పాలిటెక్నిక్ కోర్సు చదివేందుకు నర్సీపట్నంలో వుండేవాడు. ఆ సమయంలో తాను అద్దెకు వుంటున్న ఇంటి యజమాని కూతురు వేచలపు విజయలక్ష్మిని ప్రేమించాడు. పాలిటెక్నిక్ కోర్సు పూర్తిచేసిన తరువాత రామకృష్ణ విజయలక్ష్మిని తనతోపాటు కాకినాడ తీసుకువెళ్లి ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. ఆమెతో సహజీవనం చేస్తూనే ఇంజనీరింగ్ పూర్తిచేశాడు. అనంతరం బెంగళూరులో ఉద్యోగం రావడంతో అక్కడికి వెళ్లిపోయారు. అక్కడ కొంతమంది స్నేహితుల సమక్షంలో 2013లో విజయలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. 2016 వరకూ వున్న రామకృష్ణ ఒక్కసారిగా కనిపించకపోవడంతో విజయలక్ష్మి తన భర్త కనిపించడం లేదని బెంగళూరు పోలీసులకు ఫిర్యాదుచేసింది. అయినా ప్రయోజనం లేకపోవడంతో గతేడాది డిసెంబర్‌లో రామకృష్ణ స్వగ్రామమైన పెంటకోట వచ్చింది. అప్పటి నుంచి తన భర్తను తనకు అప్పగించాలంటూ రామకృష్ణ తల్లిదండ్రులను అడుగుతుంటే తమకు తెలియదని చెబుతున్నారు. గ్రామంలో ఎవరూ పట్టించుకోకపోవడంతో గత తొమ్మిది నెలలుగా దుర్భర జీవితం గడిపింది. చివరకు తనకు న్యాయం చేయాలంటూ 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి'ని ఆశ్రయించింది.

రూటు మార్చిన గంజాయి స్మగ్లర్లు

పోలీసు, ఎక్సైజ్ శాఖల నిఘాతో కొత్త ఎత్తుగడలు

లిక్విడ్ గంజాయి, నల్లమందు తయారీ ● సులువుగా రవాణా

జి.మాడుగుల, ముంచంగిపుట్టు ప్రాంతాల్లో తయారీ

కొత్తపల్లిలో 20 కిలోల గంజాయి నల్లమందు పట్టివేత



గంజాయి నల్లమందు



లిక్విడ్ గంజాయి ప్యాకెట్‌లు(ఫైల్)

పాడేరు: గంజాయి అక్రమ రవాణాపై పోలీసు, ఎక్సైజ్ శాఖల నిఘా పెరగడంతో గంజాయి స్మగ్లర్లు రూటు మార్చారు. దీంతో గంజాయి ముడి సరుకుగా తయారు చేసే లిక్విడ్ గంజాయి/నల్లమందులపై దృష్టిసారించారు. గంజాయిని నేరుగా రవాణా చేసే కంటే, గిరిజన పల్లెల్లో గంజాయిని వినియోగించి లిక్విడ్ గంజాయి/నల్లమందును తయారు చేసుకుని ఏజెన్సీ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా చే సే మార్గాన్ని కనిపెట్టారు. దీంతో గత కొన్నాళ్లుగా ఏజెన్సీలోని గంజాయి స్మగ్లర్లు ఈ కొత్త పంథాను అనుసరిస్తున్నారని అబ్కారీ అధికారులు అనుమానిస్తున్నారు. తాజాగా జి.మాడుగుల మండలం కొత్తపల్లిలో 20 కిలోల గంజాయి నల్లమందు పట్టుబడడంతో అధికారుల అనుమానాలకు బలం చేకూరుతోంది.

గతంలో జి.మాడుగుల, ముంచంగిపుట్టులో..

నాలుగేళ్ల కిత్రం జి.మాడుగుల మండలం సూరిమెట్ట ప్రాంతంలో లిక్విడ్ గంజాయిని తయారీ చేసే చిన్నపాటి పరిశ్రమనే ఏర్పాటు చేసుకున్న వైనం వెలుగుతోకి వచ్చింది. గంజాయి స్మగ్లర్లు జి.మాడుగుల మండలంలో మారుమూల ప్రాంతాల్లో కొనుగోలు చేసిన గంజాయిని బాగా ఎండబెట్టి, తర్వాత పాకం వచ్చేలా ఉడికించి లిక్విడ్ గంజాయి తయారు చేసి, ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుండేవారు. అనుకోని విధంగా అప్పట్లో పోలీసులు దానిని గుర్తించి పట్టుకుని, ఆ ముఠా గుట్టురట్టు చేశారు. అయినప్పటికీ పోలీసులు, ఎక్సైజ్ శాఖల కళ్లు గప్పి అత్యంత మారుమూల ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇదే తరహా వ్యవహారం రెండేళ్ల కిత్రం ముంచంగిపుట్టు మండలంలో వెలుగు చూసింది. సుమారుగా 50 కిలోల లిక్విడ్ గంజాయి ఒడిశా రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తుంటే, పోలీసుల తనిఖీల్లో పట్టుబడింది. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో జి.మాడుగుల మండలంలో చిలకపాలెం ప్రాంతంలో 96 కిలో లిక్విడ్ గంజాయిని, దాని తయారీకి వినియోగించే పరికరాలను ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు. అయితే ఏజెన్సీలో లిక్విడ్ గంజాయి, నల్లమందు రవాణాపై పోలీసు, ఎక్సైజ్ శాఖల నిఘా అంతగా లేదు. అందువల్ల చాపకింద నీరులా వాటి అక్రమ రవాణా జరుగుతున్నా... పట్టుబడుతున్నవి అరకొరే. ఇదిలా ఉండగా తాజాగా జి.మాడుగుల మండలం కొత్తపల్లి ప్రాంతాల్లో గంజాయి ముడి సరుకుగా వినియోగించి తయారు చేసిన 20 కిలోల నల్లమందును ఎక్సైజ్ శాఖాధికారులు పట్టుకోవడంతో మన్యంలో నల్లమందు(గంజాయి) మాఫీయా ఏ స్థాయిలో ఉందో మరో మారు స్పష్టమైంది.

కిలో లిక్విడ్ గంజాయి/నల్లమందు రూ.50 వేలు....

గంజాయితో తయారు చేసే లిక్విడ్ గంజాయి/నల్లమందు స్థానికంగా కిలో రూ. 50 వేలు ధర ఉంది. జాతీయ మార్కెట్‌లో కిలో రూ. లక్ష కాగా, దానికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఊహించని డిమాండ్ ఉంది. దీంతో ఏజెన్సీ ప్రాంతం నుంచి రోడ్డు, రైలు మార్గంలో చెన్నై వరకు రవాణా చేసి, అక్కడి నుంచి సముద్ర మార్గంలో ఇతర దేశాలకు వాటిని అక్రమంగా రవాణా చేస్తారని అధికారులు అంటున్నారు. అత్యంత మత్తు ఇచ్చే మాదక ద్రవ్యంగా ఉన్న లిక్విడ్ గంజాయి/నల్లమందుకు ఇతర దేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉండటంతో గ్రాము సైతం రూ. వేలాది రూపాయాల్లో విక్రయిస్తారని ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. దీంతో ఇటీవల కాలంలో గంజాయి స్మగ్లర్లు మారుమూల పల్లెల్లో గిరిజనులను మచ్చిక చేసుకుని లిక్విడ్ గంజాయి/నల్లమందు తయారీ, అక్రమ రవాణాపై దృష్టిసారిస్తున్నారని స్పష్టమవుతుంది.

మంత్రి గంటా నోట ఎన్నికల మాట

విశాఖపట్నం, ఆగస్టు 22: మహా విశాఖ నగరపాలక సంస్థ ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తలు సన్నద్ధం కావాలని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. మంగళవారం భీమిలి క్యాంప్ ఆఫీసులో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం మాజీ మంత్రి ఆర్ఎస్ డీపీ అప్పలనరసింహరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి గంటా మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలైన వెంటనే జీవీఎంసీ ఎన్నికలు జరిగే అవకాశాలు వున్నాయన్నారు. జీవీఎంసీలో విలీనానికి బీచ్‌రోడ్‌లో వున్న ఐదు పంచాయతీల ప్రజాప్రతినిధులు సుముఖంగా లేనందున వాటిని మినహాయించడం జరిగిందన్నారు.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడివైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాశ్చ్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా

2. **ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?**
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం

3. **ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?**
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా

4. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?**
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్

5. **ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?**
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

6. **ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?**
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ

7. **మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?**
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ

8. **మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

9. **సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?**
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు

10. **ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?**
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

11. **ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ

12. **ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

13. **ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?**
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్

14. **భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?**
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్

15. **బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?**
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ

16. **ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?**
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43

17. **స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)

18. **రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?**
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అసోం

19. **గోవధను నిషేధించిన రాష్ట్రాలు?**
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ

20. **గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. **మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ

22. **సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్

23. **ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ

24. **కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

25. **మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ

26. **దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు

27. **ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

28. **చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ

29. **ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

30. **యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?**
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ

31. **రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

32. **వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

33. **ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?**
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు

34. **ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?**
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు

35. **ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?**
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు

36. **పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?**
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)

37. **యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

38. **వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976

39. **నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్

40. **ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?**
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500

41. **వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ

42. **నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?**
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

43. **ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

44. **యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)

45. **ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?**
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

46. **అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?**
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50

47. **వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ

48. **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్‌ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్‌ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఎన్టీఆర్ వైద్యాలయంలో స్కిల్ ల్యాబ్ ట్రైనింగ్ సెంటర్

- రూ. 8 లక్షల మంజూరు
- టెక్నిషియన్లు, నర్సులకు నైపుణ్య శిక్షణ
- ఆస్పత్రి అభివృద్ధి నిధులతో వైద్య పరికరాలు కొనుగోలు
- రోగుల సహాయకుల కోసం రూ.40 లక్షలతో భవన సముదాయం



అనకాపల్లిటౌన్ : స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి స్కిల్ ల్యాబ్ ట్రైనింగ్ సెంటర్ మంజూరైంది. ఈ కేంద్రం నిర్వహణకు ఎనిమిది లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కేంద్రం ద్వారా ల్యాబ్ టెక్నిషియన్లు, నర్సుల నైపుణ్యం పెంచడం కోసం శిక్షణ నిర్వహిస్తారు. శిక్షణ కేంద్రానికి అవసరమైన ఫర్నీచర్, ఇతర పరికరాల కొనుగోలు చేయనున్నారు. కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్లు, నర్సులకు బోధనతోపాటు ప్రాక్టికల్స్ కూడా నిర్వహించనున్నారు. శిక్షణ పొందుతున్న సిబ్బంది వైద్యాలయంలో రోగులకు సేవలు అందించనున్నారు. మార్చ్యురీలో చెడిపోయిన ఫ్రీజర్ల స్థానంలో రూ.1,77,500లతో కొత్తగా రెండు ఫ్రీజర్లు కొనుగోలు చేశారు. గత నెలలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో అవసరమైన పరికరాలు కొనుగోలుకు ఆస్పత్రి అభివృద్ధి నిధులు వినియోగించడానికి తీర్మానించారు. రూ.1,10,800లతో అధునాతనమైన ఈసీజీ యూనిట్, రూ.1,19,840లతో ఫిజియోథెరపీ పరికరాలు కొనుగోలు చేశారు. త్వరలో వీటిని ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. ఈ మేరకు వైద్యాలయం సూపరింటెండెంట్ ఎం.జగన్మోహనరావు చర్యలు తీసుకుంటున్నారు. స్కిల్ ల్యాబ్ ట్రైనింగ్ సెంటర్ మంజూరైనట్లు సోమవారం సాయంత్రం ఆర్డర్ వచ్చిందని సూపరింటెండెంట్ ఎం.జగన్మోహనరావు తెలిపారు. వైద్యాలయానికి అవసరమయ్యే పలు పరికరాలు కొనుగోలు చేశామన్నారు. వైద్యాలయం వెనుక రోగుల సహాయకులు సౌకర్యార్థం రూ.40 లక్షలు ఏపీహెచ్ఎంఐడీసీ నిధులతో భవనం నిర్మించనున్నామని చెప్పారు. వైద్యాలయం వెనుకభాగంలో జీవీఎంసీ నిధులతో రహదారులు నిర్మిస్తామన్నారు.

ప్రభుత్వ గుర్తింపు లేకుండానే ప్రవేశాలు

- నర్సీపట్నంలోని కార్పొరేట్ విద్యాసంస్థపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన విద్యాశాఖాధికారులు
- రాత్రికి రాత్రే గుర్తింపు కోసం ఫైల్ సిద్ధం

నర్సీపట్నం : నర్సీపట్నంలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా ప్రవేశాలు కల్పించి, రెండు నెలలుగా తరగతులు నిర్వహిస్తున్న ఓ కార్పొరేట్ విద్యా సంస్థపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లింది. నెలకు రెండు లక్షల రూపాయలు అద్దె చెల్లిస్తూ, పట్టణంలోని శారదానగర్‌లో గల ఒక కార్పొరేట్ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేకుండా రెండు నెలలుగా కొనసాగుతున్నా విద్యాశాఖ దృష్టికి రాలేదట. భారీగా ఫీజులు వసూలు చేస్తూ తరగతులు నిర్వహిస్తున్న ఆ విద్యాసంస్థకు గుర్తింపు ఉందా? లేదా? అనేది విద్యాసంవత్సరం ప్రారంభంలోనే తనిఖీ చేయడానికి విద్యాశాఖాధికారులకు తీరుబడి లేదట. విద్యాసంస్థ కొత్త ప్రాంగణానికి మారినందున ఫీజులు పెంచడంతో కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు తొలుత మండల విద్యాశాఖాధికారిణికి, ఆ తర్వాత జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. 2017-18 విద్యాసంవత్సరానికి గుర్తింపు లేకుండానే విద్యాసంస్థను నడుపుతున్నారన్న విషయాన్ని కూడా ఫిర్యాదు చేయడంతో, తక్షణం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సోమవారం విద్యాశాఖాధికారులను ఆదేశించారు. గత రెండు నెలలుగా పట్టించుకోని విద్యాశాఖాధికారులు సోమవారం రాత్రికి రాత్రే గుర్తింపు ఫైలును పాఠశాల యాజమాన్యం చేత సిద్ధం చేయించారు. మంగళవారం ప్రాథమిక తరగతులకు, ఉన్నత పాఠశాల తరగతులకు వేర్వేరుగా సంబంధిత విభాగాల అధికారులు సిఫార్స్ చేశారు. గుర్తింపునకు సంబంధించిన ఫైలు ప్రొసెస్‌లో ఉందంటూ ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. యాజమాన్యంతో పాటు, భవనాల యజమాని ఒత్తిడులకు తలొగ్గే ఫైలును సిద్ధం చేసినట్టు తెలిసింది.

ప్రభుత్వ కార్యాలయాల కిటికీ అద్దాలు ధ్వంసం



ఆర్డీవో కార్యాలయ ప్రధాన గేటు గ్లాసులు ధ్వంసం చేసిన దృశ్యం



పశువైద్యశాల ప్రాంగణంలో భవనం కిటికి గ్లాసులు పగిలిన దృశ్యం

అనకాపల్లి: అనకాపల్లి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల అద్దాలను కొందరు దుండగులు ధ్వంసం చేశారు. సోమవారం రాత్రి అనకాపల్లి నడిబొడ్డున ఉన్న ఆర్డీవో కార్యాలయ ప్రధాన గేటు గ్లాసులు పగులగొట్టారు. ప్రధాన ద్వారానికి ఉన్న నాలుగు గ్లాసుల్లో మూడింటిని ధ్వంసం చేశారు. వాచ్‌మేన్ కేకలు వేయడంతో దుండగులు పరారయ్యారు. గాంధీనగరంలో ఇటీవల రూ.60లక్షలతో నిర్మించిన ట్రైనింగ్ సెంటర్ కిటికీ గ్లాసులు కూడా పగులగొట్టారు. ఈ భవనం ఇంకా ప్రారంభోత్సవానికి కూడా నోచుకోలేదు. దీంతో అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు నిఘా పెంచాలని కోరుతున్నారు.

అభివృద్ధి పనులపై వీడియో కాన్ఫరెన్స్

విశాఖపట్నం : జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులు, విద్య, వైద్య రంగా ప్రగతి, పథకాల అమలు తీరును కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. మండల స్థాయిలో అధికారులు లక్ష్యాలకు అనుగుణంగా భవన నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.35
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.60
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.40
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.70
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.15
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.--
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.40
అల్లం	రూ.60
చేమదుంపలు	రూ.40
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.10
ఆనపకాయ(పెద్దది)	రూ.15
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.70
శనగ పప్పు	రూ.75
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.30
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	3130	4450
రెండో రకం	3170	4000
మూడో రకం	3040	3390

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం
కేసులో 14 ఉడతలను
ఇరాన్ పోలీసులు
అరెస్టు చేశారు.



పదాలు కనుక్కోండి



F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?




మీరు చంద్రుడి
పైకి వెళితే..
మీరు మీ
బరువులో 16.5
శాతమే
ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?



మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటిరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

జంతర్‌మంతర్

1. వృభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్




టీచర్ : కోడి మాంసా
హారా?
శాకాహారా?
బిట్టు : మాంసాహారికి
ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు


చెప్పగలరా? :
మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి





ఆంధ్రజ్యోతి
16
విశాఖపట్నం
బుధవారం 23 ఆగస్టు 2017




తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 21 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 21 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబరు 23 నుంచి డిసెంబరు 21 వరకు ఉన్నాయి
రూ.300 దర్శనం: సెప్టెంబరు 6 నుంచి నవంబరు 30 వరకు ఉన్నాయి (మధ్యలో సెప్టెంబరు 19,23,27,28, 29,30, అక్టోబరు1,7,14 తప్ప)
ఆర్జిత సేవలు : అక్టోబరు 23 వ తేదీ ఉన్నాయి
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 24,25,26,27,28,30,31 ఖాళీ ఉంది.

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు,
రిజర్వేషన్ ఖాళీల వివరాలు,
టికెట్ చార్జీలు,
ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం


APSRTC



అనకాపల్లి ఎంక్వైరీ 77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ 94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం) 73829 06333

విశాఖతో టంగుటూరి అనుబంధం

నాటి ఉమ్మడి జిల్లాలోని ఎస్.కోట ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ● ప్రకాశం పంతులు జయంత్యుత్సవం నేడు



భీమునిపట్నం-రూరల్, ఆగస్టు 22: ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశంపంతులుకు విశాఖ జిల్లాతో ఎనలేని అనుబంధం ఉంది. ఆయన రాజకీయ ప్రస్థానం ఇక్కడ నుంచే ప్రారంభమైంది. స్వాతంత్ర్య సమరయోధునిగా ప్రసిద్ధిగాంచిన టంగుటూరి జయంత్యుత్సవాన్ని బుధవారం అన్ని పాఠశాలల్లో అధికారికంగా నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. టంగుటూరి ప్రకాశం పంతులు పుట్టి.. పెరిగింది.. రాజకీయంగా అడుగులు వేసింది.. ప్రకాశం జిల్లాలో అయినా... ఆయన శాసనసభ్యునిగా పోటీ చేసి గెలుపొందింది మాత్రం విశాఖ జిల్లాలోనే అనే విషయం చాలామందికి తెలియదు. ఆంధ్ర మొదటి ముఖ్యమంత్రికి విశాఖ జిల్లాతో చాలా అనుబంధం ఉంది. 1979 సంవత్సరానికి ముందు విజయనగరం జిల్లా ఏర్పడక ముందు ఈ ప్రాంతమంతా విశాఖపట్నం జిల్లాగానే కొనసాగేది. ప్రకాశం పంతులు రాష్ట్ర శాసనసభలో సభ్యుడు కాకుండానే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. పదవీ బాధ్యతలు చేపట్టాక ఆరు నెలల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎమ్మెల్యేగా గెలుపొందవలసిన అవసరం ఏర్పడింది. అప్పుడు ఆయన శాసన సభ్యునిగా పోటీ చేయడానికి విశాఖ జిల్లానే ఎంచుకున్నారు. ఆనాడు విశాఖ జిల్లాలో భాగంగా ఉన్న శృంగవరపుకోట (ప్రస్తుతం విజయనగరం జిల్లా) నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేసి శాసనసభకు ఎన్నికయ్యారు. అందువల్ల ఉత్తరాంధ్రతో ఆయనకు ఎనలేని అనుబంధం ఉందని చెప్పవచ్చు.



టంగుటూరి గురించి..

టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగస్టు 23న ప్రకాశం జిల్లాలోని ఒక కుగ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గోపాలకృష్ణయ్య, సుబ్బమ్మలు. తండ్రి పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేసేవారు. చిన్నతనం నుంచి స్వాతంత్ర్య భావాలు కలిగిన ఆయన బార్ ఎట్‌లా వంటి ఉన్నత చదువులు చదివారు. మద్రాసులో ఆనాటి సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేశారు. బ్రిటిష్ వారిని ఎదిరించి 'ఆంధ్రకేసరి'గా పేరు సంపాదించారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో ఆంధ్రప్రదేశ్-మద్రాస్ కలిసివున్న సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి 30-4-1946 నుంచి 23-3-1947 వరకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అనంతరం 1952లో ప్రజాపార్టీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగా... 1953 అక్టోబర్ ఒకటిన మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆయన హయాంలోనే ప్రకాశం బ్యారేజీ వంటి అనేక నిర్మాణాలు జరిగాయి.

ఎలా గెలిచారు..

అప్పట్లో శృంగవరపుకోట నియోజకవర్గం రిజర్వ్‌డ్ స్థానంలో లేదు. ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి ప్రకాశంపంతులు పోటీ చేయడానికి వీలుగా తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో మధ్యంతర ఎన్నికలు నిర్వహించగా... ప్రకాశం పంతులు శృంగవరపుకోట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన గెలుపొందిన నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం నెలకొని మళ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టంగుటూరి పోటీ చేయలేదు. కాగా ఆయన 1967 మే 20న మృతి చెందారు. తాను ముఖ్యమంత్రిగా ఉండడానికి అవకాశం కల్పించిన నాటి విశాఖ జిల్లాలో ఉన్న శృంగవరపుకోటను అభివృద్ధి చేయడానికి ఆయనెంతో సహకరించారు. ప్రకాశం పంతులు జన్మ దినాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం 2014 ఆగస్టు పదిన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఆయన చేసిన సేవలకు గుర్తుగా తపాలాశాఖ ప్రకాశం పంతులు చిత్రంతో స్టాంపును కూడా విడుదల చేసింది.

యువజనోత్సవాలతో విజ్ఞానం

జిల్లా యువజన సంక్షేమ అధికారి అట్టాడ సిరి ● నర్సీపట్నంలో ఘనంగా డివిజన్‌స్థాయి యువజనోత్సవాలు



ధింసా నృత్యం చేస్తున్న విద్యార్థినులు



ధింసా నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నర్సీపట్నం టౌన్: యువజనోత్సవాలలో పాల్గొంటే విజ్ఞానంతోపాటు ఆనందం కూడా సిద్ధిస్తుందని జిల్లా యువజన సంక్షేమ అధికారి అట్టాడ సిరి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డివిజన్ స్థాయి యువజనోత్సవాలను ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువతలో ఉన్న కళలను గుర్తించేందుకు, వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయికి, తరువాత రాష్ట్రస్థాయికి, అనంతరం జాతీయస్థాయి యువజనోత్సవాలకు ఎంపిక అవుతారని చెప్పారు. ఆర్మీకి ఎంపికల కోసం విజయనగరంలో నిర్వహించే పోటీలకు ముందుగానే జిల్లాలో యువతకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ పి.వెంకటరావు మాట్లాడుతూ, వివేకానందుడు భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లారని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని జాతీయ భావాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రతిభ ఉంటుందని, దానిని బయటకు తీసుకువచ్చి సాధన చేస్తే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు భరతనాట్యం, జానపద నృత్యాలు, సంగీతం, తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



భరతనాట్యం చేస్తున్న విద్యార్థిని

విజేతలు వీరే

భరతనాట్యంలో ప్రథమ బహుమతి శ్రీవల్లి, ద్వితీయ బహుమతి ఎస్.ప్రశాంతి లక్ష్మి; కూచిపూడిలో ప్రథమ బహుమతి వి.శ్రీవల్లి, ద్వితీయ బహుమతి ఎ.ప్రియనాగ పావని; పిల్లనగ్రోవిలో ప్రథమ బహుమతి పి.ప్రేమ్‌స్వరూప్; వక్తృత్వపోటీలో ప్రథమ బహుమతి ఎ.శాంతికుమార్, ద్వితీయ బహుమతి కె.వంశీకృష్ణ, తృతీయ బహుమతి జి.సచిత; జానపద నృత్యంలో ప్రథమ బహుమతి కె.లోవకుమారి, ద్వితీయ బహుమతి జి.శాంతి స్వరూప్; సంప్రదాయ గాత్రం(కర్ణాటిక్)లో ప్రథమ బహుమతి ఎ.ప్రియనాగపావని, ద్వితీయ బహుమతి వి.దివాకర్, వన్‌యాక్ట్ ప్లేలో ప్రథమ బహుమతి సిహెచ్.శాంతికుమార్ బృందం, ద్వితీయ బహుమతి కె.జ్యోతి బృందం గెలుచుకున్నారు.

పార్టీలు మార్చేవారెవరో ప్రజలకు తెలుసు

ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వకపోయినా పార్టీ గెలుపు కోసం పనిచేశా

వచ్చే ఎన్నికల్లో ఎలమంచిలి టిక్కెట్టు ఇస్తారని ఆశిస్తున్నా

టీడీపీ ఎలమంచిలి నాయకుడు సుందరపు విజయకుమార్



అచ్యుతాపురం రూరల్/మునగపాక: పదవి ఉన్నా, లేకపోయినా పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు పాటుపడుతున్నానని తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన అచ్యుతాపురం, మునగపాకల్లో విలేకరులతో మాట్లాడుతూ, పలు సంచలనాత్మక ప్రకటనలు చేశారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తనపై లేనిపోని అభియోగాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల ముందు చాలా కాలం నుంచి టీడీపీ బలోపేతానికి ఎంతో కృషి చేశానన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ తనకు రావాల్సి వుందని, రాజకీయ సమీకరణాల కారణంగా అధినేత చంద్రబాబునాయుడు, ఆ రోజు పంచకర్లకు టికెట్టు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. టికెట్టు ఇవ్వలేదని పార్టీని వీడలేదని తెలిపారు. తన సేవలు పార్టీకి అవసరమని సంయమనంతో వ్యవహరిస్తున్నానని, పార్టీ శ్రేయస్సు కోసం కొన్ని విషయాల్లో మౌనంగా ఉంటున్నానని అన్నారు. పార్టీలు మారే సంస్కృతి తనది కాదని పరోక్షంగా పంచకర్లను ఉద్దేశించి అన్నారు. జిల్లాస్థాయి పదవిలో ఉన్న వ్యక్తి, పత్రికలకు ఎక్కి, సొంత పార్టీలోని వ్యక్తులపై ఆరోపణలు చేయడం సమంజసంగా లేదని అన్నారు. మూడున్నర సంవత్సరాల నుంచి టీడీపీ కోసం తాను ఏం చేశానో అందరికీ తెలుసన్నారు. టీడీపీ కోసం వ్యాపారాలు మానుకొని వచ్చానన్నారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని, అనవసరంగా ఎవరిపైనా ఆరోపణలు చేయనని విజయకుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలమంచిలి ఎమ్మెల్యే టిక్కెట్టును తనకు ఇస్తారని ఆశిస్తున్నానని చెప్పారు.

వైద్యులు, స్టాఫ్ నర్సుల మెరిట్ లిస్ట్ విడుదల

విశాఖపట్నం: జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి సంబంధించి మెరిట్ లిస్టును కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచారు. ఇందులో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23 నుంచి 26వ తేదీలోగా అభ్యర్థులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ బీకే నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి
పాడేరు
విశాఖపట్నం ● బుధవారం 23 ఆగస్టు 2017
పాడేరు | చింతపల్లి | గూడెంకొత్తవీధి | కొయ్యూరు | జి.మాడుగుల

సీలేరులో ప్రత్యేక వైద్య శిబిరం

సీలేరు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో 104 సంచార వైద్య సిబ్బంది మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి శ్రీలక్ష్మి 28 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను సరఫరా చేశారు. నలుగురు, దీర్ఘకాలిక, మధుమేహం వ్యాధిగ్రస్తులు, ఎనిమిది మంది పిల్లలకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


గోదాము కోసం స్థలం పరిశీలిస్తున్న డీఎం పార్వతమ్మ

గ్యాస్ గోదాము ఏర్పాటుకు చర్యలు

జీసీసీ డీఎం పార్వతమ్మ: 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్టు

సీలేరు: సీలేరులో గ్యాస్ గోదాము ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపడతామని జీసీసీ చింతపల్లి డీఎం పార్వతమ్మ తెలిపారు. 'సీలేరులో గ్యాస్ గోడౌన్ ఏర్పాటయ్యేనా?' అనే శీర్షికతో సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. ఈ మేరకు మంగళవారం సీలేరు వచ్చి జెన్‌కో అధికారులతో స్థలాన్ని పరిశీలించాఉ. అలాగే గోదాము ఏర్పాటుకు స్థలం అంశంపై జెన్‌కో ఎస్ఈ మురళీమోహన్, ఈఈ రమేస్‌తో చర్చించారు. గోదాము ఏర్పాటుకు ఎప్పటిలోగా స్థలం మంజూరుకు అనుమతులు వస్తాయని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదించామని, నెల రోజుల సమయం పట్టవచ్చని జెన్‌కో అధికారులు వివరించారు. కాగా, రెండు ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేశామని, అనుమతులు వచ్చేలోగా అక్కడ గోదాము నిర్మించుకోవచ్చని జెన్‌కో అధికారులు సూచించారు. అనంతరం జీసీసీ గోదాముకు వినియోగిస్తున్న భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ అప్పలరాజు, సిబ్బంది జోగారావు, నారాయణరావు, సర్పంచ్ కె.పరదేశీ, టీడీపీ మండల కార్యదర్శి నక్కా తిరుమలరావు, డీసీసీ కార్యవర్గ సభ్యుడు కారే శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ఆందోళన


ఖాళీ కంచాలతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

జి.మాడుగుల: తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఖాళీ కంచాలతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ సాగించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ, తాగునీటి సౌకర్యం లేక వసతి గృహంలో నివాసం ఉంటున్న కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వసతి గృహం ఏర్పాటు చేసిన అధికారులు బోరు, కుళాయి వంటి సదుపాయాలను మరిచిపోవడం విచారకరమన్నారు. దీంతో కిలోమీటర్ల దూరం నీటి కోసం వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో ప్రేమాకరరావు వినతిపత్రం అందజేశారు.

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్

సీలేరు: పంచాయతీ కార్యాలయంలో తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు మంగళవారం టీకాలు వేశారు. మార్కెట్, దుర్గావీధి, జెన్‌కో కాలనీలకు చెందిన 108 పిల్లలకు వ్యాక్సిన్ అందించారు. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ఈ టీకాలను వేయించి పిల్లలను వ్యాధులకు దూరం చేయాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పరదేశి, ఏఎన్ఎంలు భూదేవి, రాజులమ్మ, కుమారి, మంగలక్ష్మీ, వైద్య సిబ్బంది రాజుబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మన్యంలో మూతపడిన బ్యాంకులు

దేశ వ్యాప్త ఉద్యోగుల సమ్మె ప్రభావం

నగదు లావాదేవీలకు తప్పని ఇక్కట్లు





పాడేరులో తెరచుకోని యూబీఐ బ్రాంచి, ఏటీఎం కేంద్రం... మూతపడిన ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రం

పాడేరు: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగడంతో ఏజెన్సీ ప్రాంతంలోని బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. దీంతో నగదు లావాదేవీలకు ఖాతాదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏటీఎం కేంద్రాల్లో సైతం నగదు లేకపోవడంతో జనం నరకయాతన పడ్డారు. పాడేరులోని ఎస్‌బీఐ, యూబీఐ, గ్రామీణ వికాస, ఆంధ్రా బ్యాంకులకు చెందిన బ్రాంచిలతో పాటు ఏటీఎం కేంద్రాలు కూడా తెరచుకోలేదు.

అలాగే అరకులోయలో ఎస్‌బీఐ, కెనరా బ్యాంకు, డుంబ్రిగుడ మండలం కించుమండలోని ఎస్‌బీఐ, ముంచంగిపుట్టు, పెదబయలులోని ఎస్‌బీఐ బ్రాంచిలు, హుకుంపేటలోని విజయా బ్యాంకు, అనంతగిరిలో ఆంధ్రా బ్యాంకు, కాశీపట్నంలో ఎస్‌బీఐ, జి.మాడుగులలోని యూబీఐ, గ్రామీణ వికాస బ్యాంకు, చింతపల్లి, సీలేరులోని యూనియన్ బ్యాంకులు, జీకే వీధిలో యూకో, యూనియన్, కొయ్యూరులో యూకో, గ్రామీణ వికాస బ్యాంకు, కృష్ణాదేవిపేటలోని ఇండియన్ బ్యాంకులు సైతం మూతపడ్డాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతంలోని బ్యాంకు ఖాతాదారులకు నానా అగచాట్లు పడ్డారు.

బాలుర ఆశ్రమంలో డిజిటల్ తరగతులు


ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు

చింతపల్లి: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో డిజిటల్ విద్యా బోధన చేస్తున్నట్టు నైపుణ్య అభివృద్ధి అధికారి కె.కిశోర్ తెలిపారు. హెచ్ఎం జేఏ. కొండలరావు పర్యవేక్షణలో మంగళవారం ఈ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులందరికీ కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేసేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. బాలుర ఆశ్రమ పాఠశాలకు 40 ల్యాప్ టాప్‌లు, డిజిటల్ స్క్రీన్, ప్రొజెక్టర్ అందించినట్టు చెప్పారు. 50 రోజుల పాటు కంప్యూటర్ ఆపరేటింగ్, యానిమేషన్, ఇతర కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు నేర్చుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో పి.వినాయకరావు, ఉపాధ్యాయులు ముక్కలి గణేశ్వరరావు, చల్లంగి సన్యాసిరావు, లోచల ఏసురత్నం, ఆనందరావు పాల్గొన్నారు.

ఎంపీడీవో పద్మజ సేవలు ప్రశంసనీయం

మండల అధ్యక్షురాలు వరహాలమ్మ


ఎంపీడీవో దంపతులను సత్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు

జి.మాడుగుల: ఎంపీడీవోగా పని చేసిన ఆర్‌వీ పద్మజ మండల అభివృద్ధికి అందించిన సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ మత్స్యరాస వరహాలమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ దంపతులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, మండలంలో రెండు సంవత్సరాలు పని చేసిన పద్మజ, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో ఉంటూ అభివృద్ధికి పాటు పడ్డారన్నారు. అలాగే మండల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు ఆమె సేవలను కొనియాడారు. అనంతరం ఎంపీడీవో దంపతులను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమాకరరావు, మాజీ ఎంపీపీ వెంకట గంగరాజు, జడ్పీటీసీ సభ్యుడు ఎస్.ఆదినారాయణ, వైస్ ఎంపీపీ ఎ.సన్యాసినాయుడు, ఎంఈవో నాగభూషణం, ఏపీఎం నీలాచలం, ప్రజా ప్రతినిధులు వరహాలరాజు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోండి


తుంపాడ పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పాడేరు రూరల్: పరిసరాల పరిశుభ్రతను ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో మధుమోహన్‌కుమార్ సూచించారు. మండలంలోని తుంపాడ, వంతాడపల్లి గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. తుంపాడ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం మూతపడి ఉండటంతో వెంటనే మినుములూరు వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి ప్రతి రోజూ ఆరోగ్య కేంద్రం తెరిచి ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎం.వెంకటేశ్వరరావు, ఎం.వెంకటరావు, కార్యదర్శులు సురేష్, మత్స్యరాజు పాల్గొన్నారు.

మలేరియాతో మంచం పట్టిన భార్యాభర్తలు

పాడేరు రూరల్: పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ అర్డగూడెం గ్రామానికి చెందిన పాంగి సొమ్రన్న(30), అతని భార్య అప్పలమ్మ(28) మలేరియాతో మంచం పట్టారు. వారం రోజులుగా వారు జ్వరంతో బాధపడుతూ మంగళవారం ఏరియా ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఆరోగ్య పరీక్షలు చేసిన వైద్యులు వారికి మలేరియా ఉన్నట్టు నిర్ధారించారు. దీంతో వారిని ఏరియా ఆస్పత్రిలో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు.

పాముకాటుతో గిరిజనుడి పరిస్థితి విషమం

పాడేరు రూరల్: పొలంలో పనులు చేస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో ఓ గిరిజనుడు అస్వస్థతకు గురయ్యాడు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఏరియా ఆస్పత్రికి తీసుకు వచ్చారు. మండలంలోని గబ్బంగి పంచాయతీ కురిడిమెట్ట గ్రామానికి చెందిన బి.బొంజుబాబు మంగళవారం పొలం పని చేస్తుండగా చేలో ఉన్న పాము కాటేసింది. దీంతో అస్వస్థతకు గురైన బొంజుబాబుక ప్రాథమిక సేవలు అందించారు. పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు అతన్ని ఏరియా ఆస్పత్రికి తీసుకు వచ్చారు. బాధితుడిని ఆస్పత్రిలో ఉంచి వైద్యులు సేవలు అందిస్తున్నారు.

రాజ్‌మా విత్తనాలు వినియోగించుకోండి

జి.మాడుగుల: రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న రాజ్‌మా విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వరహాలమ్మ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ఈ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ, గిరిజన రైతులకు ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తున్నదన్నారు. రాజ్‌మా విత్తనాలు అవసరమైన రైతులు వ్యవసాయ కార్యాలయానికి వచ్చి పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమాకరరావు, ఏవో సంధ్య, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, టీడీపీ నాయకులు సోమెలి చిట్టిబాబు, పాటి భీంబాబు, వరహాలమ్మ పాల్గొన్నారు.

మాడుగుల ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-224233
ఎంపీడీఓ	9000 01928
తహసీల్దార్	88977 01286

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	జయ జానకీ నాయక
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	ప్రతిక్షణం

అంకితభావంతో పనిచేసిన వారికే గుర్తింపు

చీడికాడ: అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నిరంతరం గుర్తింపు ఉంటుందని బైలపూడి హైస్కూల్ హెచ్ఎం ఆర్‌వి.గిరి అన్నారు. ఈ హైస్కూల్‌లో హెచ్ ఎంగా పనిచేస్తు పదోన్నతిపై పెదబయలు ఎంఈవోగా వెళ్లిన కె.సింహాచలంతో పాటు బదిలీపై వెళ్లి ఉపాధ్యాయులు కె.రామకృష్ణ, రెడ్డి మహేష్, పి.త్రినాథ్‌లను గ్రామస్థులు, ఉపాధ్యాయులు మంగళవారం హైస్కూల్‌లో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా జైత వరం చైతన్యశ్రీ విద్యాలయం కరస్పాండెంట్ ఎన్.రమణబాబు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడి వద్ద చదువుకునే విద్యార్థులు ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా చదువుచెప్పిన ఉపాధ్యాయుడిని ఎన్నడూ మరచిపోలేరని అన్నారు. అదే గుర్తింపు ఉపాధ్యాయుడు పదవీ విరమణ పొందిన, బతికి ఉన్నంతవరకూ గుర్తింపు ఉంటుందని అన్నారు. అందువల్ల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు. టీడీపీ మండల నాయకుడు గెంజి నాని, సహచర ఉపాధ్యాయులు వివిఎస్.ప్రకాష్, డి.బలరాం పాల్గొన్నారు.

నేడు కోనాంలో ఉచిత పశువైద్య శిబిరం

చీడి కాడ: ఈనెల 23న మండలంలోని కోనాంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు చీడికాడ పశువైద్యాధికారి కె.భాస్కరరావు తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు జరిగే ఈ శిబిరంలో పశువులకు గాలికుంటు వ్యాధులు సోకకుండా ఉండేందుకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేయాలి

జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి

దేవరాపల్లి: ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా ఉపాధ్యాయులు పనిచేయాలని జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం మంగళవారం ఎంఈవో సీహెచ్.రవీంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న సమస్యల దృష్ట్యా ఈ సమీక్ష నిర్వహించామని, సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అన్ని పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా కృషిచేయాలని కోరారు. ఎంఈవో మాట్లాడుతూ మండలంలో గత ఏడాది కంటే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో వంట చేయడానికి గ్యాస్ వినియోగానికి గ్యాస్ ఏజెన్సీలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. పాఠశాలల్లో బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే ఎంపీడీవోకి ఫిర్యాదు చేయాలని అన్నారు. వివిధ పాఠశాలల్లో ఉన్న సమస్యలను జడ్పీటీసీ దృష్టికి తీసుకువెళ్లారు. హెచ్ఎంలు చెప్పిన సమస్యలన్నింటినీ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దేవరాపల్లి హెచ్ఎం పాండు రంగారావు, మండలంలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు


మాడుగులలో కేక్‌కట్ చేస్తున్న చిరంజీవి అభిమానులు

మాడుగుల: మండల కేంద్రంలో సినీనటుడు చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను అభిమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నకిరెడ్డి శ్రీనివాసరావు, జవ్వాది వరహాలు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బస్టాండ్‌లో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి, శ్రీనివాస ఆస్పత్రి, సెయింటన్స్ ఆస్పత్రుల్లో రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేశారు. సెయింటన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా వృద్ధులు ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ దంగేటి సూర్యారావు, సేనాపతి గంగాధరరావు, బొమ్మిశెట్టి శ్రీను, భీముని జగన్నాథరావు, సీహెచ్.మధు, పుప్పాల రమేష్, కుక్కర శ్రీధర్, వెంకటేష్, లోకేష్, పుట్టా బలరాం పాల్గొన్నారు.

వినాయకుడి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ఎస్ఐ ఉమామహేశ్వరరావు

మాడుగుల: కేంద్రంతోపాటు మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహించే వినాయక ఉత్సవాలకు అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ జి.ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక ఉత్సవాల సందర్భంగా వినాయకుని ఏర్పాటు చేయడం, మైక్‌సెట్‌ల ఏర్పాటుకు సంబంధించి ముందుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అలా కాకుండా ఎవరికి నచ్చినట్టు వారు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అనుపు ఉత్సవాల సమయంలో అసంఘటిత కార్యక్రమాలు, బాణసంచా పేలుడు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.సమయానికి మించి ఊరేగింపులు చేపడితే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ పరిగణలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఐ ఉమామహేశ్వరరావు

యుద్ధప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమం

దేవరాపల్లి: చీడికాడ- దేవరాపల్లి రోడ్డులో ఇరువైపులా అటవీశాఖ అధికారులు నాటిన మొక్కలు సంరక్షించడంలో నిర్లక్ష్యం చేశారన్న సీపీఎం నాయకుల ఫిర్యాదుతో మంగళవారం యుద్ధప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

దేవరాపల్లి, వాకపల్లి రహదారిలో మొక్కలు నాటడానికి గొయ్యలు ఎక్స్‌కవేటర్‌తో తీస్తున్నారు.సీపీఎం నాయకులు ఫిర్యాదు చేసేవరకు అటవీ అధికారులు పట్టించుకోలేదని, ఇంతవరకు చేపట్టని అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టడంలో ఆంతర్యమేటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న, మండల కార్యదర్శి సీహెచ్.రాజు, కాటపల్లి అప్పారావుతదితరులు సంబంధిత అధికారులను విమర్శించారు.


ఎక్స్‌కవేటర్‌తో గోతులు తీస్తున్న దృశ్యం


మొక్కలు నాటేందుకు తీసిన గొయ్యిలు

వరిలో తెగుళ్లపై అప్రమత్తత అవసరం


రైతులకు సూచనలు చేస్తున్న ఏవో రమేష్

మాడుగుల రూరల్: వరి పంటకు ఆశించే పొడ, అగ్గి తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా వుండాలని మండల వ్యవసాయాధికారి రమేష్ సూచించారు. మంగళవారం మండలంలోని కింతలి వల్లాపురంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పంటపొలాలను పరిశీలించి నాట్లు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల కోసం రైతులకు ఏవో రమేష్ వివరించారు. ప్రధానంగా వరిలో పొడ, అగ్గి తెగుళ్ల సోకుతాయన్నారు. పొడతెగులు నివారణకు రెండు మిల్లీలీటర్ల హెక్సాకోనోజాల్‌ని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్గి తెగులు నివారణకు ఆరు గ్రాముల ట్రైసైక్లోజోల్‌ని పదిలీటర్ల నీటికి కలుపుకుని నారుమడిలో పిచికారి చేయాలని సూచించారు. అలాగే కింతలిలో చంద్రన్న రైతు క్షేత్రం పరిశీలించి తగిన సలహాలు, సూచనలు అందించారు.ఈకార్యక్రమంలో తాళ్లపురెడ్డి సోమన్నదొర, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి


పెంటయ్యపాలెం పాఠశాలలో మట్టి వినాయకులను తయారు చేయడం చూపిస్తున్న హెచ్ఎం రవి

మాడుగుల రూరల్: మట్టితో తయారు చేసిన వినాయకుల వల్ల పర్యావరణానికి ఎటువంటి హాని వాటిల్లదని పెంటయ్యపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం గొట్టేటి రవి అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు మట్టి గణపతులను తయారు చేయడం చూపించారు. ఈ ఈసందర్భంగా హెచ్ఎం రవి విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలు చల్లి తయారు చేసిన వినాయకుడి విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. వీటితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను చెరువుల్లోను, ఏటి ప్రవాహాల్లోను కలపడం వల్ల నీరు, మట్టి కాలుష్యమవుతాయన్నారు. మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పలు కాలుష్యాలను కూడా అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మూర్తి, లక్ష్మి, పార్వతి, విధ్యార్థులు పాల్గొన్నారు.

మూతపడిన బ్యాంకులు .. ఇబ్బందుల్లో ఖాతాదారులు

చీడికాడ: మండలంలో ఉన్న పలు వాణిజ్య బ్యాంకులు మంగళవారం మూతపడి ఉండడంతో వివిధ గ్రామాలకు చెందిన ఖాతాదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆయా గ్రామాల ఖాతాదారులు బ్యాంకులకు వచ్చి మూతపడి ఉండడంతో స్వగ్రామాలకు తిరిగి నిరాశగా వెళ్లిపోయారు. ఈ సందర్భంగా చీడికాడ కెనరాబ్యాంకు మేనేజర్ పిల్లా రవికుమార్‌ని ఫోన్‌లో సంప్రదించగా బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి సమ్మె చేసినట్టు ఆయన తెలిపారు.

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరిమేక్స్	జయ జానకి నాయక
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	ప్రతీక్షణం

ఏడో వేతన సంఘం నివేదిక విడుదల చేయాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల డిమాండ్ ● నల్లబ్యాడ్జీలతో నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

చోడవరం టౌన్: ఏడో వేతన సంఘం నివేదికను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. గవర్నమెంట్ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. విఘ్నేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలపై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఆనంద లహరి'కి రెండు పాఠశాలల ఎంపిక

రోలుగుంట : ఆనంద లహరి కార్యక్రమానికి మండలంలోని వడ్డిప, అంట్లపాలెం పాఠశాలలను ఎంపిక చేశామని మండల విద్యాశాఖాధికారి ఎం.కిరణ్మయి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో ఆధునిక బోధన జరిగేలా కొత్త విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆడుతూ పాడుతూ చదువుకునే వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఆనంద లహరి కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఇది త్వరలో ప్రారంభమవుతుందన్నారు. కాగా విందాం-నేర్చుకుందాం కార్యక్రమం మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ నెల 21 నుంచే ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ ఉదయం ఒక అరగంట సేపు రేడియో తరగతులు ఉంటాయన్నారు. సోమవారం నుంచి గురువారం వరకు రోజుకు ఒక అంశానికి సంబంధించిన పాఠం బోధిస్తారన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి పాఠశాలకూ గత ఏడాదే రేడియోలను అందజేశామన్నారు. మండలంలోని 7 మోడల్ పాఠశాలలకు, 8 ఉన్నత పాఠశాలలకు, 1 కేజీబీవీకి బయోమెట్రిక్ విధానం అమలు చేశామన్నారు. త్వరలోనే మిగతా పాఠశాలల్లో కూడా వీటిని ఏర్పాటు చేస్తారన్నారు.

నిర్దేశిత గ్రామాల్లోనే

మీసేవ కేంద్రాలను నిర్వహించాలి

తహసీల్దార్ అప్పలనాయుడు

రోలుగుంట : గ్రామాల్లో ప్రజలకు సులభంగా పౌర సేవలను అందించడానికి ప్రభుత్వం ప్రతి గ్రామానికి మీసేవాలను ఏర్పాటు చేసిందని అక్కడే ఆ కేంద్రాల ద్వారా ప్రజలకు పౌరసేవలను అందివ్వాలని తహసీల్దార్ పెంటకోట అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని కొంతలం గ్రామానికి చెందిన మీసేవ కేంద్రాన్ని మార్చడానికి ఎటువంటి అనుమతులూ లేకపోయినా రోలుగుంటలో విజ్ఞాన్ స్కూల్‌కు ఎదురుగా నడుపుతూ కొంతమంది దళారులను ప్రోత్సహిస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో సోమవారం తనిఖీలు నిర్వహించి తిరిగి కొంతలంలో ఏర్పాటు చేయించామన్నారు. ఏ గ్రామంలో కేంద్రం ఏర్పాటుకు అనుమతి ఉందో ఆ గ్రామంలోనే కేంద్రాన్ని నిర్వహించాలని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వీఎస్ఎస్ ప్లాంటేషన్‌లో అవినీతిపై దర్యాప్తు జరపాలి

చోడవరం టౌన్: దేవరాపల్లి ఫారెస్టు సెక్షన్‌లో మొక్కల పెంపకం, వీఎస్ఎస్ ప్లాంటేషన్‌లో జరిగిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతూ చోడవరం ఫారెస్టు రేంజర్ కార్యాలయం అధికారులకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు డి.వెంకన్న మంగళవారం వినతిపత్రం అందజేశారు. నాగిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

నర్సాపురం, ముద్దుర్తిలో పొలం పిలుస్తోంది

చోడవరం రూరల్: మండలంలోని నర్సాపురం, ముద్దుర్తి గ్రామాలలో వ్యవసాయశాఖ ఎంపీఈవోలు, ఉద్యానవనశాఖ ఎంపీఈవోల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పొలాల్లో నారుమడులు పరిశీలించి వరినాట్లు వేసే రైతులకు సలహాలు, సూచనలను అందించారు. వరినారు చిగుళ్లను తుంచి నాటాలన్నారు. ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల మేర కాలిబాటలు వేదయం వల్ల గాలి, వెలుతురు బాగా తగులుతాయన్నారు. వ్యవసాయ బహుళార్థ సాధక విస్తరణ అధికారి టి.సంతోష్‌కుమార్, ఉద్యానవన ఎంపీఈవోలు గంగా భవానీ, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుపై అవగాహన కల్పించాలి

ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు సూచన ● ప్రశాంతంగా చోడవరం మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చలపతిరావు

చోడవరం టౌన్: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారులతోపాటు ప్రజా ప్రతినిధులపై కూడా ఉందని ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. ఎంపీపీ గూనూరు కొండతల్లి అధ్యక్షతన బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి చలపతిరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలు సక్రమంగా వినియోగించుకునేలా చూడాలని, గ్రామాల అభివృద్ధికి సమష్టిగా పని చేయాలని అన్నారు. పార్టీల రహితంగా అభివృద్ధికి కృషి చేయాలే తప్ప మనస్పర్థలతో, ఘర్షణలతో అభివృద్ధి కుంటుపడేలా చేయరాదని హితవు పలికారు. అధికారులు కూడా సమావేశాలకు హాజరైనప్పుడు సభ్యుల ప్రశ్నలకు ఏదో మొక్కుబడిగా సమాధానం చెప్పకుండా సమగ్ర వివరాలతో సన్నద్ధంగా ఉండాలని అన్నారు. మహిళా ప్రజా ప్రతినిధులు ప్రజలు తమకిచ్చిన అవ కాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. అంతకు ముందు వివిధ శాఖల వివిధ పథకాల ప్రగతిపై సభ్యులకు వివరించారు. మండలంలో ఫసల్ బీమా అమలుపై ఎమ్మెల్సీ చలపతిరావు అడిగిన ప్రశ్నకు బ్యాంకు రుణాలు పొందిన వారు కాకుండా వ్యక్తిగతంగా 67 మందికి బీమా చేయించామని ఏవో ఈఆర్‌పి శ్రీనివాస్ బదులిచ్చారు. దీనిపై చలపతిరావు స్పందిస్తూ మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా గ్రామానికి ఇద్దరు చొప్పున ఫసల్ బీమా చేయించుకున్నారంటే రైతుల్లో చాలా మందికి దీనిపై సరియైన అవగాహన కల్పించలేక పోయారని, మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పశువైద్యశాఖ అధికారి ఓనమాల శ్రీనివాస్, ఎంఈవో పి.అచ్యుతరావు ఎంపీడీవో జీవీ చిట్టిరాజు, ఈవోపీఆర్‌డీ ఆంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎన్.రేఖా, ఉద్యానవన అధికారి నాగమణి, జడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి మత్స్యరాజు, తహసీల్దార్ కేవీఎస్ రవి, వైస్ ఎంపీపీ భూతనాథు నానికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మజ్జి గౌరీశంకర్ పాల్గొన్నారు.

మూతపడిన బ్యాంకులు



చోడవరంలో మూతపడిన ఎస్‌బీఐ

చోడవరం టౌన్: బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, ఖాతాదారులపై విధిస్తున్న బ్యాంకింగ్ చార్జీలను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా బ్యాంకు యూనియన్లు ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని పలు బ్యాంకుల అధికారులు సమ్మె చేయడంతో మంగళవారం పలు బ్యాంకులు మూతపడ్డాయి. పట్టణంలోని ఎస్‌బీఐతో పాటు ఆంధ్రాబ్యాంకు తదితర బ్యాంకులన్నీ మూసివేసి ఉద్యోగులు తమ నిరసను తెలిపారు. అలాగే రావికమతం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, కొత్తకోట స్టేట్ బ్యాంకు మూతపడ్డాయి.

ఈ-పాస్ పుస్తకాల పంపిణీ

బుచ్చెయ్యపేట : నెలల కాలం రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగే బాధ లేకుండా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న పావుగంటకే పాసు పుస్తకం మంజూరు కావడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మీ సేవలో మంగళవారం నుంచి పావు గంటకే ఈ పాసు పుస్తకం మంజూరు ప్రక్రియ ప్రారంభించారు. లోపూడికి చెందిన రైతు నానాజీ ఈ-పాసుపుస్తకం అందుకున్నారు.

చోడవరం, రావికమతంలలో వర్షం

చోడవరం టౌన్/రావికమతం: చోడవరం, రావికమతం మండలాల్లో మంగళవారం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండవేడిమితో అల్లాడిన ప్రజలు మధ్యాహ్నం కురిసిన వర్షంతో సేదతీరారు.

వయ్యారిభామ మొక్కలను నిర్మూలించాలి

కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త ఉమామహేశ్వరరావు



వయ్యారిభామపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉమామహేశ్వరరావు

రావికమతం: ప్రజల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే వయ్యారిభామ కలుపు మొక్కలను నిర్మూలించాలని కృషి విజ్ఞాన కేంద్రం (కొండెంపూడి) సమన్వయకర్త డాక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో వయ్యారిభామ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ మొక్క పుప్పొడి రేణువుల ద్వారా ఆరోగ్యానికి హాని చేస్తాయన్నారు. శ్వాసకోశ వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. ఇక పైర్లలో ఒక విషపూరితమైన రసాయనాలను ఈ కలుపుమొక్క వేర్ల ద్వారా విడుదల చేస్తుందని అన్నారు. దీని వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ దృష్ట్యా ఈ మొక్కలను ఎక్కడ ఉన్నా నిర్మూలించాలని ఆయన సూచించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.సత్తిబాబు పాల్గొన్నారు

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్నదృశ్యం

రావికమతం: ప్రభుత్వ ఉద్యోగికి చేసిన సేవలే గుర్తింపుని స్తాయని అర్జాపురం జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ మచ్చా శ్రీనివాసరావు అన్నారు. ఈ స్కూల్‌లో పనిచేస్తూ భాస్కరరావు, వెంకటరావు, ప్రమీలాదేవి, రాజు, రాజులమ్మ, అప్పారావు, దేవి తదితరులు ఇతర మండలాలకు బదిలీ అయ్యారు. వీరిని మంగళవారం పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను పలువురు ప్రశంసించారు. హెచ్ఎం జగన్నాధేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

శ్రీకన్య - ఫిదా
కన్య - దర్శకుడు
కన్యమినీ - వశం
సాయిశ్రీకన్య - ఇదేమి! దెయ్యం
రాజుమూవీమ్యాక్స్ - నక్షత్రం
బంగార్రాజు - గౌతమ్‌నందా

బీఎస్ఎన్ఎల్ సేవలపై పెదవివిరుపు

జీఎంకు పలువురు ఫిర్యాదు... ఆధార్ అనుసంధానం కోసం అవస్థలు.. బ్రాడ్‌బాండ్, నెట్ కనెక్టివిటీ అంతరాయాలపై ఫిర్యాదులు

నర్సీపట్నం: నర్సీపట్నంలో బీఎస్ఎన్ఎల్ బ్రాడ్ బాండ్, నెట్ కనెక్టివిటీ సేవల అంతరాయాలపై విని యోగదారులు పెదవివిరుస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ సేవలు అధ్వానంగా ఉన్నాయంటూ మంగళవారం నాడిక్కడకు వచ్చిన టెలికామ్ ప్రిన్సిపాల్ జనరల్ మేనే జర్ నళినీవర్మకు ఫిర్యాదు చేశారు. నర్సీపట్నంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం రోడ్డులోని పాత టెలీఫోన్ ఎక్స్ఛేంజ్‌ను తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని శాశ్వత భవనంలోకి మార్చడంలో జరుగుతున్న జాప్యంపై వాస్తవాలను తెలుసుకునేందుకు టెలికామ్ ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ మంగళవారం నాడిక్కడకు వచ్చారు. ఆమె వెంట పలువురు డీజీఎంలు, ఏజీఎంలు, ఇతర విభాగాల అధికారులు కూడా హాజరయ్యారు. ఈనెలాఖరులోగా పాత ఎక్స్ఛేంజ్‌ను కొత్త భవనంలోకి మార్చాలని టెలికామ్ ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ నళి నీవర్మ ఆదేశించారు. అనంతరం వినియోగదారుల సేవా కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసారు. పాత కంప్యూట


ఆధార్ అనుసంధానం కోసం ఎదురుచూపులు

ర్‌లు, అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ సమకూర్చకపోవడంపై సిబ్బంది ఫిర్యాదు చేశారు. తక్షణం వాటిని మార్చి కొత్త కంప్యూటర్‌లు అమర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సీపట్నంలో బ్రాడ్‌బ్యాండ్, నెట్ కనెక్ట్ విటీ సక్రమంగా ఉండడం లేదని, పూర్తిస్థాయిలో సిగ్నల్స్ కనిపిస్తున్నా, సెల్ నెట్‌వర్క్ సక్రమంగా పని చేయడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. అందువల్ల తాము ఇతర నెట్‌వర్క్‌లను ఆశ్రయించాల్సి వస్తుందని మరికొందరు పేర్కొన్నారు. సమస్యలు పరి ష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇవ్వడంతో వినియోగదారులు శాంతించారు. బీఎస్ఎ న్ఎల్ ఖాతాదారులందరూ విధిగా ఆధార్ వివరాలను అనుసంధానం చేసుకోవడానికి తగిన రీతిలో ఏర్పాట్లు చేయకపోవటంపై కూడా వినియోగదారులు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా బొటనవేలు పట్టని సైజులో ఫింగర్ ప్రింట్ స్కానింగ్ డివైజ్ ఉండడంతో అనుసంధానం ప్రక్రియ తీవ్ర జాప్యం జరుగుతున్నదని వారు పేర్కొన్నారు. వెంటనే అదనపు పరికరాలు ఏర్పాటు చేయాలని టెలికామ్ ప్రిన్సిపాల్ జనరల్ మేనే జర్ నళినీవర్మ అధికారులను ఆదేశించారు.

పశువైద్య కేంద్రానికి అటెండరే ఇన్‌చార్జి

ఎనిమిది నెలల క్రితం డాక్టర్, సిబ్బంది బదిలీ... ఇన్‌చార్జిగా నాతవరం ఆస్పత్రి అటెండర్ నియామకం..పశువులకు అందని వైద్య సేవలు

నాతవరం:
తమ గ్రామంలో పశువైద్య కేంద్రానికి వైద్యుడు, సిబ్బంది లేరని గునుపూడి పాడిరైతులు వాపోతున్నారు. ఇక్కడ పనిచేసే వెటర్నరీ డాక్టర్, అసిస్టెంట్, అటెండర్‌లు ఎనిమిది నెలల క్రితం వేరొక చోటకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో నాతవరం పశువైద్య కేంద్రంలో పనిచేసే అటెండర్ ఇన్‌చార్జిగా వేశారు. అటెండర్ పశువైద్య కేంద్రం తలుపులు తెరిచి ఉంచుతున్నారు తప్ప పశువులకు వైద్యసేవలు



అందించడం లేదని పాడిరైతులు తెలిపారు. గును పూడి పశువైద్య కేంద్రానికి డాక్టర్‌ను నియమించాలని మండల ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని వారంటున్నారు. మంత్రి అయ్యన్నపాత్రుడు నియోజకవర్గంలోనే పరిస్థితి ఇలా ఉందని వారంటున్నారు. జిల్లా పశువైద్యశాఖాధికారులు స్పందించి గునుపూడి పశువైద్య కేంద్రంలో వైద్యాధికా రిని, సిబ్బందిని నియమించాలని పాడి రైతులు కోరుతు న్నారు.

కళాశాల విద్యార్థుల వివరాలు జ్ఞానభూమి పోర్టల్‌లో నమోదు చేయాలి

నర్సీపట్నం రూరల్: డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశా లలకు చెందిన విద్యార్థుల వివరాలు జ్ఞానభూమి పోర్టల్‌లో నమోదు అయ్యేలా చర్యలు తీసు కుంటున్నామని ఏఎస్‌డ బ్ల్యూవో టి. సత్యనారా యణ అన్నారు. మంగళ వారం తన కార్యాల యంలో వివిధ మండలా లకు చెందిన వసతి


వార్డెన్‌లకు వసతిగృహ సామగ్రి అందజేస్తున్న దృశ్యం

గృహాలు హెచ్‌డబ్ల్యూవోలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో పాల్గొన్న ఏఎస్‌డబ్ల్యూవో సత్యనారాయణ మాట్లాడుతూ నర్సీపట్నంలో 44, రోలుగుంట 1, గొలుగొండలో 4, నాతవరలో 15 చొప్పున ప్రభుత్వ ప్రైవేటు కళా శాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జ్ఞానభూమి పోర్టల్‌లో కళాశాలలో చదువుతున్న విద్యార్థుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటివరకూ రెన్యూవల్స్ 89శాతం, కొత్తగా 66శాతం వ రకూ జ్ఞానభూమి పోర్టల్‌లో నమోదు జరిగిందన్నారు. మిగిలినవి ఈనెల 23లోగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా 11 వసతి గృహాలకు చెందిన విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం సరఫరా చేసిన పెన్సిళ్లు, ఫ్యాన్‌లు, రబ్బర్‌లు, డ్రాయింగ్ మెటీరియల్, తదితర సామగ్రిని ఆయా వసతిగృ హాల వార్డెన్‌లకు అందజేశారు. ఈకార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన వార్డెన్‌లు పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కొనేందుకు యువత సిద్ధం కావాలి

అగ్నిమాపక అధికారి ఎన్.శంకర్‌రాజు


విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

నర్సీపట్నం టౌన్: విపత్తులు సంభవించినపుడు వాటిని ఎదుర్కొనేం దుకు యువత ఎల్లపుడూ సిద్ధంగా ఉండాలని, అందుకు తాము ఎల్లపుడూ సహకరిస్తామని స్థానిక అగ్నిమాపకశాఖా ధికారి ఎన్.శంకర్‌రాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో విపత్తులపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తాము ఏవిధంగా ప్రమాదాలను నివారిస్తామో వాటర్‌పై పులు ద్వారా వివరించారు. అలాగే గ్యాస్ ప్రమాదాలు సంభవించినపుడు, నీటిలో వ్యక్తి పడిపోయినపుడు ఎలాంటి జాగ్ర త్తలు పాటించి రక్షించాలనే విషయాలపై వివరించారు. ఈసందర్భంగా జిల్లా యువజన సంక్షేమాధికారిణి అట్టాడ సిరి సమక్షంలో పలు విన్యాసాలను నేరుగా చేసి విద్యార్థినీ, విద్యార్థులకు చూపిం చారు. ఈ కార్యక్రమంలో సెట్విస్ అధికా రులు మూర్తి, బి.నూకరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.వెంకటరావు, అగ్నిమా పక సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు పహారాలో ఆర్టీసీ కాంప్లెక్స్


ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మఫ్టీలో పహారా కాస్తున్న రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, పట్టణ సీఐ సింహాద్రినాయుడు

నర్సీపట్నం రూరల్:
స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అసాంఘిక కార్యకలాపాలు, ఈవ్‌టీజింగ్ నివారణకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నది. ఈనెల 14న ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో పట్టపగలు అందరూ చూస్తుండగానే జరిగిన యువకుడి హత్య ఉదంతంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. దీంతో కాంప్లెక్స్‌లో ఎటువంటి అల్లర్లు, ఘర్షణలు చోటు చేసుకోకుండా పక్కాగా పోలీసు పహారా నిర్వహిస్తున్నారు. ఇందుకోసం పట్టణ సీఐ, రూరల్ సీఐలు ఎస్.సింహాద్రినాయుడు, ఎల్.రేవతమ్మ మంగళవారం మఫ్టీలో పహారా కాస్తున్నారు. వీరితోపాటు పట్టణ ఎస్ఐలు, సిబ్బంది మఫ్టీలో తిరుగుతూ ద్విచక్ర వాహనాలపై వెళుతున్న యువకులను, బండ్లు స్టాండు వేసి స్టైల్‌గా కూర్చొన్న విద్యార్థులను పిలిచి ఆరా తీసి కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే హెయిర్‌స్టైల్స్ మార్చని యువకులను పిలిచి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రైవిం గ్ లైసెన్స్‌లు లేకుండా, ఇష్టారాజ్యంగా పార్కింగ్ స్థలంలో వాహనాలు నిలపకుండా ఉండేవారిని పిలిచి హెచ్చరించా రు. అనంతరం ఆర్టీసీ అధికారులు బస్సులలో వెళ్లే విద్యార్థు లను ఫ్లాట్‌ఫారంపై వేలాడకుండా లోనికి వెళ్లి కూర్చొని వెళ్లేలా అవగాహన కల్పించారు.

లబ్ధిదారులను త్వరగా గుర్తించాలి

గొలుగొండ:
గ్రామాల్లో సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులను త్వరితగతిన గుర్తించాలని జడ్పీటీసీ సభ్యులు చిటికెల తారక వేణుగోపాల్, ఎంపీపీ సుర్ల లక్ష్మీనా రాయణ అన్నారు. మంగళవారం వారు ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. మండలంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో రూ.వంద కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామాల్లో వీధిరోడ్లను 80 శాతం సిమెంట్ రోడ్లుగా మార్పు చేశామన్నారు. రెండే ళ్లలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి అయ్యన్నపాత్రుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. మండలంలో నాయకులు మధ్య విభేదాలు లేవన్నారు. గ్రామాల్లో జనాభా ఆధారంగా పథకాలను అందజేస్తున్నామన్నారు. జి.కొత్తూరు రెవెన్యూలో ప్రభుత్వ భూమి ఎ.1-90సెంట్లు భూమిని తమకు చెందిన కుటుంబం గత 60 ఏళ్లుగా సాగు చేసుకోవడం వాస్తవమేనన్నారు. ఈ సమావేశంలోచిటికెల సాంబమూర్తి, సుర్ల బాబ్జి, బెల్లపు కొండలరావు, తుమ్మగుంట అప్పలనాయుడు పాల్గొన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణ తగదు

నర్సీపట్నం టౌన్:
ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయడం, విలీనం చేయడం తగదని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద బ్యాంకు ఉద్యోగు లంతా విధులను బహిష్కరించి మంగళవారం ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు పలికారు. యునైటెడ్ ఫోరం సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో ఎస్‌బీఐ, కెనరా బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగులంతా కలసి సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో బ్యాంకుల విలీనానికి బిల్లు పాస్ చేయడా నికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, దీనివలన విని యోగదారులకు ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు.

ఆంధ్రజ్యోతి
4
పాయకరావుపేట
విశాఖపట్నం | బుధవారం, 23 ఆగస్టు 2017
పాయకరావుపేట | నక్కపల్లి | కోటవురట్ల | ఎస్.రాయవరం

సినిమా గైడ్

గౌతమ్ : లై
సూర్యమహల్ : జయ జానకి నాయక
సాయిమహల్ : నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

దళితులపై పాలకుల వివక్ష

డీపీహెచ్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్



మాట్లాడుతున్న జె.వి.ప్రభాకర్

నక్కపల్లి : రాష్ట్రంలో ఇటీవల దళితులపై దాడులు ఎక్కువయ్యాయని, పాలకులు దళితులపై వివక్ష కనబ రుస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి (డీపీహె చ్‌ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నక్కపల్లిలో డీపీహెచ్‌ఎస్ మం డల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో దళితులకు ఆలయ ప్రవేశాన్ని నిషేధించడం దుర్మార్గపు చర్య అన్నారు. తక్ష ణం వీటిని అరికట్టి దళితులపై దాడులకు పాల్పడుతు న్న వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కాగిత గ్రామంలో దళితుల శ్మశాన వాటిక ఆక్రమణలకు గురైందని, ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు కూడా నిర్ధారించారని చెప్పారు. కాని ఆక్రమణదారులను ఎందుకు తొలగించలేదని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో డీపీహెచ్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు వి.శివప్రకాష్, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యు రాలు సుబ్బలక్ష్మి, మండలశాఖ అధ్యక్షుడు ఎ.పాండు త దితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'చిరు' పుట్టినరోజు

పాయకరావుపేట/నక్కపల్లి : మాజీ కేంద్ర మంత్రి, మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకను పాయకరా వుపేటలో ఆయన అభిమానులు మంగళవారం ఘ నంగా నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గూటూరి శ్రీనివాసరావు 'చిరు' బర్త్ డే కేకును కట్ చేశారు. అనంతరం రోగులకు పాలు, రొట్టె, పళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజరపు సూరిబాబు, ఐ.ఎన్.మూర్తి, పల్లి దుర్గారావు, గట్టెం పెద్దన్న, వార్డు సభ్యులు అల్లు అప్పారావు, బి.ఎస్.నారాయణ, పెంకె శ్రీను, సీహెచ్.పేర్రాజు, ముక్కుడుపల్లి నాగరాజు, ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు. నక్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలను అభిమానులు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో అభిమానులు మీగడ సత్తిబాబు, రాజు, ప్రసాద్, శ్రీను, స్టాలిన్, నాని, భూషణం, సత్తి, రాము పాల్గొన్నారు. ఉపమాక మెరకవీధిలో చిరంజీవి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి.

చెరువు పనుల పరిశీలన

కోటవురట్ల: కోటవురట్ల, లింగాపురం పెద్ద చెరువు అభివృద్ధి పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. మంగళవారం మండ లంలో కోటవురట్ల ఎర్రవాని చెరువులో రూ.11లక్షలతో నిర్మించిన పోర్లుకట్టు నిర్మాణ పనులు, చెరువులకు ఒక మదుమును నిర్మించారు. లింగాపురం పెద్ద చెరువులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన క్లీనింగ్ వాల్, మూడు మదుములకు తలుపులను రూ.1.93 లక్షలతో నిర్మించారు. ఈ పనులతోపాటు జల్లూరు ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రహదారులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతను పరిశీలించేందుకు సీనియర్ కంట్రోల్ అధికా రి, వేణుగోపాలరావు, జూనియర్ కంట్రోల్ అధికారి రాము, ఇరిగేషన్ ఏఈ రామారావు, ఎస్ఆర్‌పీలు యోషేబు, గోవింద, ఏపీవో నాగరాజు తదితరులు పాల్గొ న్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీప్రియకు బదిలీ

కోటవురట్ల: కోటవురట్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీప్రి యకి బదిలీ చేస్తూ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 20 రోజుల క్రితమే ఎస్.రాయవరం మండలం నుంచి బదిలీపై వచ్చిన ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు డివిజన్ ప్రాజెక్టు శాఖ ఏఈగా బదిలీ చేశారు. ఆమె స్థానంలో ఎవరినీ ఇంకా నియమించలేదు.

సామాజిక తనిఖీ అవగాహన ర్యాలీ

కోటవురట్ల: మండలంలో బి.కె.పల్లి గ్రామంలో ఉ పాధి హామీ పథకం తనిఖీ బృందం సామాజిక తనిఖీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం సర్పంచ్ పెట్ల సత్యవతి ఆధ్వర్యంలో 'మన లెక్కలు... మనం సరిచేసుకుందాం' అనే నినాదంతో విద్యార్థులు ప్రజాప్రతినిధులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెట్ల వెంకటరమణ,(బా బులు), సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ పెట్ల రాంబాబు, జన్మ భూమి కమిటీ సభ్యుడు పి.రమణబాబు, ఎస్ఆర్‌పీలు యోషేబు, డిఆర్‌పీ శ్రీనివాసరావు, విఆర్‌పీ వనజ, తది తరులు పాల్గొన్నారు.

సుందరపు సేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ఎస్.రాయవరం : ప్రజా సేవ చేయాలన్నదే తన ధ్యేయమని, అందుకే రాజకీయరంగంలోకి అడుగుపెట్టా నని ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ నేత సుందరపు విజయ్‌కుమార్ చెప్పారు. ఎస్.రాయవరం, సర్వసిద్ధి గ్రామంలో సుందరపు సేన ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. రోగులకు పాలు, రొట్టె లు, పండ్లు పంపిణీ చేశారు. పదేళ్ల నుంచి సేవా కార్యక్ర మాలను కొనసాగిస్తున్నామని, అభిమానుల ప్రోత్సాహం మేరకు సుందరపు యువసేన ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్.రాయవరం మండలశాఖ మాజీ అధ్యక్షుడు తన్నీరు ఎరకయ్య, ఎస్.రాయవరం మాజీ సర్పంచ్ కందుల వెంకటేశ్వర రావు, టీడీపీ నాయకులు అమలకంటి పాపారావు, త్రిమూర్తులు, గుండుబోలు వెంకటరావు, మడగల బుజ్జి, పోతు అర్జునరావు, సుందరపు సేన ప్రతినిధులు పోతు వరహాలరావు, జీఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమ్మెతో మూతపడిన బ్యాంకులు

నక్కపల్లి : బ్యాంకు సిబ్బంది ఒక రోజు సమ్మె చేపట్ట డంతో మంగళవారం మండలంలోని అన్ని బ్యాంకులు మూతపడ్డాయి. బ్యాంకింగ్ వ్యవస్థ ప్రైవేటీకరణ, బ్యాంకుల విలీనం తదితర వాటిని వ్యతిరేకిస్తూ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు బ్యాంకు సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. నక్కపల్లిలోని ఎస్‌బీఐ, ఐఓబీ, ఉపమాక ఎస్‌బీఐ, చిన్నదొడ్డిగల్లు ఆంధ్రాబ్యాంకు మూ త పడ్డాయి. తమ యూనియన్ పిలుపు మేరకు సమ్మె చేశామని ఉపమాక ఎస్‌బీఐ మేనేజర్ బాలాజీ స్థానిక విలేఖర్లకు చెప్పారు.



మూతపడిన నక్కపల్లి ఎస్‌బీఐ బ్రాంచి

ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై ప్రజలకు అవగాహన

పాయకరావుపేట : ప్రజల ఆస్తుల రక్షణకు ప్రభుత్వం నూతనంగా రూపొందించిన లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్(ఎల్‌హె చ్ ఎంఎస్)పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఐ వి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక లింగాలతోట కాలనీలో అవగాహన సదస్సు నిర్వ హించారు. సెల్‌లో దీనికి సం బంధించిన యాప్‌ను ఓపెన్ చేయించి, వివరాలు నమోదు చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యాప్‌లో ప్రజలు తమ వివరాలను రిజిస్టర్ చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. ఇంట్లో వారంతా బయటకు వెళ్లినప్పుడు యాప్ ద్వారా తమకు సమాచారం ఇస్తే గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటి రక్షణ కోసం కెమెరాతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. అందరు సద్వినియోగం చేసుకో వాలని ఎస్ఐ ప్రజలకు సూచిం చారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి.ఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

పెదతీనార్లలో మద్యం దుకాణం ఏర్పాటును అడ్డుకోవాలి

తహసీల్దార్‌కు మత్స్యకారుల వినతి

నక్కపల్లి : మండలంలోని పెదతీనార్ల మత్స్యకార గ్రామంలో లైసెన్స్ మద్యం షాపు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ పెద్దలు, మత్స్యకారులు కోరారు. మంగళవారం తహసీల్దార్ రాణి అమ్మాజీకి వారు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి ఆనుకుని మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల ఉన్నత పాఠశాల, కళాశాలలకు వెళ్లే బాలికలు ఇబ్బంది లు పడాల్సివస్తుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార పెద్దలు మేరుగు నాగేశ్వర రావు, ఎరుపిల్లి మునిలి, కారె దాసు, మైలపల్లి జాన్, చేపల సూరిబాబు, గనగళ్ల జగ్గ, కారె ప్రభాకర్‌రావు, త దితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న మత్స్యకారులు

నేటి నుంచి ఇంటర్వ్యూలు

పాయకరావుపేట : మండలానికి ఈ ఏడాది మంజూరైన ఎస్సీ బీసీ, కాపు సబ్సిడీ రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు తెలిపారు. ఎస్సీ సబ్సిడీ రుణాలకు 361 యూనిట్లు మంజూరవ్వగా బుధవారం ఉదయం పాయకరావుపేటలోని ఎస్‌బీఐ, బృందావనంలో ఉన్న ఎస్‌బీఐ-2 బ్రాంచిల పరిధి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు రేడియో పాఠాలు : ఎఈఓ

పాయకరావుపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రేడియో ద్వారా పాఠాలు విని పించే కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన రేడియో పాఠాల కార్యక్రమాన్ని ఎంఈఓ కె.ఎన్.గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలన్న లక్ష్యంతో రేడియో పాఠాల కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మండలంలో 38 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత పాఠశాలల్లో వచ్చే నవంబరు చివరి వరకు నిర్వహిస్తామ న్నారు.



ఉత్సాహంగా క్రీడా పోటీలు



కబడ్డీ ఆడుతున్న బాలికలు

కోటవురట్ల: మండలంలోని కె.వెంకటాపురం గ్రామంలో మరిడి మాంబ అమ్మవారి జాతర సంద ర్భంగా ఆదివారం ప్రారంభమైన క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతు న్నాయి. ఈ పోటీలు బుధవారం వరకు జరుగుతాయి. ఉత్సవాలు ముగింపు రోజు గురువారం బహు మతి ప్రదానం చేయనున్నట్లు కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ కాళ్ల శ్రీనివా సరావు తెలిపారు. జాతర సంద ర్భంగా జిల్లా స్థాయి షటిల్, బాల్‌బ్యా డ్మింటన్, చెస్ పోటీలు నిర్వహిస్తు న్నారు. ఈ పోటీలకు ఏడు జట్లు చొప్పున హాజరయ్యాయి. అలాగే విద్యార్థినీ విద్యార్థుకు కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు స్థానిక బాలిక ఉన్నత పాఠశాల, కస్తూర్బా విద్యాలయం, పాములవాక, జల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలకు చెందిన సుమారు 20 జట్లు పాల్గొన్నాయి.



సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - లై
తులసీ చిత్రమందిర్ - నేనే రాజు నేనే మంత్రి
పరమేశ్వరి - జయ జానకి నాయక



విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న సుందరపు విజయ్‌కుమార్

మట్టి విగ్రహాలు పంపిణీ

మునగపాక : ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడి పర్యావరణాన్ని రక్షించాలని టీడీపీ నేత సుందరపు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన సుందరపు మిత్ర మండలి ఆధ్వర్యంలో మునగపాకలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మట్టి విగ్రహాల వల్ల ఉపయోగాలపై వివరించాలన్నారు. అలాగే స్పందించే హృదయం ఆధ్వర్యంలో మంగళవరపుపేట, పాటిపల్లి గ్రామాల్లో ఎస్‌ఐ స్వామినాయుడు చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు.

చెత్తశుద్ధి కేంద్రాలతో ఆదాయం

- జిల్లాలో పది శిక్షణ కేంద్రాలు
- సంపద కేంద్రాల జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి

మునగపాక : జిల్లాలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరు మెరుగుపరిచి మంచి ఫలితాల సాధనకు పది శిక్షణ కేంద్రాలను ఎంపిక చేసినట్టు చెత్త నుంచి సంపద కేంద్రాల జిల్లా కో-ఆర్డినేటర్ ఈ. నాగలక్ష్మి తెలిపారు. నాగులాపల్లిలోని చెత్తశుద్ధి కేంద్రం వద్ద రెండు రోజుల పాటు జరిగే శిక్షణను మంగళవారం ఆమె ప్రారంభించారు. శిక్షణకు బుచ్చియ్యపేట, అనకాపల్లి మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదట విడతగా జిల్లాలో నాగులాపల్లితో పాటు గొలుగొండ, చీడికాడ సంపద కేంద్రాలను శిక్షణకు ఎంపిక చేశామని చెప్పారు. రెండో విడతలో పెందుర్తి, అచ్యుతాపురం,ఎస్.రాయవరం, నక్కపల్లి, నాతవరం, పద్మనాభం, బుచ్చియ్యపేటలను ఎంపిక చేశామన్నారు.ఈ పది కేంద్రాల్లో శిక్షణా కేంద్రాల పనితీరు గమనించి ఉత్తమంగా నిలిచిన కేంద్రాన్ని మెయిన్ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మొదట విడతలో మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చి, తదుపరి దశలో గ్రామాల వారీగా సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న తడి, పొడి చెత్త సేకరించి వాటి ద్వారా ఎరువులు తయారు చేసి సంపదగా మార్చుకోవడమే ఈ పథకం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆడారి మంజు, సర్పంచ్ యల్లపు భాస్కరరావు, జోనల్ కో-ఆర్డినేటర్ ఎన్. జయమాధవి పాల్గొన్నారు.


శిక్షణకు వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు

కొత్తమ్మ తల్లి జాతర రేపు

రాంబిల్లి : మండలంలోని పెదకలవలాపల్లిలో గురువారం కొత్తమ్మతల్లి జాతర జరగనుంది. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు ఉదయం నుంచి స్థానికులే కాకుండా సమీప గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించనున్నారు.భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సర్పంచ్ తాతబాబు, ఎంపీటీసీ సభ్యుడు సింహ గిరిప్రసాద్ తెలిపారు.

సిట్ ఫిర్యాదులపై విచారణ

రాంబిల్లి : సిట్‌కి వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్నామని తహసీల్దార్ ఆదిమహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన రాజుకోడూరు పంచాయతీలోని గ్రామాల్లో ఆక్రమణలపై సిట్‌కు వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలం నుంచి సిట్‌కి 22 ఫిర్యాదులు వెళ్లాయని, అందులో 15 ఫిర్యాదులపై విచారణ జరిపి, కలెక్టర్‌కు నివేదిక ఇచ్చామని చెప్పారు.ఏడు ఫిర్యాదులపై ఇంకా విచారణ చేపడుతున్నామన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

మునగపాక : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని సీపీఎం నాయకుడు ఆళ్ల మహేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి మునగపాకలోని సీపీఎం కార్యాలయం వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ .బ్రహ్మాజీ, టెక్కలి జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు వేళలు బోర్డు ఏర్పాటు

మునగపాక: చూచుకొండ నుంచి అనకాపల్లి వరకు ఆర్టీసీ బస్సును వేయడంతో పాటు బస్సు వేళలను తెలిపే బోర్డులను కూడా మంగళవారం ఏర్పాటు చేశారు. చూచుకొండతో పాటుగణపర్తి, జగన్నాథపురం, మెలిపాక, మల్లవరం, యర్రవరం, ఉప్పవరం గ్రామాల ప్రజలు కూడా ఈ బస్సు సౌకర్యం కోసం అధికారులకు మొర పెట్టుకోవడం, ఆర్టీసీ యాజమాన్యం డిమాండ్ చేసిన దాని కంటే అదనంగా వనిత, విద్యార్థులు కార్డులు కొనుగోలు చేసి సంస్థకు ఈ గ్రామాల తరఫున భరోసా ఇచ్చారు. దీంతో నాలుగు ట్రిప్పులు ఈ బస్సు తిరిగే విధంగా ఏర్పాటు కావడంతో ఐదు గ్రామాల ప్రజలు, అటు ఆర్టీసీ అధికారులు కూడాహర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

ఎలమంచిలి : పట్టణంలో బుధవారం ఉదయం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయనున్నట్టు గాయత్రి సేవా సంఘం ప్రతినిధి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. సుమారు ఐదువేల మట్టి విగ్రహాలను పంపిణీకి సిద్ధం చేశామని, మట్టి ప్రతిమలను పూజించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



రైతులకు ఏడీఈ మాలకొండయ్య

యాంత్రీకరణతో అధిక దిగుబడి

ఎలమంచిలి : రైతులు వరి సాగులో విధిగా మెలకువలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని ఎలమంచిలి వ్యవసాయ శాఖ ఏడీఈ మాలకొండయ్య అన్నారు. మంగళవారం ఎలమంచిలి సమీపంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నారుమడిలో నారు తీయడానికి వారం రోజుల ముందు 10 సెంట్లు నారుమడికి యూరియా 2 కిలోలు, ఎంఓపీ 1 కిలో వేయాలని సూచించారు. అలాగే నాట్లు పెట్టే ముందు నారుకట్టల చివరలు తుంచి నాటాలని తెలిపారు. దీని వల్ల 40 రోజుల వరకు పంటకు ఎటువంటి చీడపీడలు ఆశించవన్నారు. అనంతరం కాలి బాటలు, జింక్ సల్ఫేట్ వాడే విధానం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దేముళ్లు, తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

అధ్యాపకుల నిరసన

ఎలమంచిలి : పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. వారంతా మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాలల జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు ఆడారి పూరి జగన్నాథం మాట్లాడుతూ అధ్యాపకులకు ఏడవ వేతన సంఘం యూజీసీ నివేదిక వెంటనే బహిర్గతం చేసి అమలు చేయాలని, ఖాళీలను భర్తీ చేయాలని, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఉపాధ్యక్షుడు ఆడారి పూరి జగన్నాధం, వి.రాజశేఖర్, బుద్ద లక్ష్మి, నిర్మలాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

నాట్లు వేసేటప్పుడు జాగ్రత్తలు అవసరం



మాట్లాడుతున్న ఏఓ గాయత్రి

రాంబిల్లి : రైతులు వరినాట్లు వేసేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని ఏఓ ఆర్. గాయత్రి సూచించారు. మంగళవారం మర్రిపాలెం, మురకాడ గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నాట్లకు సిద్ధమైన రైతులు తొలి దమ్ములో సింగిల్ సూపర్ పాస్ఫేట్ 75 కిలోలు వేసి మూడు రోజుల తరువాత ఆఖరి దమ్ములో 20 కిలోల జింక్ వేయాలన్నారు.అలాగే నాట్లు వేసేటప్పుడు నారు చివర్లు తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చునన్నారు. నాట్లు దూరంగా వేయడం వల్ల పిలకలు బాగా వచ్చి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. అనంతరం ఆమె రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల నాగేశ్వరరావు, అచ్చిబాబు, అప్పన్నదొర, ఏఈఓ ప్రసాద్, ఎంపీఈఓ మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా పరదేశమ్మ పండుగ



రాంబిల్లి : మండలంలోని దిమిలిలో మంగళవారం పరదేశమ్మ అమ్మవారి పండుగ ఘనంగా జరిగింది. అమ్మవారిని స్థానికులే కాకుండా సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించారు.పసుపు, కుంకుమలతో పూజలు జరిపారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఎలమంచిలిలో భారీ వర్షం

ఎలమంచిలి/మునగపాక : పట్టణంలో మంగళవారం సాయంత్రం సుమారు గంటన్నర పాటు భారీ వర్షం పడింది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇటీవల కాలంలో వ్యవసాయ పనులకు ఉపయోగపడేలా వరుణుడు దయ చూపకపోవడంతో పూర్తిస్థాయిలో వ్యవసాయ పనులు పూర్తి కాలేదు. కానీ మంగళవారం కురిసిన వర్షంతో నైనా ఖరీఫ్ పనులు పూర్తవుతాయని రైతులు ఆశిస్తున్నారు. గంటన్నర పాటు కురిసిన వర్షంతో వ్యవసాయ పనులు మరింత ఊపందుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నారు. కాగా వర్షానికి పట్టణంలో రెండుగంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలో చినుకు పడినా సరఫరా నిలిచిపోవడం షరా మామూలుగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మునగపాక లోనూ మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఎట్టకేలకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురియడంతో మండల ప్రజలు ముఖ్యంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇతర ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నా ఈ ప్రాంతంలో వర్షం కురవకపోవడంతో రైతులు, ప్రజలు నిరాశ చెందుతూ వచ్చారు. భారీ వర్షం కురియడంతో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరినాట్లు ముమ్మరం కావడానికి వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు.



పోలీస్ యాప్‌పై అవగాహన

మునగపాక : మునగపాకలోని ఎంఎస్ఆర్ ఐటీఐ, వెంకటేశ్వర డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఎస్ఐ స్వామినాయుడు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని, వ్యక్తిగత నంబరు పొందాలన్నారు. దీనివల్ల చోరీల నియంత్రణకు అడ్డుకట్ట వేయవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మళ్ల జోగారావు, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొడ్డేడ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

150 మంది ద్విచక్ర వాహనచోదకులపై కేసులు

ఎలమంచిలి : పట్టణంలో మంగళవారం ఒక్క రోజే పోలీసు ఉన్నతాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి 150 కేసులు నమోదు చేసి, సుమారు లక్షన్నర రూపాయలు జరిమానా విధించారు. సీఐ విజయ్‌నాథ్ ఆధ్వర్యంలో హెల్మెట్‌లు లేని ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు పట్టణ ఎస్సై నారాయణరావు తెలిపారు. వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని లేకపోతే చర్యలు తప్పవన్నారు.

కశింకోటలో భారీ వర్షం

కశింకోటరూరల్: కశింకోటలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షం వరినాట్లకు ఉపయోగపడుతుందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- గౌతమ్‌నంద
శ్రీసత్య - లై
రాజా - జయ జానకి నాయక
షిర్డీసాయి - ఆనందో బ్రహ్మో
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : నేనే రాజు నేనే మంత్రి
శ్రీసత్యనారాయణ : ప్రతిక్షణం

మట్టి గణపతినే పూజించాలి

అనకాపల్లిటౌన్: వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతిని పూజించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వీధి నాటిక ప్రదర్శన జరిగింది. కళాకారులు పి.శివశంకర్ బృందం మట్టి గణపతే మహాగణపతి అనే అంశంపై ప్రదర్శన నిర్వహించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవని శివశంకర్ వివరించారు. విగ్రహాలకు అద్దిన రంగులు, ఇనుము, పాదరసం, క్రోమియం, సీసం వంటి విషపూరిత రసాయనాలు వాడి వినాయక విగ్రహాలు తయారు చేస్తారని, అటువంటి విగ్రహాలను పూజించి నీటిలో నిమజ్జనం చేయడం వల్ల తాగేనీరు కలుషితమై ప్రజలకు, పశువులకు హాని కలుగుతుందన్నారు. అలాగే నీటిలో ఉండే చేపలు, కప్పలు, తాబేళ్ల వంటి జలచరాలు చనిపోతాయన్నారు. అలాగే ప్రకృతి సమతుల్యత లోపిస్తుందని ప్రయాణికులకు వివరించారు. అటువంటి నీటితో పండిన పంటతో తయారైన ఆహారం తినడం వల్ల



ప్రదర్శనలో వివరిస్తున్న శివశంకర్

మూత్రపిండాల వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. పీవోపి గణపతి విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేయడం వల్ల పదివేల టన్నుల రసాయన వ్యర్థాలు నీటిలో చేరుతున్నాయని నిపుణులు చెబుతున్నారని వివరించారు.



ప్రదర్శన తిలకిస్తున్న ప్రయాణికులు

అందువల్ల పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విఘ్నేశ్వరుని ప్రతిమలతోనే పూజలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై. తిరుపతయ్య, శివరత్నం తదితరులు పాల్గొన్నారు.

శంకరంలో 'పొలం పిలుస్తోంది'

అనకాపల్లి రూరల్: మండంలోని శంకరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి పొలాల్లో వ్యవసాయ సిబ్బంది మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వరినాట్లు వేస్తున్న రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శంకరం గ్రామ సర్పంచ్ కరణం లక్ష్మిశ్యామల, ఎంపీఈవోలు ఎస్ఆర్ సత్యానారాయణ, ఎం.శ్రీనివాస్, శంకరు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

కశింకోటరూరల్: కశింకోట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం యాదగిరి గోవిందపై మునగపాక ధనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, 376,417 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. వివరాలిలావున్నాయి. కశింకోట గ్రామానికి చెందిన మునగపాక ధనమ్మ అనే దళిత కులానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన యాదగిరి గోవింద కొంతకాలంగా ప్రేమించుకున్నారు. గోవింద కారణంగా ధనమ్మ గర్భం దాల్చింది. తనను పెళ్లి చేసుకోమని ధనమ్మ గోవిందను అడుగగా కులం పేరుతో కించపరుస్తున్నాడని పేర్కొంది. ఆమె చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు ఒకేషనల్ డైరీల పంపిణీ

నెహ్రూచౌక్: స్థానిక జీవీఎంసీ బాలుర హైస్కూల్‌లో మంగళవారం ఎనిమిదో తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు ఒకేషనల్ డైరీలను పంపిణీ చేశారు. హెచ్ఎం డీవీఎస్ శర్మ, అధ్యాపకులు జి.ప్రసాద్, ఎస్.అప్పలరాజు, జె.పెంటమ్మ, డి.కామేశ్వరి పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కొత్తూరు: నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని క్వాలిటీ కంట్రోల్ డీఈ నగేష్‌బాబు అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిర్మించిన అంగన్వాడీ కేంద్రంలో నాణ్యతా ప్రమాణాలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు తప్పనిసరిగా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం శాంపిళ్లు, అనకాపల్లి పట్టణంలోని గుండాల వీధి వద్ద నిర్మిస్తున్న రైతు శిక్షణ భవనాన్ని పరిశీలించి శాంపిళ్లు సేకరించారు. వీటిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ డీఈ కుసుమ భాస్కర్, ఏఈ సుంకర అప్పలనాయుడు, క్వాలిటీ కంట్రోల్ జేఈ బాపునాయుడు, గ్రామ నాయకుడు కోరాడ మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నల్లమారమ్మతల్లి జాతర

కొత్తూరు: మండలంలోని వెంకుపాలెం గ్రామంలో నల్లమారమ్మతల్లి అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడారి అనురాధ, ఎంపీటీసీ సభ్యులు రాపేటి రాము, గ్రామ నాయకులు ఆడారి సూరిబాబు, రాపేటి వెంకటరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కేంద్ర బృందం తాళ్లపాలెం పీహెచ్‌సీ సందర్శన



పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం

కశింకోటరూరల్: మండలంలోగల తాళ్లపాలెం పీహెచ్‌సీని మంగళవారం కేంద్ర బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, డాక్టర్ జోసఫ్ పాల్గొన్నారు. సెంట్రల్ టీమ్ తాళ్లపాలెం పీహెచ్‌సీకి నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి సదుపాయాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ టీమ్ వెంట జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ వసుంధర, తాళ్లపాలెం పీహెచ్‌సీ డాక్టర్ యోగితా బాల పాల్గొన్నారు.

జీఐఎస్ సర్వే ప్రారంభం

అనకాపల్లిటౌన్: పట్టణంలో మంగళవారం జియో గ్రాఫికల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ సర్వే ప్రారంభం అయ్యింది. గూగుల్ మ్యాప్‌లో అనకాపల్లి పట్టణం పూర్తి వివరాలు అందుబాటులోకి వచ్చేలా ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ పరిపాలన విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక లక్ష్మీనారాయణనగర్‌లో ఈ సర్వేను ప్రారంభించారు.

ఆర్టీసీ స్థలంపై వాగ్వివాదం

అనకాపల్లిటౌన్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రహరీగోడ విషయమై మంగళవారం యాజమాన్యానికి,పక్క స్థలం యజమాని కాండ్రేగుల నాయుడులకు మధ్య వాగ్వివాదం జరిగింది. రెండు ఎకరాల మూడు సెంట్ల స్థలంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సర్వే నంబరు 46లో ఉన్న ఈ స్థలానికి అధికారులు ప్రహరీగోడ నిర్మించారు. ఈ స్థలానికి ఆనుకొని ఉన్న 2,394 గజాల స్థలాన్ని 2016లో కాండ్రేగుల నాయుడు అనే వ్యక్తి కొనుగోలు చేశారు.ఆర్టీసీ నిర్మించిన ప్రహరీగోడ స్థలం తమదంటూ నాయుడు వర్గీయులు గతంలో వాదనకు దిగడం, పోలీస్‌స్టేషన్ వరకు గొడవ వెళ్లింది. డిజిటల్ సర్వే జరిగే వరకు ఎటువంటి నిర్మాణాలు చేయరాదంటూ డిపో మేనేజర్ ప్రవీణ అంటున్నారు. గతంలో సర్వే నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినా యాజమాన్యం ముందుకు రాలేదని నాయుడు అంటున్నారు. 1972 నుంచి ప్రహరీగోడ వుండగా దానిని రాత్రికి రాత్రి కూల్చడం ఏమిటని యాజమాన్యం ప్రశ్నిస్తోంది. ప్రహరీగోడ కూల్చివేతపై మంగళవారం మధ్యాహ్నం ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. డీఎంతో పాటు ఆర్టీసీ డీఈ నర్సింహారావు, ఏబీ నారాయణరావులు డిజిటల్ సర్వే అయ్యేవరకు పనులు జరుగరాదని స్పష్టం చేశారు. ఈస్థలానికి సంబంధించి వందేళ్ల చరిత్ర తమ వద్ద ఉందని ఆర్టీసీ యాజమాన్యమే అక్రమంగా ప్రహరీగోడ నిర్మించారని నాయుడు అంటున్నారు. డిజిటల్ సర్వే నిర్వహించే వరకు ఎటువంటి పనులు చేపట్టరాదని అధికారులు చెప్పారు. దీంతో తాత్కాలికంగా గొడవ సద్దుమణిగింది.



ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరుగుతున్న దృశ్యం

ఆర్టీసీ కార్మికుల ధర్నా

అనకాపల్లిటౌన్: స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం ఎంప్లాయీస్ యూనియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. యూనియన్ డిపో కార్యదర్శి కె.బిక్కుబాబు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో రాజేశ్వరరావు, డి.ఎన్.మూర్తి, ఎ.ఎస్.పాత్రుడు, డి.అర్జున్, జి.చిరంజీవి, బీ.ఎస్.రావు, వైవీఎస్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎం ప్రవీణకు వినతిపత్రం అందించారు.

ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్

కొత్తూరు: తుమ్మపాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యాశాఖ టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో స్టేట్ రీసోర్స్ పర్సన్లు ఎ.జగదీష్, ఎన్.మోహనరావులు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. తుమ్మపాల హెచ్ఎం శ్రీనివాస్, సీఆర్పీలు రమాదేవి, అప్పలనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

అనకాపల్లిటౌన్: ప్రముఖ సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మంగళవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. గవరపాలెం పరమేశ్వరిపార్కు జంక్షన్‌లో అభిమానులు చిరంజీవి జన్మదిన కేకును కట్ చేసి పంచారు. నిరుపేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు.

గ్రామీణ వైద్యులకు ధ్రువపత్రాలు మంజూరు హర్షనీయం

అనకాపల్లి రూరల్: ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను ప్రభుత్వం గుర్తించి శిక్షణ, ధ్రువపత్రాలు అందజేస్తామనడం హర్షనీయమని గ్రామీణ వైద్యుల సంఘం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా నాయకులకు ఆర్.సూర్యనారాయణ, అనకాపల్లి మండల కో-ఆర్డినేటర్ రమణాజీ, శ్రీకాంత్,రాజు, విశాఖపట్నం గ్రామీణ వైద్యులు, అనకాపల్లి గ్రామీణ వైద్యుల సంఘం హర్షం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు.

పగలే విద్యుత్ కాంతులు

స్థానిక గూడ్స్‌రోడ్డు వద్ద గల మళ్లవీధిలో సోమవారం రాత్రి వేసిన వీధి లైట్లు పగలు ఎనిమిది గంటలు అవుతున్నా వదిలేశారు.

-నెహ్రూచౌక్



ఘనంగా అమావాస్య పూజలు

అనకాపల్లిటౌన్: స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం రాత్రి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పిండివంటలు, మిఠాయిలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, బుద్ద నాగజగదీశ్వరరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు

కశింకోటరూరల్: ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మొక్కుబడిగా ఇస్తున్నారని వైసీపీ నాయకుడు బోణిగణేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలు లబ్ధిదారులకు సక్రమంగా అందడం లేదన్నారు. ఇందులో మండలి కమిటీ సభ్యులు టీడీపీకి అనుకూలంగా వున్న కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే దరఖాస్తులపై సంతకాలు చేసి సిఫార్సు చేస్తున్నారన్నారు. దీనివల్ల నిజమైన నిరుపేద నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందన్నారు. దళిత నాయకులు కారు అప్పారావు, పండ్రాన శేషు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు, యూనిఫారాల పంపిణీ

నెహ్రూచౌక్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అమ్మా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యూనిఫారాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ట్రస్ట్ ఫౌండర్ ఎం.అప్పలరాజు నిర్వహించారు. డీఎస్పీ కేవీ రమణ, ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి పార్వతీశం,జీవీఎంసీ బాలుర హైస్కూల్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎం.నీలావతి, మస్తానప్ప, సబ్బవరపు గణేష్, హెచ్ఎం ఎ. ఓంరాం, అధ్యాపకులు, అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వెలుగు కార్యకలాపాలపై సెర్ప్ సీఈవో అసంతృప్తి

ఏజెన్సీలో ఆకస్మికంగా పర్యటన

పాడేరు: గిరిజన ప్రాంతంలో పేదరిక నిర్మూలనకు వెలుగు విభాగం ద్వారా చేపడుతున్న కార్యకలాపాలపై ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి కృష్ణమోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత కొన్నాళ్లుగా వెలుగు పనితీరుపై విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో సోమవారం ఆయన ఏజెన్సీ ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించారు. మన్యంలో వెలుగు ద్వారా జరుగుతున్న కార్యకాలాపాలపై ఆరా తీసి, పనితీరు బాగులేదని అసంతృప్తి చెందారు. నిధుల వ్యయానికి, ప్రగతికి పొంతన లేదనే కోణంలో వెలుగు అధికారులు, సిబ్బందిపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే హుకుంపేట మండలం నిమ్మలపాడు గ్రామాన్ని సందర్శించి, వెలుగు ద్వారా అమలవున్న కార్యకలాపాలపై గిరిజనులకు అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, స్వయం ఉపాధి పథకాల అమలు తీరు బాగులేదని సెర్ప్ సీఈవో గ్రహించారు. అయితే సీఈవో పర్యటనను వెలుగు అధికారులు అత్యంత గోప్యంగా ఉంచారు. అయినప్పటికీ మంగళవారం ఆయన పర్యటన, వెలుగు పనితీరుపై అసంతృప్తి చెందిన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అయితే గత కొన్నాళ్లుగా వెలుగుకు శాశ్వత ఏపీడీ లేకపోవడంతో వ్యవస్థ గాడి తప్పిందనే వాదన వినిపిస్తున్నది.

పేదలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న చిరంజీవి అభిమానులు

పాడేరు రూరల్: సినీ నటుడు చిరంజీవి జన్మదినం సందర్భంగా పట్టణంలో ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్టేట్ వైడ్ కరస్పాండెంట్ (మెగా ఫ్యాన్స్) యస్.రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి పి.బాలరాజు స్వగృహంలో వేడుకలను నిర్వహించారు. చిరు అభిమానులు చిన్నారి జోష్నప్రియతో కేక్ కట్ చేయించారు. అనంతరం సీహెచ్‌సీలో ఉన్న రోగులకు పాలు, రొట్టెలు, బిస్కెట్‌లు, పండ్లు పంపిణీ చేశారు. పేద మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిరు అభిమానులు ఎస్.రాజు, డి.జగన్, వై.మోహన్, శొంటేన నూకరాజు, డిజిటల్ సంతోష్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కమల్, కేశవ, బాబూరావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బూరా దేముళ్లు, అశోక్, అప్పలనర్సయ్య, సత్తిబాబు, మహిళా నాయకులు టి.కృష్ణవేణి, కృష్ణకుమారి, వర్తక సంఘం అధ్యక్షుడు ఆర్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు గర్భిణులు కేజీహెచ్‌కు తరలింపు

పాడేరు రూరల్: వేర్వేరు సమస్యలతో ఇద్దరు గర్భిణులను మంగళవారం కేజీహెచ్‌కు తరలించారు. వీరిలో ఆరు నెల గర్భివతి కడుపులో శిశువు మృతి చెందగా, మరో గర్భిణి తీవ్ర రక్తహీనతతో బాధ పడుతున్నది. పెదబయలు మండలం మలకరిపుట్టు గ్రామానికి చెందిన సోభాడ భూదేవి(18) సోమవారం సాయంత్రం నుంచి కడుపులో శిశువు కదలకపోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం ఏరియా ఆస్పత్రికి తీసుకు వచ్చారు. ఆమెకు ప్రసూతి వార్డులో రోగ్య పరీక్షలు చేసిన వైద్యులు, కడుపులో శిశువు మృతి చెందినట్టు గుర్తించారు. మెరుగైన వైద్య సేవల కోసం వెంటనే కేజీహెచ్‌కు తరలించారు. అలాగే మండలంలోని కాడెలి గ్రామానికి చెందిన వంపూరి స్నేహ(24) తీవ్ర రక్తహీనతతో బాధ పడుతున్నది. ప్రసవానికి బాధపడటంతో ఆమెకు మెరుగైన వైద్య సేవలు అవసరమని గుర్తించారు. దీంతో స్నేహను విశాఖ కేజీహెచ్‌కు తరలించామని ఏరియా ఆస్పత్రి వైద్యులు తెలిపారు.





సీకరిలో గిరి మహిళలతో మాట్లాడుతున్న పీవో రవి పట్టన్‌శెట్టి.. వెలుగు అధికారులకు సూచనలు ఇస్తున్న పీవో

ఎస్‌హెచ్‌జీలను బలోపేతం చేయండి

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు/పెదబయలు: స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి సూచించారు. పెదబయలు మండలం సీకరి గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అక్కడ వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రావెటీ నీటి పథకం, మదర్ కోళ్ల ఫారంతో పాటు మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలు అవి సుస్థిరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని వెలుగు సిబ్బందికి సూచించారు. అలాగే గ్రావెటీ నీటి పథకాలు నాణ్యతగా నిర్మించాలని ఆదేశించారు. గిరిజనులకు అందించే కోళ్లు సక్రమంగా వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్

కొయ్యూరు: గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీవీ.ప్రసాద్ అన్నారు. మండలంలోని డౌనూరు, మూలపేట, గదభపాలెం పంచాయతీల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గిరిజనులకు ఉచితంగా అందిస్తున్న గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఇందులో భాగంగా డౌనూరు పంచాయతీలోని రొబ్బసింగి, గుమ్మడివానిపాలెం, రెల్లపాలెం, మూలపేట పంచాయతీలోని రామాపురం, పాలమామిడి, గదభపాలెం పంచాయతీలకు తాగునీటి పథకాల నిర్మాణాలకు రూ.18.5 లక్షల చొప్పున మంజూరు చేసిందని తెలిపారు. అలాగే ఉపాధి పథకంలో రెల్లలపాలెం, కొత్తూరు గ్రామాలకు రూ.71 లక్షలతో రహదారి నిర్మాణాలకు నిధులు కేటాయించిందన్నారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల సమస్యలు లేకుండా తగిన చర్యలు చేపడతామని ప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబు, నాయకులు షేక్ బఖీర్‌ఖాన్, శ్రీరాములు గోవింద్, సర్పంచ్‌లు దేముడమ్మ, రాంబాబు, సాయికిరణ్ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.



గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ప్రసాద్

క్రీడల్లో గిరి యువతకు ప్రోత్సాహం: సీఐ

జి.మాడుగుల: క్రీడా రంగంలో గిరిజన యువతకు ప్రోత్సాహం అందిస్తున్నామని సీఐ టి.వెంకట విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన వారపు సంతకు వచ్చిన యువకులను వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, దుర్వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఎటువంటి సలహాలు, సూచనలు కావాలన్నా తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీను, గిరిజనులు పాల్గొన్నారు.



యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేస్తున్న సీఐ, ఎస్ఐ

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ విధిగా వేయించాలి

గూడెంకొత్తవీధి: మీజిల్స్ రుబెల్లా టీకా మందును చిన్నారులందరికీ తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి నీరజ సూచించారు. కొయ్యూరు-గూడెంకొత్తవీధి సరిహద్దు గ్రామాలైన బూసులు, సాగులు, లక్కవరం, చీపురుగొంది పాఠశాలలల్లో మంగళవారం చిన్నారులకు ఎంఆర్ టీకా మందు వేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ఈ టీకా వేయించడం వల్ల చాలా వ్యాధులు దరి చేరవని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ శ్రీనివాస్, హెచ్‌ఈలు జె.రాణి, అనుసూయ, పారా మెడికల్ సిబ్బంది అమ్మాజి, వరలక్ష్మి, మంగ, యోగిత, మాధవి పాల్గొన్నారు.

సీలేరులో సూపర్ బజారు ఏర్పాటుకు కృషి: జీసీసీ డీఎం

సీలేరు: గిరిజన సహకార సంస్థ ఉత్పత్తుల విక్రయాల కోసం సీలేరులో సూపర్ బజారు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని జీసీసీ చింతపల్లి డీఎం పార్వతమ్మ చెప్పారు. మంగళవారం సీలేరులో సూపర్‌బజారు ఏర్పాటుకు అనకూలమైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ, ఏజెన్సీలో గిరిజన ఉత్పత్తులతో తయారయ్యే వస్తువులను సూపర్ బజార్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. చింతపల్లి డివిజన్ పరిదిలోని చింతపల్లి, పెదవలస, జర్రెల, గూడెంకొత్తవీధి, ధారకొండ, సీలేరు ప్రాంతాల్లో సూపర్‌బజార్‌లు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామన్నారు. వీటి ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించాలన్న యోచనతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీలేరు సూపర్‌బజార్ ఏర్పాటు అంశంపై జెన్‌కో అధికారులతో చర్చించామన్నారు. అలాగే సూపర్ బజారు ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని బీఎం అప్పలరాజును ఆదేశించారు. అనంతరం పెట్రోల్ బంకు, జీసీసీ స్టోర్, డీఆర్ డిపోలను పరిశీలించారు.

ట్రైకార్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు రేపు

చింతపల్లి: ట్రైకార్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.భాగ్యారావు తెలిపారు. గ్రామీణ వికాస బ్యాంకు పరిధిలోని అభ్యర్థులకు ఇప్పటికే ఇంటర్వ్యూలను పూర్తి చేశామన్నారు. యూబీఐ పరిధిలో అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్నవరం, బెన్నవరం, లోతుగెడ్డ, కొమ్మంగి, కొత్తపాలెం, లంబసింగి, తాజంగి, తమ్మంగుల, చింతపల్లి ప్రాంతాల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. అలాగే ఈ నెల 28న గొందిపాకలు, యర్రబొమ్మలు, బలపం, కిటుముల, చౌడుపల్లి, కుడుముసారి, పెదబరడ, శనివారం పంచాయతీల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని ఎంపీడీవో తెలిపారు.

ఆంధ్రజ్యోతి
మాడుగుల
5
విశాఖపట్నం। బుధవారం 23 ఆగస్టు 2017
మాడుగుల • దేవరాపల్లి • కె.కోటపాడు • చీడికాడ

ప్రభుత్వ సొమ్ము స్వాహా చేస్తే ఉపేక్షించేది లేదు

డీఎల్‌పీవో శిరీషరాణి హెచ్చరిక

ఇంటి పన్ను స్వాహా చేసిన బిల్ కలెక్టర్‌పై విచారణ

మరికొందరు కూడా ఉన్నట్లు గుర్తింపు



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శిరీషరాణి

మాడుగుల/మాడుగుల రూరల్: ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగానికి పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని డీఎల్‌పీవో ఆర్.శిరీషరాణి హెచ్చరించారు. మంగళవారం మాడుగుల పంచాయతీ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. 2015లో బిల్ కలెక్టర్‌గా పని చేసిన జోగారావు ఇళ్ల యజమానుల నుంచి వసూలు చేసిన ఇంటి పన్నులు రూ.1.72లక్షలు తన సొంతానికి వాడుకున్నట్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె విచారణకు ఆదేశించారు.

ఇంటి పన్ను రూ.1.72లక్షలు వాడుకున్న జోగారావు ఒప్పందం ప్రకారం రూ.24 వేలు చెల్లించి రూ.1.48లక్షలు పంచాయతీకి తిరిగి కట్టాల్సి ఉంది. ఆ సొమ్ము చెల్లించకుండానే చోడవరంలో ఆయనకు పోస్టింగ్ ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆయన ఒక్క రూపాయి కూడా కట్టకపోవడంతో వడ్డీతో పాటు చెల్లించాలని ఇక్కడి కార్యదర్శి ఫిర్యాదు చేశారు.

దీనిపై విచారణకు వచ్చిన డీఎల్‌పీవో క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించి వెంటనే ఆ సొమ్ము కట్టాలని విచారణకు హాజరైన జోగారావును ఆదేశించారు. అదే విధంగా ప్రస్తుత బిల్ కలెక్టర్‌లు కూడా లక్ష రూపాయల వరకూ దుర్వినియోగం చేసినట్టు రికార్డుల తనిఖీల్లో వెల్లడి కావడంతో వారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ఆరా తీశారు. ఇళ్ల జియోట్యాగింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం మోదకొండమ్మను దర్శించుకున్నారు.

అనంతరం ఎం.కోడూరులో పర్యటించారు. గ్రామ సర్పంచ్ మైచర్ల సురేష్ స్థానికంగా ఉండకుండా విశాఖపట్నం నుంచి రాకపోకలు సాగిస్తున్నారని, తాగునీటి సమస్యలను పట్టించుకోవడం లేదని, వీధిలైట్లు వెలగడం లేదని పంచాయతీ వార్డు సభ్యుడు పడాల అప్పలనాయుడు చేసిన ఫిర్యాదు మేరకు ఆమె గ్రామంలో పర్యటించారు.

గ్రామంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలు లేకుండా తగిన శ్రద్ధ వహించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అనంతరం సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన గావించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

ఆమె వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు దంగేటి సూర్యారావు, మైచర్ల సురేష్ పంచాయతీ విస్తరణ అధికారి కొంకి అప్పారావు, కార్యదర్శి సీహెచ్‌ఆర్‌ఎం.సత్యనారాయణ తదితరులున్నారు. అంతకుముందు ఆమె విలేఖరులతో మాట్లాడుతూ, నర్సీపట్నం డివిజన్ పరిధిలో 384 పంచాయతీలు ఉండగా, 102 మంది మాత్రమే కార్యదర్శులున్నారని చెప్పారు. రూ.14కోట్లు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకూ 89 శాతం పన్ను వసూలైందన్నారు.

లైసెన్స్ లేని వాహనాల సీజ్



డ్రైవర్లతో మాట్లాడుతున్న ఆర్టీఐ సత్యనారాయణ

దేవరాపల్లి: అనకాపల్లి నుంచి దేవరాపల్లి రహదారిలో పలు చోట్ల అనకాపల్లి రోడ్డు రవాణాశాఖ ఇన్‌స్పెక్టర్ జి.సత్యనారాయణ వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని ఆరు వాహనాలను సీజ్ చేశారు. దేవరాపల్లి ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనకాపల్లికి చెందిన మూడు, కె.కోటపాడుకు చెందిన ఇద్దరు ఆటోడ్రైవర్లు లైసెన్సులు లేకుండా నడుపుతున్నట్లు వెల్లడి కావడంతో ఆటోలను అక్కడ పోలీస్ స్టేషన్‌లకు అప్పగించారు. ఆనందపురం సమీపంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని సత్యనారాయణ తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనాలు నడిపినపుడు మద్యం సేవించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఆరోగ్యం సరిగ్గా లేనప్పుడు, ఎటువంటి మానసిక ఒత్తిడి ఉన్నా వాహనాలు నడపరాదన్నారు.

మట్టి వినాయక ప్రతిమలతో ర్యాలీ



వినాయక ప్రతిమలతో విద్యార్థులు

దేవరాపల్లి: మట్టి వినాయకుడిని పూజించి కాలుష్యాన్ని నివారించాలని మండలంలోని ముషిడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో మంగళవారం మట్టి వినాయకుని ప్రతిమలతో గ్రామంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగులు పూయని వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, వరలక్ష్మి, నాయుడు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

మండల అధికారులకు ఎంపీడీవో సూచన



స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చీడికాడ: స్వచ్ఛభారత్ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు భాగస్వామ్యం ఎంతో అవసరమని చీడికాడ ఎంపీడీవో ఆర్ఎం.గ్లాడ్స్ అన్నారు. చీడికాడలోని చెత్త నుంచి సంపద తయారీ రాష్ట్ర రిసోర్సు కేంద్రంలో దేవరాపల్లి, చీడికాడ మండలాలకు చెందిన అధికారులతో మంగళవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని అన్నారు.

మండలాల్లో అన్ని గ్రామ పంచాయతీలను చెత్త రహిత కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు మండలంలో అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో చెత్త సేకరణపై ర్యాలీ చేసి ఇంటింటికీ వెళ్లి చెత్త ఏ విధంగా సేకరించాలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ బి.చైతన్య, గ్రామ సర్పంచ్ దాసరి పంపురు, ఉపసర్పంచ్ యర్రా అప్పారావు, ఎంఈవో కె.గంగరాజు, ఏఈలు ఎస్‌వీ రమణమూర్తి, పి.కనకమ్మ, వ్యవసాయ అధికారి శ్యాంప్రసాద్, ఏపీవో మురళీకృష్ణ, పశువైద్యాధికారి కె.భాస్కరరావు, ఏపీఎం అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి జి.సత్యప్రసాద్, వార్డు సభ్యులు దేముడునాయుడు, పరవాడ రామారావు, తదితరులు పాల్గొన్నారు. చీడికాడలో ఉన్న రాష్ట్ర రిసోర్సు కేంద్రంలో చోడవరం, మాడుగుల మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలతోపాటు మండల స్థాయి అధికారులకు బుధవారం శిక్షణ ఉంటుందని చైతన్య తెలిపారు.

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కె.కోటపాడు : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని కోరుతూ వచ్చే నెల 1న జరగనున్న మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు సూరెడ్డి శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ఎంవీ కృష్ణకుమార్, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ పాత్రుడు, మండల అధ్యక్షుడు కన్నూరు అప్పలనాయుడు ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఏవీ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జన్మాష్టమి వేడుకలు

కె.కోటపాడు : మండలంలోని కింతాడ శివారు గొల్లలపాలెంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా అన్న సమారాధన గావించారు. పరిసర గ్రామాలకు చెందిన 5వేల మంది భక్తులు అన్న సంతర్పణలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అంతకు ముందు శ్రీకృష్ణుడికి సర్పంచ్ బండారు అరుణకుమారి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు, ఎంపిటిసి సభ్యుడు ఒమ్మి వెంకటరావు, టీడీపీ నాయకులు బండారు నరసింహనాయుడు, ఒమ్మి అప్పారావ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అధికారుల సూచనల మేరకు సాగు చేపట్టాలి : ఏఓ రాంప్రసాద్



రైతులకు సూచనలిస్తున్న ఏవో రాంప్రసాద్

కె.కోటపాడు : రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి కేవీ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని గుల్లేపల్లి, పైడంపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా దిగుబడులు రెట్టింపు అవుతాయన్నారు. వరిసాగులో మెలకువలు, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం వరి గట్లపై కంది పంటను పెంచడం ద్వారా కలుగు ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. కంది విత్తనాలను పంపిణీ చేశారు.

రాయితీ రుణాల కోసం 405 మంది ఎంపిక

రావికమతం: వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రాయితీ రుణాలు పొందేందుకు మండలంలో 405మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని ఎంపీడీవో జయప్రకాశరావు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 13 యూనిట్లు మంజూరు కాగా 33 దరఖాస్తులు అందాయన్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 170 యూనిట్లు మంజూరు కాగా 450 దరఖాస్తులు అందాయన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 140 యూనిట్లకు గాను 547, కాపు కార్పొరేషన్ ద్వారా 75 యూనిట్లకు 140, మైనార్టీకి రెండు యూనిట్లు మంజూరు కాగా రెండు, రజక సంఘం గ్రూపులకు రెండు యూనిట్లు మంజూరు కాగా 30, మేదర సంఘానికి రెండు యూనిట్లకు గాను 30, నాయీబ్రాహ్మణ సంఘానికి ఒక యూనిట్‌కి 15 దరఖాస్తులందాయన్నారు. వీటిని పరిశీలించి 405 మందిని ఎంపిక చేశామన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల దృశ్య, శ్రవణ శిక్షణ

చోడవరంటౌన్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జాతీయ అభ్యసన ఫలితాలపై విశ్లేషణ అనే అంశంపై రెండు రోజులుగా జరుగుతున్న దృశ్య, శ్రవణ శిక్షణ మంగళవారం ముగిసింది.

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.విశ్వనాథం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గత విద్యాసంవత్సరం జరిగిన అభ్యసన ఫలితాల సర్వే వివరాలను అవగాహన చేసుకుని లోపాలను సవరించుకోవడం ద్వారా ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి ఎంవీ స్వామి, ఆది ఆంధ్ర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంటాకు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

210 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

చోడవరం రూరల్: మండలంలోని అడ్డూరులో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. భీమునిపట్నం సంగివలస సమీపంలోని అనిల్ నీరుకొండ ఆస్పత్రి సౌజన్యంతో కూర్మదాసు మాలిబాబు, దాసరి అప్పలనాయుడు, నాగిరెడ్డి నారాయణమూర్తి, చుక్కా వెంకటరమణ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 210మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 32 మందిని శస్త్రచికిత్సలకు గుర్తించారు. ఆస్పత్రి వైద్యులు మాధురి, గౌతమి, పి.కనకప్రియ, కె.దివ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.వేణు, ఉదయ్ పాల్గొన్నారు.

ఆంగ్ల లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్లం బోధనకు ఒప్పంద పద్ధతిలో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బానోతు సుజాత తెలిపారు.

అభ్యర్థులు తప్పనిసరిగా పీజీలో ఆంగ్ల సబ్జెక్టులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఆసక్తి గలవారు తమ బయోడేటాను ఈ నెల 24లోగా నేరుగా కళాశాలలో అందజేయాలన్నారు. అనుభవం గలవారికి ప్రాధాన్యం ఉంటుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సీపీఎస్ రద్దుపై మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

రోలుగుంట : ప్రస్తుత కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని కోరుతూ వచ్చే నెల 1న విజయవాడలో మిలియన్ మార్చ్ నిర్వహించనున్నామని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు.

ఈ మేరకు సీపీఎస్‌సమన్వయకర్త ఎస్వీ ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఉద్యోగుల రిటైర్మెంట్ గ్రాట్యుటీ, పింఛన్, కమ్యుటేషన్‌ల పేరుతో కొంత డబ్బు అందేదని, కొత్త పింఛన్ విధానం వల్ల అవన్నీ పోయే పరిస్థితి ఉత్పన్న మవుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వచ్చే నెల 1న విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషరత్ అజరయ్య బాలికోన్నత పాఠశాల మైదానం వకూ ర్యాలీ నిర్వహిస్తారన్నారు. ఈ మిలియన్ మార్చ్‌కు మండలంలోని ఉపాధ్యాయులందరూ హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమలో ఎంఈవో కిరణ్మయి, గుడివాడ సతీష్, జి.విజయ్‌కుమార్, నాయుడుబాబు, రాము, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు చాగంటి ప్రవచనాలు

చోడవరం టౌన్: స్థానిక స్వయంభూ గౌరీశ్వరస్వామి సన్నిధిలో బుధవారం డాక్టర్ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే భక్తి-వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు.

పెదమదీనాలో అన్న సమారాధన



బుచ్చెయ్యపేట : కృష్ణాష్టమి ఉత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం పెదమదీనాలో భారీ అన్నసమారాధన గావించారు. మాజీ సర్పంచ్ వియ్యపు అప్పారావు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో 2 వేల మంది భక్తులు భోజనాలు చేశారు. కృష్ణాష్టమి నాడు మండ పంలో పెట్టిన కృష్ణుడుకి తొమ్మిది రోజుల పూజలనంతరం చేపట్టిన అనుపమహోత్సవంలో ఏర్పాటు చేసిన తప్పెటగుళ్లు, చిటికెలు, సాముగరిడీలు, పూసల డాన్సు, బ్యాండు మేళాలు అలరించాయి.

కందిపూడిలో గంటి దిగుబడుల గుర్తింపు


కందిపూడిలో గంటి వెన్నులను కోయిస్తున్న అధికారులు

బుచ్చెయ్యపేట : మండలంలో గంటి దిగుబడులను అనకాపల్లి ఆర్డీవో కార్యాలయానికి చెందిన డీవైఎస్‌వో జయప్రకాష్, ఇన్‌చార్జి ఏఎస్‌వో శ్రీలక్ష్మి, ఏఈవో రూప మంగళవారం కందిపూడిలో సేకరించారు. పంట కోత ప్రయోగంలో భాగంగా 5 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు వైశాల్యంలో గల గంటి పంట వెన్నులను సేకరించారు. వీటిని తూకం వేయగా 7.4 కిలోలు బరువు తూగాయి.

మండలంలోని ఆర్.శివరాంపురం, మల్లాం, ఆర్.భీమవరం, రాజాం, పెదపూడి గ్రామాల్లో సాగు చేస్తున్న 150 ఎకరాల్లో గంటి పంటను పంట కోత ప్రయోగంలో భాగంగా పంటదిగుబడులు లెక్కించనున్నట్టు జయప్రకాష్ తెలిపారు

గంటికొర్లాం ఉపాధ్యాయుడు గైర్హాజరుపై విచారణ

బుచ్చెయ్యపేట : గంటికొర్లాం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రసాద్ విధులకు గైర్హాజరు కావడంపై మంగళవారం ఎస్‌హెచ్‌ఏ సిబ్బంది రాజు, శ్రీను తదితరులు విచారణ చేపట్టారు. అటెండెన్స్‌లో సంతకాలు ఫోర్జరీగా గుర్తించారు. దీనిపై ఉపాధ్యాయుడు ప్రసాద్‌తోపాటు స్థానికుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్నారు.

చినపాచిలలో కూలిన గ్రంథాలయం గోడ


కూలిపోయిన బీం గోడ

రావికమతం: మండలంలో చినపాచిల గ్రంథాలయం గోడ సోమవారం రాత్రి కూలిపోయింది. రాత్రి సమయం కావడంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. గతంలో పెంకుల నిర్మించిన భవనం శిథిలం కావడంతో దాని స్థానంలో మూడేళ్ల కిందట రూ.4 లక్షల వ్యయంతో శ్లాబ్ భవనం నిర్మించారు. శ్లాబ్‌కు రెండు వైపులా స్టోర్‌రూంలు, కొట్టు గదులు కింద అదనంగా శ్లాబ్ లెవల్ వరకు గోడలు నిర్మించి వాటిపై సన్‌సైడ్ బీమ్‌లు వేశారు. అయితే దీనిపై శ్లాబ్ వేసి నిర్మాణం చేసేందుకు నిధులు చాలకపోవడంతో శ్లాబ్ వేసిన భవనానికి రెండు వైపులా నిర్మించిన అదనపు గదులను అసంపూర్తిగా విడిచిపెట్టారు. మూడేళ్ల నుంచి ఎండవానలకు గోడలు పట్టు తప్పాయి. పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నానిపోయిన శ్లాబ్‌పైన గల బీమ్‌గోడ సోమవారం రాత్రి కూలిపోయింది.

ఉద్యోగుల సమ్మెతో మూతపడిన బ్యాంకులు



బుచ్చెయ్యపేట : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా బ్యాంకుల అధికారులు చేపట్టిన ఒక రోజు సమ్మె నేపథ్యంలో మంగళవారం మండలంలోని వాణిజ్య బ్యాంకులు మూతపడ్డాయి. విజయరామరాజుపేట, వడ్డాది, బుచ్చెయ్యపేట, రాజాం, ఆర్.భీమవరం, సీతయ్యపేటలో ఐఓబీ, ఎస్‌బీఐ, కెనరా, ఏపీజీవీబీ తెరుచుకోలేదు.

జి.కోడూరులో పారిశుధ్య పనులు



వీధిలోని కాలువల్లో పూడికను తొలగిస్తున్న దృశ్యం

మాకవరపాలెం: మండలంలోని జి.కోడూరులో పారిశుధ్యం పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామంలో 20 రోజులుగా చెత్తాచెదారం పేరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. దీంతో రెండు రోజుల నుంచి ఎక్స్‌కవేటర్‌లో చెత్త, కాలువల్లోని పూడికను తొలగిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి అనంత్ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో డంపింగ్ యార్డు లేకపోవడంతో గ్రామస్థులు రోడ్లపైనే చెత్తను వేస్తున్నారు.

వ్యవసాయాధికారుల క్షేత్ర సందర్శన



క్షేత్ర సందర్శనలో పాల్గొన్న రైతులు, అధికారులు

నర్సీపట్నం రూరల్: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమలాపురం, వేములపూడి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారులు క్షేత్రసందర్శన నిర్వహించారు. వేములపూడిలోని బోళెం లత్యాపాత్రుడుకు చెందిన క్షేత్రాన్ని వ్యవసాయ సిబ్బంది సందర్శించారు. ఈమేరకు రైతు పొలంలో వరినాట్లు వేసే యంత్రంతో నాట్లు వేయడాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారిణి ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ రైతులు యంత్రంతో వరినాట్లు వేయడం వలన కూలీల బెడద ఉండదన్నారు. విత్తనాలు ఎకరాకు 15 కిలోలు సరిపోతుందన్నారు. ఈ విధానంతో పెట్టుబడి తగ్గడంతోపాటు ఎకరానికి ఒక లీటర్ పెట్రోల్ సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బోళెం రామ్‌ప్రసాద్, గ్రామ పెద్ద బోళెం పెదబాబు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

గొలుగొండ: ఆర్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన వివిధ రకాలైన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ జేఈఈ డిల్లీశ్వరి తెలిపారు. మండలంలో ఆర్‌డీఎఫ్ నిధులు రూ.3కోట్లతో సిమెంట్ రోడ్లు వేశామన్నారు. గత ఏడాదిగా బిల్లులు మంజూరు కాలేదన్నారు. ఈనెల 18వ తేదీన ఆయా కాంట్రాక్టర్లకు బిల్లులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

నేడు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

నర్సీపట్నం టౌన్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అబీద్‌సెంటర్‌లో మట్టి వినాయక ప్రతిమలు, ప్రతకల్పన పుస్తకాలను అందజేయనున్నామని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామారావు తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారంతా వచ్చి వినాయక ప్రతిమలను, వ్రత కల్పన పుస్తకాలు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

చెత్త నుంచి సంపద తయారీపై అధికారులు అవగాహన పెంచుకోవాలి

రిసోర్సుపర్సన్ ఎన్.నరసింహమూర్తి

గొలుగొండ: చెత్త నుంచి సంపద తయారీపై అధికారులు అవగాహన చేసుకోవాలని జిల్లా మానవ వనరుల రిసోర్సుపర్సన్ ఎన్.నరసింహమూర్తి అన్నారు. గొలుగొండ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని నర్సీపట్నం, గొలుగొండ మండలాల అధికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులకు నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణానికి జనాభా ప్రాతిపదికన ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించి తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్ని పంచాయతీల్లో ఈ ఏడాదిలోగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు సుకల రమణమ్మ(నర్సీపట్నం), సుర్ల లక్ష్మీనారాయణ (గొలుగొండ), ఎంపీ డీవో ఎంపీ సువర్ణరాజు, సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ త్రిమూర్తులు పాల్గొన్నారు.



గొలుగొండలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వైన్‌షాపు తొలగించాలని సీఎంకు ఫిర్యాదు

నర్సీపట్నం రూరల్: మండలంలోని చెట్టుపల్లి బీసీ కాలనీలో జనవాసాల మధ్య నెలకొల్పిన మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గ్రామస్థులు అందించిన వివరాలిలా ఉన్నాయి. చెట్టుపల్లి బీసీకాలనీలో జనావాసాల మధ్య ఇటీవల ఒక మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వైన్‌షాపును తెరిచి ఉంచడంతో ప్రజలకు ముఖ్యంగా మహిళలు ఇబ్బంది పడుతున్నారు. మందుబాబులు మత్తులో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని 3,4 వార్డుల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై తాము గతంలో నర్సీపట్నం ఆర్డీవో, ఎక్సైజ్ సీఐ, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు. దీంతో వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశామని గ్రామానికి చెందిన వై.ఈశ్వరరావు, పి.వరలక్ష్మి, పి.రాజులమ్మ, తదితరులు తెలిపారు.

మూతపడిన బ్యాంకులు

మాకవరపాలెం: దేశవ్యాప్తంగా బ్యాంకు సిబ్బంది చేస్తున్న సమ్మెతో మంగళవారం స్థానికంగా ఉన్న స్టేట్‌బ్యాంకు, ఆంధ్రాబ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీ్ బ్యాంకులు మూతపడ్డాయి. మంగళవారం మాకవరపాలెంలో భారీ సంత జరుగుతుంది. ఆరోజు బ్యాంకులు మూతపడడంతో ప్రజలు, వ్యాపారస్థులు ఇబ్బందులు పడ్డారు.

సీనియర్ న్యాయవాది మెట్టా మృతి



నర్సీపట్నం: పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మెట్టా వెంకటరమణమూర్తి (72) మంగళవారం మధ్యాహ్నం మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంటి వద్దనే చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. పట్టణంలోని పలు విద్యాసంస్థల కమిటీల అధ్యక్షుడిగా, బ్రహ్మలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా, బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా, క్రీడా సంఘాలకు నిర్వాహకుడిగా మెట్టా సేవలు అందించారు. ఈయన మృతికి మున్సిపల్ వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు, వైసీపీ నాయకులు ఉమాశంకర్‌గణేష్, డా.రాజశేఖర్, తదితరులు సంతాపం తెలిపారు. మెట్టా వెంకటరమణమూర్తి తనయుడు మెట్టా ప్రభాకర్ ప్రస్తుతం పట్టణంలో లీడింగ్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు.

జోరుగా కల్వర్టు నిర్మాణ పనులు

నర్సీపట్నం టౌన్: పట్టణంలోని పెదబొడ్డేపల్లికి వెళ్లే మార్గంలో ఇటీవల నిర్మాణం చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వరదలు, వర్షాల సమయంలో దగ్గర్లో ఉన్న పెదబొడ్డేపల్లి పెద్ద చెరువు నీరంతా ఇక్కడ రోడ్డుపైనే నిల్వ ఉంటుంది. దీని కింద మదుములో చెత్తాచెదారాలు నిల్వ ఉండి నీటి ప్రవాహానికి ఆటంకం కల్గిస్తోంది. ఇదే సమయంలో ప్రవాహం ఎక్కువై రోడ్డుపైకి వస్తున్నది. చాలాకాలం నుంచి ఇక్కడ ఇదో పెద్ద గుదిబండ సమస్యగా మారింది. దీనిని పరిష్కరించేందుకు ఇటీవల రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడు చర్యలు తీసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు రూ.12.5లక్షలతో కల్వర్టు పనులు చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయితే వర్షపునీరు రోడ్డు మీదకు రాదని దీనివల్ల వాహనాల రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు పరిష్కారమవుతాయని పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పెదబొడ్డేపల్లికి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న కల్వర్టు

వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు స్థలాల ఎంపిక

మాకవరపాలెం: మండలంలో ఐదు పంచాయతీల్లో వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు స్థలాలను ఎంపిక చేసినట్టు ఉపాధి పథకం ఏపీవో ఎరకయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో తామరం, జంగాలపల్లి, గంగవరంల్లో పనులు ప్రారంభించినట్టు చెప్పారు. అలాగే రాచపల్లి, తూటిపాల గ్రామాల్లో పనులు చేయవలసి ఉందన్నారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా తడి చెత్త, పొడి చెత్తను తయారు చేయవచ్చున్నారు.

చలో విజయవాడను విజయవంతం చేయాలి

గొలుగొండ: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు కోరుతూ వచ్చేనెల ఒకటో తేదీన చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంఈవో జీవీఎం నాగేంద్ర అన్నారు. మంగళవారం సీపీఎస్ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా మిలీయన్ మార్చ్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ మండల కన్వీనర్ యు. రవిశంకర్, యూనియన్ నాయకులు ఎం. చిట్టియ్య, శ్రీరామమూర్తి, కన్నంరెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు చట్టభద్రతపై హర్షం



విలేకర్లతో మాట్లాడుతున్న గ్రామీణ వైద్యుల సంఘం నేతలు

కృష్ణాదేవిపేట: గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టభద్రత హక్కును కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నర్సీపట్నం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వామనమూర్తి, బొప్పన లక్ష్మణరావు, విలేకర్లతో మాట్లాడారు. గ్రామీణ వైద్యులు కొన్నేళ్లుగా చట్టభద్రత గుర్తింపు లేకపోయినప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖామంత్రి గ్రామీణ వైద్యులు రుణపడి ఉంటామన్నారు. ఈ స్ఫూర్తితో ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లో పేదలకు వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు జి. రమణబాబు, శ్రీనివాస్, నాగలక్ష్మి, బుజ్జి, బాబీ, సరస్వతి పాల్గొన్నారు.

పోస్టల్ సమ్మెతో నిలిచిన పనులు



తపాలా కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం: ఈనెల 16వ తేదీ నుంచి పోస్టల్ సిబ్బంది సమ్మె చేయడంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ఉత్తర ప్రత్యురాలు పూర్తిగా నిలిచిపోయాయి. తమకు పీఆర్‌సీ అమలు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ తపాలా ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. మంగళవారం స్థానిక తపాలా కార్యాలయం వద్ద గ్రామీణా తపాలా ఉద్యోగులు ఆందోళన చేశారు. మండలంలో 11 పోస్టల్ బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపోలవరంలో ఘనంగా నూకాలమ్మ పండగ

ఎస్.రాయవరం : మండలంలోని కొత్త పోలవరం గ్రామంలో మంగళవారం గ్రామ దేవత నూకాలమ్మతల్లి పండుగ ఘనంగా జరిగింది. ఏటా మఖ కార్తె ప్రారంభం రోజున అమ్మవారి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకు నీళ్ల చల్లదనం చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాదాలను పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ నల్లపురాజు వెంకట్రాజు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలతోపాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు కూడా పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

పాయకరావుపేట : మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయనున్నట్టు ఎమ్మెల్యే వంగలపూడి అనిత తెలిపారు. ఒడిశాలోని పూరీ జగన్నాథస్వామిని దర్శించుకునేందుకు వెళ్లిన ఆమె పెంటకోటలోని మత్స్యకారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం నుంచి జీవనోపాధి కోసం పూరీ వచ్చిన మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సముద్రంలో వేటకు బోట్లు, మోటార్లు, వలలు ఇతర పరికరాలను రాయితీపై అందజేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలిసుకున్నారు. సమావేశంలో మత్స్యకార నాయకులు కొవిరి ప్రసాద్, జగన్నాథం, టీడీపీ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, యాళ్ళ వరహాలబాబు, చిక్కాల శ్రీను, నాలుగు మండలాలకు చెందిన పలువురు టీడీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనిత


చీమలాపల్లి వద్ద వరినారు తీస్తున్న కూలీలు


ఉడుపులు జరిగిన పొలాలు

ఊపందుకున్న నాట్లు

- కొండకర్ల ఆవ నీరు విడుదల
- నాలుగు రోజులుగా దమ్ములు, నారుతీత పనుల్లో రైతులు

అచ్యుతాపురం: మండలంలో కాస్త ఆలస్యంగానైనా వరినాట్లు ప్రారంభమయ్యాయి. సాధారణంగా జూలై నెలాఖరుకి ఈ ప్రాంతంలో నాట్లు పూర్తి కావాలి. కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల ఇప్పటివరకు కేవలం పది హేను శాతమే జరిగాయి. అది కూడా నాలుగు రోజుల నుంచి కొండకర్ల ఆవనీరు విడుదల చేయడంతో ఆవ దిగువనున్న పొలాల్లో మాత్రమే ప్రారంభమయ్యాయి. మండలంలో పల్లపు ప్రాంతాలైన హరిపాలెం, తిమ్మ రాజుపేట, పెదపాడు, ఖాజీపాలెం, జగ్గన్నపేట, ఎంజె పురం, మల్లవరం, ఉప్పవరం, ఎర్రవరం, కొండకర్ల, చీమ లాపల్లి, ఆవసోమరం ప్రాంతాల్లోని రైతులు ఏటా ఖరీ ఫ్‌లో 694 హెక్టార్లలో వరి నాట్లు వేస్తారు. కానీ ఇప్పటి వరకు 40 హెక్టార్లలో మాత్రమే వేశారు. అది కూడా హరిపాలెం, తిమ్మరాజుపేట, కొండకర్ల పంచాయతీ పరిధిలో జరిగాయి. చీమలాపల్లి, ఆవ సోమవరం పంచా యతీల పరిధిలో వర్షమే పంటలకు ఆధారం. మిగతా ప్రాంతాలు కొండకర్ల ఆవ దిగువ భాగంలో ఉండడంతో నీరు వదిలిన వెంటనే ఉడుపులు ప్రారంభమవుతాయి. నాలుగు రోజుల నుంచి ఆవ నీరు వదలడంతో దిగువ ప్రాంతాల్లో ఊభాలు ప్రారంభమయ్యాయి. రైతులు వరి నారుతీత, దమ్ములు శరవేగంగా చేపడుతున్నారు. ఆవ నీరు వదలడంతో పాటు బోరుబావులు ఉండడంతో ఈ మాత్రం ఉడుపులు జరిగాయి. కాగా మండలంలో ఈ ఏడాది గంటి సాగు బాగా పెరిగింది. 216 హెక్టార్లలో గంటి వేయాల్సి ఉండగా 312 హెక్టార్లలో వేశారు. వర్షా భావాన్ని గంటి తట్టుకోవడంతో పాటు ధర కూడా అధి కంగా ఉండడంతో రైతులు ఈ పంట సాగు వైపు శ్రద్ధ చూపుతున్నారు. దీనికితోడు ఈ పంట కేవలం మూడు నెలల్లో చేతికి వస్తుంది. దీంతో రైతులు వరితో పాటు చెరకుకి ప్రత్యామ్నాయంగా సరుగుడు,గంటి వైపు ఆసక్తి చూపుతున్నారు.


దమ్ము చేసి ఉడుపుకి సిద్ధం చేసిన పొలం



మట్టి విగ్రహాలతో ర్యాలీ చేస్తున్న కైట్స్ కళాశాల విద్యార్థులు, పాల్గొన్న టీడీపీ నేత సుందరపు విజయ్‌కుమార్

'మట్టి విగ్రహాలనే పూజిద్దాం'

అచ్యుతాపురం రూరల్ : పర్యావరణ పరిర క్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సుందరపు సేన అధ్యక్షుడు, టీడీపీ నేత సుందరపు విజయ్‌కు మార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కైట్స్ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. అనంతరం 'మీరే ఎమ్మెల్యే అయితే ఈ నియోజకవర్గానికి ఏమి చేస్తారు' అన్న అంశంపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు.అంతకుముందు కళాశాల నుంచి అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేశారు. అలాగే సాయిశం కర్‌పాఠశాలలో కూడా మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ప్రిన్సిపాళ్లు అప్పలనాయుడు, సన్యాసినాయుడు, విల్లూరి ప్రసాద్, మునిలి నాయుడు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ యాప్‌తో మరింత భద్రత

- ఎస్ఐ దీనబంధు
- కైట్స్ కళాశాల విద్యార్థులకు యాప్‌పై అవగాహన

అచ్యుతాపురం/రూరల్ : లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ఉపయోగించడం వల్ల ఇళ్లకు పోలీసు నిఘా అధి కంగా ఉంటుందని ఎస్ఐ దీనబంధు అన్నారు. మంగళవా రం ఆయన కైట్స్ కళాశాలలో ఎల్‌హెచ్ఎంఎస్ పోలీస్ యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసు కున్న వారు ఏదైనా ఊరు వెళ్తే తమకు ముందుగా తెలి యజేయడం వల్ల ఆ ప్రాంతంలో గస్తీ ముమ్మరం చేస్తా మని చెప్పారు. అలాగే అక్కడ చోరీలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ప్రిన్సిపాల్ అప్పల నాయుడు, సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిబిరం ద్వారా అవగాహన

మండల కేంద్రంలోని పోలీసులు ప్రత్యేక శిబిరం ద్వారా పోలీస్ యాప్‌పై స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ యాప్ ద్వారా అచ్యుతాపురం జంక్షన్‌కు మూడు కిలో మీటర్ల పరిధిలో ఉన్నఅచ్యుతాపురం,మోసయ్యపేట, చోడపల్లి, రామన్నపాలెం, అప్పన్నపాలెం, వెదురువాడ, కోనేపా లెం, కుమారపురం, దుప్పితూరు గ్రామాల్లోని ప్రజలకు భద్రత మరింత పటిష్టం చేయనున్నారు. ఈ మేరకు అచ్యుతాపురం జంక్షన్‌లో శిబిరం ఏర్పాటు చేసి ఆంధ్రప్ర దేశ్ పోలీస్ శాఖ అందిస్తున్న ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను స్మార్ట్‌ఫోన్లలో ఇన్‌స్టాల్ చేస్తున్నారు.యాప్ ఇన్‌స్టాల్ చేసు కున్న వారు ఎప్పుడైనా ఇంటికి తాళం వేసి ఊరు వెళ్తే అచ్యుతాపురం పోలీసులకు సమాచారం అందించడం వల్ల వారు గస్తీలో ఆప్రాంతానికి అధిక ప్రాధాన్యమిస్తారు. యాప్‌ను ఎంత ఎక్కువ మంది ఇన్‌స్టాల్ చేసుకుంటారో అంత ఎక్కువగా పోలీసు భద్రత ఉంటుందని ఎస్ఐ దీన బంధు తెలిపారు


విద్యార్థులకు వివరిస్తున్న ఎస్ఐ దీనబంధు


అచ్యుతాపురం జంక్షన్‌లో యాప్‌పై స్థానికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి రంగాచారి

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

అచ్యుతాపురం రూరల్ : రైతులు వరి నాట్లు వేసిన తరువాత పొలం గట్లపై కందులు వేసుకోవాలని ఏఓ రంగా చారి సూచించారు. మంగళవారం ఎం.జగన్నాధపురం, ఉప్ప వరం గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎకరా పొలంలో 400 గ్రాముల కంది విత్తనాలు వేసుకోవడం వల్ల రెండు వేల రూపాయలు అద నపు ఆదాయం వస్తుందన్నారు. అలాగే జింకు లోపం ఉన్న పొలాల్లో రైతులు ఆఖరిదమ్ములో ఎకరాకి పది కిలోల జింక్ సల్ఫేటు వేసుకోవాలన్నారు. చౌడుభూములు గల రైతులు జిప్సం వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ విస్తరణాధికారి ఎం.ఎన్.మూర్తి, ఎ.ఎన్.జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

అచ్యుతాపురం : మండలంలో పూడిమడక ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న 21 మంది ఉపాధ్యాయులు ఒకే సారి బదిలీ అయ్యారు.ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో ఇక్కడి ఉపాధ్యాయులంతా వేర్వేరు చోట్లకు బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం గ్రామ పెద్దలు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేరుగు బాపునాయుడు, కొండమ్మ, గంగిరి రాజు, చోడిపిల్లి దేముడు, కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి తీర్థం

అచ్యుతాపురం రూరల్ : మండలంలోని మల్లవరంలో మంగళవారం అభయాంజనేయస్వామి తీర్థం ఘనంగా జరి గింది. సర్పంచ్ రాజరాజేశ్వరి, వైసీపీ జిల్లా అధికార ప్రతి నిధి పిన్నమరాజు వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో భాగంగా ఉదయం 6 గంటల నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు మారిశెట్టి సూర్య నారాయణ, లాలం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

అచ్యుతాపురం : ప్రభుత్వ పథకాలను పేదలు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ శ్రీనివాసరాజు సూచించారు. మంగళవారం వెదురువాడలో ఎస్సీ, ఎస్టీలకు వెలుగు ద్వారా 20 గేదెలను ఎంపీపీ శ్రీనివాసరావు అందజేశారు. 25 శాతం రాయితీపై సెర్ప్ ద్వారా వెలుగు ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బలరాం, వెలుగు ఏపీఎం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

పాటిపల్లిలో పేదలకు దుస్తుల పంపిణీ

మునగపాక : పేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఆడారి త్రిమూర్తులు అన్నారు. పాటిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఆయన గాంధీ నగర సత్యసాయి భక్త బృందం ఆధ్వర్యంలో వంద మందికి దుప్పట్లు, చీరలు, గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొయిలాడ త్రిమూర్తులు, కొయిలాడ సత్యనా రాయణ, ఆడారి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

'సులభ్'నిర్మించారు..నిరుపయోగంగా వదిలారు

- ఇబ్బందులు పడుతున్న పాదచారులు
- పట్టించుకోని అధికారులు
- వినియోగంలోకి తీసుకురావాలని స్థానికుల డిమాండ్



నిర్మాణం పూర్తయిన సులభ్ కాంప్లెక్స్



ఖాళీగా ఉన్న ప్రదేశంలో తుప్పలు

అనకాపల్లిటౌన్: పాదచారుల కోసం అధికారులు రావుగోపాలరావు కళాక్షేత్రానికి ఆనుకొని ఎన్టీఆర్ వైద్యాలయానికి వెళ్లే మార్గంలో రూ.6.85 లక్షలతో మరుగుదొడ్లను నిర్మించి వినియోగంలోకి తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయి రెండు నెలలు గడిచినా వినియోగంలోకి రాకపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే పాదచారులు మలమూత్ర విసర్జనలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు గత్యంతరం లేక సమీపంలోనే ఖాళీగా తుప్పలు బలిసిన స్థలంలో కార్యక్రమాలు చేపట్టుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎన్టీఆర్ స్టేడియం నుంచి ఎన్టీఆర్ వైద్యాలయానికి వెళ్లే ఈమార్గం చీకటిపడితే బహిరంగ మరుగుదొడ్డిగా అవతారమెత్తింది. జీవిఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభాని ఈ మార్గంలో ఏ ఒక్కరూ బహిర్భూమిగా వినియోగించనీయకుండా చీకటిపడితే పారిశుధ్య కార్మికులను నియమించారు. సమీపంలో ఉన్న ఎస్ఆర్ లాడ్జి యాజమాన్యం కూడా సిబ్బందితో కాపలా కాయించి ఈ మార్గంలో ఏ ఒక్కరూ మలమూత్ర విసర్జన చేయకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ పని కంటే ఈమార్గంలో మరుగుదొడ్లు నిర్మాణం చేపడితే బాగుంటుందని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు. దీంతో ఐదు నెలల క్రితం యల్లయ్యకాలువకు, జీవీఎంసీ డ్రైనేజీకి మధ్య మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి రెండు నెలల క్రితం పూర్తి చేశారు. ఎన్టీఆర్ వైద్యాలయానికి, నూకాంబిక ఆలయానికి వెళ్లే ప్రధానమార్గం ఈ రహదారి. అయితే ఈమార్గంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు వినియోగంలోకి రాకపోవడంతో ఈమార్గంలో రాకపోకలు సాగించే పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లకు సమీపంలో తుప్పల్లో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని మహిళలు వినియోగించుకుంటున్నారు. తుప్పల మాటున విషసర్పాలు కాటు వేస్తాయోనని భయాందోళనలో ఉన్నారు. నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఈవిషయమై జీవీఎంసీ ఏఈ రాజశేఖర్ వద్ద ప్రస్తావించగా నిర్మాణం పూర్తయిందన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉందని రెండు రోజుల్లో మీటరు ఏర్పాటు చేయించి అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు.

జీవో 279ను రద్దు చేయాలి



జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

అనకాపల్లి: కార్మికుల ఉపాధికి గండికొట్టే జీవో 279ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల అనుబంధ సంఘాల వారు మంగళవారం పట్టణంలో ఆందోళన నిర్వహించారు. ఈజీవో రద్దు కోరుతూ రాష్ట్ర రాజధాని అమరావతిలో జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా ఇక్కడ ఏఐటీయూసీ, సీఐటీయూలు వేర్వేరుగా ఆందోళనలు నిర్వహించాయి.ఏఐటీయూసీ నాయకులు జోనల్ కార్యాలయం ముందు టెంట్ వేసి నిరాహార దీక్ష చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు వైఎన్ భద్రం, కోన లక్ష్మణ, పి.గోవిందరావు, శివ, ఎన్.నర్సింహమూర్తి, వై.వెంకటరావు, జి.అప్పారావు పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఎ.బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణ, మంగళగిరి అప్పన్న పాల్గొన్నారు.

సిద్ధార్థ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం

అనకాపల్లిటౌన్: స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీసు అండ్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు బళ్లా నాగభూషణం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఉజ్జి సత్యనారాయణ, కార్యదర్శిగా శీలా మానీలు, సహాయ కార్యదర్శిగా బళ్లా శ్రీనివాసరావు,కోశాధికారిగా మావూరి నానాజీ, కార్యవర్గసభ్యులుగా రొబ్బ మల్లేశ్వరరావు, పీఎంఎల్ నర్సింహం, ఇమ్మిడిశెట్టి చక్రపాణి, కాసారపు సత్యనారాయణ, నందేల అప్పారావు, దువ్వార నేతాజీ, మావూరి నూకరాజులు ఎన్నికయ్యారని అధ్యక్షుడు నాగభూషణం తెలిపారు.

ఎస్‌బీఐ వద్ద బ్యాంకు ఉద్యోగుల ధర్నా



ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

అనకాపల్లిటౌన్: పట్టణంలో మంగళవారం బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ పిలుపు మేరకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను విక్రయిస్తూ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని వ్యతిరేకించారు. బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకించారు. నిరర్ధక ఆస్తులను మాఫీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్దేశపూర్వక ఎగవేతదారులను శిక్షార్హులుగా ప్రకటించాలని, నిరర్ధక ఆస్తుల విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సులు అమలు చేయాలని, ప్రతిపాదిక ఎఫ్ఆర్ డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలని, నిరర్ధక ఆస్తుల భారాన్ని సామాన్య ప్రజానీకంపై చార్జీల రూపంలో వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. యూనియన్ స్థానిక కార్యదర్శి ఎంఎస్‌కె నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో అనకాపల్లిలోని పలు బ్యాంచీల ఉద్యోగులతో పాటు తాళ్లపాలెం, అచ్యుతాపురం, మునగపాక, రాంబిల్లి, సీతయ్యపేట బ్రాంచీల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆంధ్రా బ్యాంక్ ఉద్యోగుల ధర్నా

స్థానిక ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగులు మంగళవారం ధర్నా నిర్వహించారు.ఉడ్‌పేట బ్రాంచి వద్ద ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి కాండ్రేగుల హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు ఇచ్చారు.

అన్న సమారాధన



కృష్ణుడిని దర్శించుకుంటున్న మహేష్

కశింకోట రూరల్: మండలంలోని బయ్యవరం పంచాయతీ పరిధిలో ఉన్న చంద్రబాబునాయుడు కాలనీలో మంగళవారం శ్రీకృష్ణుని అనుపు మహోత్సవం సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోదరుడు ముత్తంశెట్టి మహేష్ ముఖ్య అతిథిగా హాజరై అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, టీడీపీ నాయకులు వేగి గోపికృష్ణ, గుత్తాప్రభాకర చౌదరి, పంచదార్ల సూరిబాబు, కరకరాజు,ఒమ్మి గంగునాయుడు,తాడి రామకృష్ణ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ



రోగులకు పండ్లు, రొట్టెలు పంచుతున్న అభిమానులు

అనకాపల్లిటౌన్: ప్రముఖ సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం అభిమానులు ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. టీవీకే కుమార్, బొడ్డేడ శ్రీనివాసరావు, కొణతాల శ్రీను, మళ్ల శ్రీను, ఆకులేటి సతీష్, పతివాడ రామకృష్ణ, లాలం కన్నాజీ,కామధేను ప్రసాద్, లింగబాబు,చౌదరి, భర్నికానరాము, నల్లా రవితేజ,కె.రాజు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనకాపల్లి క్రీడాకారుల ప్రతిభ



సంఘ ప్రతినిధులతో విజేతలు

అనకాపల్లిటౌన్: కేరళ రాష్ట్రం అలెప్పీలో జరిగిన 42వ సీనియర్ జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక శ్రీరామదేవ వ్యాయామ సంఘం క్రీడాకారులు చక్కని ప్రతిభ కనబరిచారు. ఈపోటీల్లో 52 కిలోల విభాగంలో ఆర్.పూర్ణ ద్వితీయ స్థానం దక్కించుకుంది. డి.కుసుమ స్క్వాడ్‌లో సిల్వర్ మెడల్, డెడ్‌లిఫ్ట్‌లో బ్రాంజ్‌మెడల్ సాధించారని కోచ్ నీల తెలిపారు. వీరి విజయం పట్ల సంఘం ప్రతినిధులు గుమ్మాల నర్సింగరావు, కరిమత్తుల శ్రీనివాస్, అమరపల్లి కృష్ణాజీ, కర్రి సత్యనారాయణ, ముత్తా శ్రీనివాసరావులు విజేతలను అభినందించారు.

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

కొత్తూరు: మండలంలోని పిసినికాడ గ్రామ పంచాయతీ శివారు బీఆర్టీ కాలనీలో అంగన్వాడీ కార్యకర్త శ్యామలా, పీహెచ్ఎన్ సరోజని ఆధ్వర్యంలో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని పిల్లలతో పాటు, ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పాఠశాలలో పిల్లలకు ఈవ్యాక్సిన్ వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, ఎస్వీ పబ్లిక్ స్కూల్ హెచ్ఎం వెంకటరావు, పీహెచ్‌సీ ఏఎన్ఎంలు నాగజ్యోతి, ఉదయ లక్ష్మి, ఆశా వర్కర్ రమ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుపై రైతులకు సూచనలు

కశింకోటరూరల్: మండలంలోని కన్నూరుపాలెం, సుందరయ్యపేట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏవో హరికృష్ణ ఆ గ్రామాల్లో వరి పొలాన్ని పరిశీలించారు. వరినాట్లు వేసేటప్పుడు ప్రతి 20 మీటర్లకు కాలిబాటలు వదలాలన్నారు. వరి పొలం గట్ల చుట్టూ కంది పంట సాగు చేసుకోవచ్చని, దీనివల్ల అదనంగా ఆదాయం వస్తుందని తెలిపారు. వ్యవసాయాధికారి పొలం పరిశీలనలో సాంబమసూరి రకానికి అగ్గి తెగులు ఆశించిందని, దీని నివారణకు ఒక లీటరు నీటికి 0.6 గ్రాముల ట్రైసైక్లోజల్ కలిపి పిచికారి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఈవో మహేష్, కన్నూరుపాలెం సర్పంచ్ రెడ్డి ఎర్రినాయుడు, ఎంపీటీసీ సభ్యులు అప్పలనాయుడు, ప్రసాద్, అప్పలనాయుడు తదితర రైతులు పాల్గొన్నారు.